


పెద్దారవీడులో భూ ఆక్రమణలపై విచారణలో అలవిమాలిన జాప్యం

నేటికీ వైసీపీ నేత ఆధీనంలోనే ప్రభుత్వ భూములు

సందట్లో సడేమియాలా అమ్మకానికీ కొత్త ఎత్తులు

అక్రమార్కులను వదిలేశారు...!

పెద్దారవీడు మండలంలో వైసీపీ నేతలు రెచ్చిపోయారు. భారీస్థాయిలో భూ అక్రమాలకు పాల్పడ్డారు. వాటిపై పత్రికల్లోనూ కథనాలు వెలువడ్డాయి. వీటిపై ఆ పార్టీలోని కొందరు నేతలే డివిజన్, జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారు. అప్పటి మంత్రి సురేష్ కూడా అందరి ముందు డాంబికం ప్రదర్శిస్తూ ఆక్రమణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. భూ కబ్జాలపై విచారణ 'ఎక్కడ వేసిన గొంగడి' అక్కడే అన్న చందంగా ఉంది. దీంతో నేటికీ అక్రమార్కులే ప్రభుత్వ భూములపై పెత్తనం చలాయిస్తున్నారు. కొన్ని భూములను నకిలీ రికార్డులతో విక్రయించారు కూడా. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.



విచారణలో జాప్యం

వైసీపీ నేత యేరువ చిన్నకోటిరెడ్డి భూఅక్రమాలపై అందిన ఫిర్యాదులపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక అధికారులు విచారణ చేపట్టారు. కానీ నేటికీ విచారణ పూర్తికాలేదు. ప్రస్తుతం తహసీల్దార్, సబ్ కలెక్టర్‌ల స్థాయిలు దాటి జాయింట్ కలెక్టర్ వద్ద విచారణ నివేదిక ఉన్నట్లు రెవెన్యూ అధికారులు చెప్పి చేతులు దులుపుకొంటున్నారు. ఇటీవల వైసీపీ ప్రభుత్వం అసైన్‌మెంట్ భూములకు సంబంధించి తీసుకువచ్చిన సవరణ చట్టాలలోని లొసుగులను అడ్డం పెట్టుకొని ఆ ప్రభుత్వ భూమిని కైవసం చేసుకోవడానికి సదరు ఆక్రమణదారులు కుట్ర పన్నుతున్నారు. దీనికి రెవెన్యూ అధికారులే సాంకేతిక సలహాలిస్తుండటం శోచనీయం.

మార్కాపురం, జూన్ 20: పెద్దారవీడు మండలంలో వైసీపీ నేతలు గత ఐదేళ్లుగా ఇష్టారీతిన ఆక్రమణలకు పాల్పడ్డారు. ప్రభుత్వ భూములను యథేచ్ఛగా కబ్జా చేయడమే కాకుండా వాటిని బినామీల పేర్లతో రికార్డులు సృష్టించుకున్నారు. ఆపైన విక్రయాలు చేశారు. దీనిపై అనేక ఆరోపణలు వచ్చాయి. ఆంధ్రజ్యోతి పత్రికలో వరుస కథనాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అధికారులు అప్పట్లో విచారణ కూడా చేశారు. అయితే ఆ తర్వాత చర్యలేమీ తీసుకోకపోవడంతో అక్రమార్కులే ఆయా భూములపై పెత్తనం చేస్తున్నారు. అంతేగాక కొంతభాగం అమ్మకాలు చేయాలని చూస్తున్నారు. అధికారులు అప్పట్లో హడావుడి చేయడం మినహా తర్వాత ఆ భూముల గురించి పట్టించుకోకపోవడమే అందుకు కారణం. వైసీపీ నేతలు కావడంతోనే రెవెన్యూ అధికారులు మిన్నకున్నారన్న ఆరోపణలు వచ్చాయి.

ఫిర్యాదుల వెల్లువ

ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై ఆంధ్రజ్యోతిలో వచ్చిన వరుస కథనాలపై అప్పట్లో కలెక్టర్ స్పందించారు. పెద్దారవీడులోని తహసీల్దార్ కార్యాలయంలో 2021 డిసెంబర్ 28 రెవెన్యూ సమస్యలపై ఆర్డీవో లక్ష్మీశివజ్యోతి ప్రత్యేక స్పందన ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల నుంచి 50 అర్జీలు వచ్చాయి. భూ వివాదాలు, తహసీల్దార్ కార్యాలయంలో పనుల జాప్యం, సిబ్బంది చేసిన అక్రమాలపైనే ఇవి ఉన్నాయి. చట్లమిట్టకు చెందిన ప్రస్తుత వైసీపీ నాయకుడు యేరువ చిన్న కోటిరెడ్డి సుమారు 40 ఎకరాల మేర ప్రభుత్వ భూమిని తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో బినామీల ద్వారా సొంతం చేసుకున్నాడని ఆ కార్యక్రమంలో యేరువ వెంకటేశ్వరరెడ్డి ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. వాటిని ఇతర ప్రాంతాల వారికి విక్రయిస్తున్నాడని ఆధారాలతో కూడిన అర్జీని సమర్పించారు. యేరువ చిన్నకోటిరెడ్డి భార్య గత పర్యాయం మండలాధ్యక్ష పదవి చేపట్టారు. ఆయన భార్య, బంధువులు, ఇంట్లో పనిచేసే వారి పేర్లతో చట్లమిట్ల, తోకపల్లి గ్రామాలలో ప్రభుత్వం భూమిని రికార్డులలో మార్చినట్లు వెంకటేశ్వరెడ్డి తెలిపారు. చిన్నకోటిరెడ్డి తనపేరుతో 13.10 ఎకరాలు, భార్య భాగ్యలక్ష్మి పేరుతో 6.97 ఎకరాలు, కోడలు లక్ష్మీదేవి పేరుతో 20.32 ఎకరాలు, కుమారుడు యేరువ శేషశయనారెడ్డి పేరుతో 21 ఎకరాలు, బంధువులు కుందురు అనంతలక్ష్మమ్మ పేరుతో 4.12 ఎకరాలు, కుందురు వెంకట నారాయణ రెడ్డి పేరుతో 7.61 ఎకరాలు, కుందురు వెంకట రంగలక్ష్మమ్మ పేరుతో 5.5 ఎకరాలు, మాదిరెడ్డి వీరమ్మ పేరుతో 2 ఎకరాలు, యేరువ వెంకట లక్ష్మమ్మ పేరుతో 2 ఎకరాలు, దొడ్డా సుబ్బారెడ్డి పేరుతో 1.04 ఎకరాలు, సేవకుడు కర్రోల అల్లూరయ్య పేరుతో 5.08 ఎకరాలు రికార్డులలో మార్చి భూమిని కైవసం చేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి.



రామన్నకుంటలో ఆక్రమణదారులు వేసిన బోరు

కొనసాగుతున్న ప్రభుత్వ భూముల ఆక్రమణ

గతంలో చేసిన భూ ఆక్రమణలపై అధికారులు విచారణ పేరుతో జాప్యం చేస్తున్నారు. దీంతో సదరు నేత కుటుంబసభ్యులు, తన ఇంట్లో సేవకుల పేర్లతో భూములను ఆక్రమించి రెవెన్యూ రికార్డులను సైతం అప్పటి అధికారుల సహాయంతో మార్చేశాడు. వాటిపై ఆర్డీవో నిర్వహించిన ప్రత్యేక స్పందనలో ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదు. దీంతో ఆయన భూఅక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి.

శ్మశాన స్థలం, రామన్న కుంట ఆక్రమణ

రాజంపల్లి ఇలాకాలో సర్వేనంబరు 534లో 6.87 ఎకరాల భూమి ఉంది. అందులో 3.87 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులది కాగా, మిగిలిన 3 ఎకరాలు రామన్న కుంటలో ఉంది. అందులో ఒక ఎకరా భూమిని గ్రామస్థులు శ్మశానంగా వినియోగించుకుంటున్నారు. ప్రస్తుతం ఆ నాయకుడు 3 ఎకరాలలోని శ్మశాన స్థలంలో బోరు వేయించి ఉపయోగించుకుంటున్నాడు. అక్కడ ఉన్న సమాధులను సైతం నేలమట్టం చేశాడు.



వైసీపీ నేత ఆధీనంలో ఉన్న సర్వే నెంబర్ 550లోని ఏడబ్ల్యూ ల్యాండ్



ఆక్రమణకు గురైన సర్వే నెంబర్ 534-2లోని రామన్న కుంట

ఇతర ప్రాంతాల వారికి విక్రయం

రాజంపల్లి ఇలాకాలో సర్వే నెంబర్లు: 583, 584, 585లో సుమారు 80ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. వాటికి సంబంధించి రెవెన్యూ రికార్డులను తారుమారు చేసిన వైసీపీ నాయకుడు కొంత తన కుటుంబ సభ్యుల పేరుతో చేయించుకున్నాడు. మిగిలిన భూములను ఇతర ప్రాంతాల వారికి విక్రయించాడు.

నష్టపోయిన రైతులకు తోడ్పాటు అందించాలి

కరువు బృందం, అధికారుల సమావేశంలో మంత్రి డాక్టర్ స్వామి

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 20: జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను పరిశీలించేందుకు, నష్టపోయిన రైతులకు ఆర్థిక తోడ్పాటును అందించేందుకు కృషిచేయాలని కరువు బృందాన్ని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి కోరారు. కరువు పరిస్థితులను అంచనా వేసేందుకు జిల్లాకు వచ్చిన కేంద్రబృంద సభ్యులతో కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు ముందుగా కేంద్రప్రభుత్వ అధికారులు, బృందం సభ్యులు మన్ను జి.ఉపాధ్యాయ్, ఎస్‌పీ కశ్యప్, మదన్‌మోహన్ మౌర్య, బి.అనురాధ, కలెక్టర్ దినేష్ కుమార్‌తో కలిసి అక్కడ ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి డాక్టర్ స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాల్లో ప్రకాశం ఒకటని, జిల్లాలో వాతావరణ పరిస్థితులు దాదాపుగా రాయలసీమ జిల్లాలను పోలి ఉంటాయని చెప్పారు. ఎక్కువశాతం వర్షాధారంపై ఆధారపడి పంటలు సాగు చేస్తారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో క్షేత్రస్థాయిలో పంటనష్టం చాలా తీవ్రంగా ఉందని, ఈ రోజుకు కూడా ప్రజలు తాగునీటి అవసరాల కోసం ట్యాంకర్లపై ఆధారపడుతున్నారని వివరించారు. కరువు పరిస్థితుల దృష్ట్యా నష్టపోయిన రైతులకు తోడ్పాటును అందించాలని కోరారు. కలెక్టర్ దినేష్ కుమార్ జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర బృందానికి వివరించారు. జిల్లాలో 38కిగాను 31ని కరువు మండలాలుగా ప్రభుత్వం గుర్తించిందన్నారు. 20 మండలాల్లో తీవ్ర కరువు, 11మండలాల్లో మోస్తరు కరువుగా జాతీయ విపత్తుల సంస్థ ప్రకటించిందని తెలిపారు. సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదు కావడంతో పాటు 50శాతానికిపైగా పంటనష్టం వాటిల్లినట్లు తెలిపారు. 29,713.64 హెక్టార్లలో వరి, శనగలు, వేరుశనగ, మినుము, చిరుధాన్య పంటలు దెబ్బతిన్నాయన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఎన్‌డీఆర్‌ఎఫ్ నిబంధనల ప్రకారం రూ.25.54 కోట్లు, ఎస్‌డీఆర్‌ఎఫ్ నిబంధనల మేరకు రూ.29.40 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ అంచనాలను రూపొందించామని కలెక్టర్ వివరించారు. కరువు మండలాల్లో వ్యవసాయం, రూరల్ వాటర్ సప్లయ్, పశుసంవర్ధక శాఖలకు సంబంధించి రైతులను ఆదుకునేందుకు రూ.6,201.08 లక్షల మేర నిధులు అవసమని కేంద్రబృంద సభ్యులను కలెక్టర్ కోరారు. సమావేశంలో జేసీ గోపాలకృష్ణ, మార్కాపురం సబ్‌కలెక్టర్ రాహుల్ మీనా, అధికారులు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, మాధూరి, బేబిరాణి, మర్దన్‌ఆలీ, అర్జునరావు, గోపీచంద్, రమేష్, డాక్టర్ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఫొటోల ద్వారా కరువు పరిస్థితులను కేంద్ర బృందంతోపాటు మంత్రి స్వామికి వివరిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

పక్కాగా కౌన్సెలింగ్

ఇంజనీరింగ్ బ్రాంచ్‌లు పారదర్శకంగా ఇవ్వాలి

ట్రిపుల్ ఐటీలో ఉన్నత స్థాయి కమిటీ సమావేశం

ఒంగోలు(విద్య), జూన్ 20 : ఆర్జీయూకేటీకి సంబంధించి ఒంగోలు ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ పక్కాగా నిర్వహించాలని ఉన్నతస్థాయి కమిటీ సమావేశంలో అధికారులు నిర్ణయించారు. ఒంగోలు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు పీయూసీ వరకు ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో చదువుతారు. అక్కడ పూర్తికాగానే వారికి ఇంజనీరింగ్‌లో ప్రవేశం కల్పించేందుకు కౌన్సెలింగ్ నిర్వహించి బ్రాంచిలు కేటాయించి ఒంగోలు పంపుతారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఇంజనీరింగ్ బ్రాంచిల కేటాయింపు పారదర్శకంగా నిర్వహించాలని నిర్ణయించారు. అదేవిధంగా ఒంగోలు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు రెండుచోట్ల చదువుతున్నందున అంతర్గత ఆర్థిక విషయాలపై కూడా చర్చించారు. గురువారం స్థానిక ట్రిపుల్‌ఐటీ క్యాంపస్‌లో జరిగిన సమావేశంలో ఆర్జీయూకేటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ విజయకుమార్, రిజిస్ట్రార్ రాజగోపాల్, ఒంగోలు ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ భాస్కర్ పటేల్, ఇడుపులపాయ డైరెక్టర్ ఏవీఎస్ఎస్ కుమారస్వామి గుప్తా, ఒంగోలు ఏవో చంద్రశేఖర్, డీన్ రూపస్ కుమార్, ఫైనాన్స్ ఆఫీసర్ షేక్ మీరావలి పాల్గొన్నారు. గతంలో నూజివీడు, ఇడుపులపాయలో నిర్వహించిన ఈ సమావేశాన్ని మొదటిసారి గురువారం ఒంగోలులో నిర్వహించారు.

జిల్లాలో సేకరణ కార్యకలాపాలు నిలిపివేత

పథకానికి జగనన్న పేరు తొలగింపు

పాల వెల్లువ పథకానికీ బ్రేక్.. మూడున్నరేళ్లుగా ఆదరణ కరువు

అమూల్ అవుట్!



ఒంగోలు డెయిరీ

ఒంగోలు, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో జగనన్న పాల వెల్లువకు గండిపడింది. ఆ పేరుతో అమూల్ సంస్థను ప్రోత్సహించేందుకు గత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన పథకాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిలిపివేసింది. దశాబ్దాల చరిత్ర ఉన్న ఒంగోలు డెయిరీకి సమాధికట్టి, పాడిరైతుల ఆస్తులను పణంగా పెట్టి వైసీపీ ప్రభుత్వం తొలుత అమూల్ పేరుతో తర్వాత జగనన్న పాలవెల్లువ పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం విదితమే. గ్రామాలలో పాల సేకరణకు అవసరమైన మిషనరీని ప్రభుత్వపరంగా సమకూర్చి, సహకార, పశుసంవర్ధక, రెవెన్యూ, మండల పరిషత్, డీఆర్‌డీఏ శాఖల అధికారులు, సిబ్బంది వందలాది మందిని ఈ పథకంలో భాగస్వామ్యం చేసి అమూల్ సేవలో తరించేలా చేసింది. తొలివిడతగా 2020 నవంబరు 20న ఈ పథకాన్ని ప్రారంభించింది. అప్పటివరకు రోజుకు 18వేల లీటర్ల పాలను సేకరిస్తూ నిర్వహణ ఖర్చులను నెట్టుకొస్తూ ఉన్న ఒంగోలు డెయిరీని మూసేశారు. అందులోని ఉద్యోగులకు వీఆర్‌ఎస్ ఇచ్చి తరిమేసిన వైసీపీ ప్రభుత్వం ఆ డెయిరీని ఏపీ డెయిరీ అభివృద్ధి ఫెడరేషన్ పరిధిలోకి తెచ్చి తద్వారా అమూల్ కార్యకలాపాలను అందులో ప్రారంభించారు.

ఆదరణ కరువై వెలవెల

జిల్లాలో 242 గ్రామాలలో పాలసేకరణ కేంద్రాలను అధికారుల ద్వారా ఏర్పాటు చేసి ఒక్కొక్క చోట సగటున రూ.5లక్షల విలువైన సామగ్రిని ప్రభుత్వమే సమకూర్చింది. పొదుపు మహిళలకు బ్యాంకు రుణాలు అందించే చర్యలు చేపట్టారు. పాడిరైతుల ఆదరణ పెద్దగా లభించలేదు. మూడున్నరేళ్లలో సగటున రోజుకు 20వేల లీటర్లు మించి పాలసేకరణ చేయలేకపోగా చాలాచోట్ల కేంద్రాలు మూతపడ్డాయి. ప్రస్తుతం 146 సెంటర్ల నుంచి అతితక్కువగా 19వేల లీటర్ల పాలసేకరణ జరుగుతోంది. ఆశించిన మేర పాలు రాక ఒంగోలు డెయిరీ నిర్వహణలో ఖర్చు తగ్గించుకునేందుకు అక్కడ నుంచి కొండమంజులూరుకు అమూల్ కార్యకలాపాలను మార్చారు. అక్కడ కూడా ఖర్చులకు సరిపడా పాలు రాక పోలవరం వద్ద ఉన్న ప్రైవేటు డెయిరీలో నిర్వహిస్తున్నారు. ఇలా జగనన్న పాలవెల్లువ పేరుతో ప్రభుత్వం అమూల్ సేవలో తరిస్తూ సహకార రంగంలోని ఒంగోలు డెయిరీకి సమాధి కట్టింది.

కోట్ల విలువైన ఆస్తులు నిరుపయోగం

ఒంగోలుతోపాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న రూ.1500 కోట్ల విలువైన భూములు, భవనాలు, మిషనరీ నిరుపయోగంగా మారాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇదే రీతిలో వైసీపీ ప్రభుత్వం వ్యవహరించి సహకార డెయిరీలను దెబ్బతీసే ప్రయత్నం చేసింది. టీడీపీ కూటమి ప్రభుత్వం జగనన్న పాలవెల్లువ పథకంలో జగనన్న పేరును శాశ్వతంగా తొలగించడంతోపాటు పాలవెల్లువ పథకాన్ని నిలిపివేసింది. తద్వారా జిల్లాలో అమూల్ కార్యకలాపాలు నిలిచిపోయాయి.

---

8 మంది ఫీల్డ్ అసిస్టెంట్ల రాజీనామా

పత్రాలు ఎంపీడీవోకు అందజేత

స్వచ్ఛందంగా చేస్తున్నట్లు సమాచారం

తాళ్లూరు, జూన్ 20: గత ప్రభుత్వంలో ఎన్ఆర్ఈజీఎస్‌లో ఫీల్డ్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహించిన ఎనిమిది మంది స్వచ్ఛందంగా వైదొలిగారు. ఆ మేరకు ఎంపీడీవోకు రాజీనామా పత్రాలు అందజేశారు. మరికొందరు రాజీనామా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. వైసీపీ నేతలతో అంటకాగి ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు పాల్పడిన ఎఫ్‌ఏలు ప్రభుత్వం మారడంతో తమకు ఇబ్బందులు ఏర్పడతాయన్న భయంతో రాజీనామాలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం వెలుగువారిపాలెం, లక్కవరం, దోసకాయలపాడు, బెల్లంకొండవారిపాలెం, తూర్పుగంగవరం, మన్నేపల్లి, విఠలాపురం, కొర్రపాటివారిపాలెం గ్రామాలకు చెందిన ఎఫ్‌ఏలు రాజీనామాలు సమర్పించారు. మరికొందరు రాజీనామాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు సమాచారం. ఆయా గ్రామాల్లో అధికారపార్టీ కూటమి నేతలు తమపై విచారణ చేయిస్తే ఇబ్బందులు తప్పవన్న భయంతో స్వచ్ఛందంగా అధికారుల వద్దకు వెళ్లి రాజీనామాలు చేస్తున్నట్లు తెలిసింది. వీరేకాక రేషన్ డీలర్లు, వీవోఏలు తొలగేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది.

విధుల నుంచి తొలగింపు

నిర్లక్ష్యంగా వ్యవహరించిన షిఫ్ట్ ఆపరేటర్

కఠిన చర్యలు తీసుకున్న అధికారులు

గిద్దలూరు, జూన్ 20 : రాచర్ల మండలం అనుమలవీడు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న యల్లా సురేష్‌ను విధుల నుంచి తొలగిస్తున్నట్లు ట్రాన్స్‌కో డీఈ నాగేశ్వరరావు తెలిపారు. ఇటీవల సురేష్‌నాయక్ అనే లైన్‌మెన్ పాలకవీడు సమీపంలో విద్యుత్ మరమ్మతులు చేస్తున్నాడు. షిఫ్ట్ ఆపరేటర్ యల్లా సురేష్‌ను లైన్ క్లియరెన్స్(ఎల్‌సీ) కోరగా ఇస్తానని చెప్పి వేరే వ్యక్తికి ఈ పని అప్పగించి బయటకు వెళ్లాడు. ఈ విషయం తెలియని సురేష్‌నాయక్ విద్యుత్ స్తంభం తీగలు పట్టుకుని తీవ్ర గాయాల పాలయ్యాడు. కర్నూలు ఆసుపత్రిలో చావుబతుకుల మధ్య ఉన్నాడు. ఈ విషయంపై డీఈ నాగేశ్వరరావు విచారించి షిఫ్ట్ ఆపరేటర్ యల్లా సురేష్ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లుగా నిర్ధారించారు. విధుల నుంచి శాశ్వతంగా తొలగించినట్లు తెలిపారు. ఆ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



11న ఏకపాత్రాభినయ పోటీలు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఒంగోలు(కల్చరల్), జూన్ 20: జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల 11వ తేదీన ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘ కోశాధికారి ధేనువకొండ వెంకటసుబ్బారావు తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని గురువారం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఉదయం 9 గంటల నుంచి పోటీలు జరుగుతాయని, సాంఘిక, పౌరాణిక, చారిత్రాత్మక, జానపద, దేశభక్తి విభాగాలలో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9963201398, 9848135643 సెల్ నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, శశికాంత్ భూషణ్, అంగలకుర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీఎన్ ప్రత్యేకపూజలు



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సంతనూతలపాడు, జూన్ 20: మండలంలోని పేర్నమిట్ట సమీపంలో సమతానగర్ వద్దనున్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో కళ్యాణమహోత్సవం సందర్భంగా గురువారం జరిగిన పూజల్లో ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో 38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్, ఆర్.సురేష్, ఎమ్.వెంకట్రావు, కే.శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, శంకర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి కొల్లు జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఒంగోలు (కార్పొరేషన్), జూన్ 20 : రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలను ఒంగోలులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చాపల వంశీకృష్ణ, కొక్కిలిగడ్డ సముద్రాలు, రంగరావు, నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, ఆర్ల వెంకటరత్నం, లక్ష్మి, చాపల వెంకటేశ్వర్లు, అంకబాబు, సుబ్బారావు, తదితరులు కేక్ కట్ చేశారు.

అనధికార బోర్లు తొలగింపు



బోరును పరిశీలిస్తున్న అధికారులు

ఒంగోలు(కార్పొరేషన్), జూన్ 20: ఒంగోలు నగరం విజయనగర్‌కాలనీలోని కొండ వద్ద వైసీపీ నాయకుడు గుంజి ఏడుకొండలు ఏర్పాటు చేసిన అనధికార బోర్లను కార్పొరేషన్ అధికారులు బుధవారం తొలగించారు. వైసీపీ అధికారంలో ఉండగా, అనధికారకంగా బోర్లు వేసి విచ్చలవిడిగా ట్యాంకర్ల ద్వారా నీటిని విక్రయిస్తుండటంతో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎంఈ జానీబాషా ఆదేశాలతో డీఈ పద్మజ, ఇతర ఇంజనీరింగ్ అధికారులు అనధికార బోర్లు ఏర్పాటు చేసిన స్థలానికి వెళ్లి వాటిని తొలగించారు. అనుమతి లేకుండా బోర్లు వేయడం, నీటి విక్రయాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రభుత్వ ఇంటర్ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు

● ఉత్తర్వులు జారీ

ఒంగోలు(విద్య), జూన్ 20: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలతోపాటు బ్యాగులు కూడా సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు. సమగ్ర శిక్ష ద్వారా ఇప్పటికే 1 నుంచి 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా స్టూడెంట్ కిట్స్ అందిస్తున్నారు. అదేవిధంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ఇంటర్ విద్యార్థులకు కూడా పుస్తకాలు ఉచితంగా అందివ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు 67శాతం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 78శాతం ఉత్తీర్ణత సాధిస్తోంది. వీరికి ఉచిత పుస్తకాలు ఇస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తారని ప్రభుత్వం భావించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలతోపాటు కేజీబీవీలు, ఏపీ మోడల్ స్కూళ్లు, ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు, హైస్కూలు ప్లస్‌లో చదువుతున్న విద్యార్థులకు ఈ ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేస్తారు. జూలై 15లోపు ఈ పంపిణీ చేయాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించారు.

కేరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించాలి

విద్యార్థులకు సమాజంలో వస్తున్న మార్పులు, ఉద్యోగావకాశాలను వివరించాలి ● కలెక్టర్ దినేష్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 20 : అంతర్జాతీయ సమాజంలో వస్తున్న మార్పులు, ఉద్యోగ అవకాశాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఆయా అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 20 పాఠశాలలు, కేజీబీవీలు, ఏపీ మోడల్ స్కూల్స్, ఒకేషనల్ కోర్సులు కలిగిన జూనియర్ లెక్చరర్లకు గురువారం ఒంగోలులోని నెక్స్ట్‌జెన్ స్కూలులో మూడు రోజుల పాటు జరగనున్న కెరీర్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థి దశను పూర్తి చేసుకొని ఉత్తమ పౌరులుగా పిల్లలు ఎదగటానికి టీచర్ల మార్గదర్శకత్వం ఎంతో కీలకమన్నారు. విద్యార్థుల ప్రతిభ, వారి ఆసక్తిని గమనించి వారికి ఉద్యోగ అవకాశాలు లభించే కోర్సుల గురించి తెలియజేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థుల్లో సృజనాత్మకత అధికంగా ఉంటుందని, అందువల్ల విద్యావ్యవస్థను కూడా ఆ స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. అందుకే ఆస్ట్రేలియలోని మెల్‌బోర్న్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గ్లోబల్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ సంస్థ సీఈవో రాక్వెల్‌పరాఫ్, ఆస్ట్రేలియాకు చెందిన సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ శారాఆండర్సన్‌ల సహకారంతో జిల్లాలోని విద్యార్థులకు ఉపయోగపడేలా టీచర్లకు అవగాహన కల్పించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రొఫెసర్ మంజునాథ్, ప్రాజెక్టు హెడ్ యశశ్విని, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ అనూష, ఎస్‌సీఈఆర్టీ నుంచి సుధాలక్ష్మి, ఇంటర్ ఎడ్యుకేషన్ బోర్డు నుంచి ప్రొఫెసర్ జీఎస్ఆర్.కృష్ణారావు, అకడమిక్ కౌన్సిలర్ పింకీ మిశ్రా ప్రసంగించారు. కార్యక్రమంలో డీఈవో సుభద్ర, డైట్ కాలేజీ ప్రిన్సిపాల్ సామా సుబ్బారావు, సీఎంవో రమేష్, డైట్ లెక్చరర్ రవీంద్రప్రసాద్, విద్యాశాఖఅధికారులు పాల్గొన్నారు.

రేపు ఒంగోలులో దామచర్ల విజయోత్సవ ర్యాలీ

● తెలుగు తమ్ముళ్ల వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఒంగోలు(కార్పొరేషన్), జూన్ 20: ఒంగోలు ఎమ్మెల్యేగా దామచర్ల జనార్దన్ ఎన్నికల్లో 34,026 ఓట్లతో భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు టీడీపీ నాయకులు వెల్లడించారు. గురువారం ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 21న ఎమ్మెల్యేగా దామచర్ల ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తిరిగి శనివారం సాయంత్రం 5గంటలకు ఒంగోలు చేరుకుంటారని తెలిపారు ఈ సందర్భంగా కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ముందుగా స్థానిక మంగమ్మ కాలేజీ వద్ద ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కర్నూలురోడ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద నుంచి భారీ ర్యాలీ ఏర్పాటు చేశామన్నారు. అక్కడ నుంచి అద్దంకి బస్టాండ్ చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి, అలాగే బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద మాజీ మంత్రి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలతో నివాళులర్పిస్తారని పేర్కొన్నారు. అక్కడ నుంచి పాతమార్కెట్ సెంటర్, ట్రంక్‌రోడ్, చర్చిసెంటర్, నెల్లూరు బస్టాండ్ మీదుగా మినీ స్టేడియం సమీపంలోని బీకే ఎన్‌క్లేవ్‌లోని దామచర్ల నివాసం వరకు ర్యాలీ కొనసాగుతుందని వారు వెల్లడించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు భారీగా హాజరుకావాలని తెలిపారు. సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దాయనేని ధర్మ, అధికార ప్రతినిధి బండారు మదన్, పోలవరపు వెంకట్రామయ్య, వైశశికాంత్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

మారని కార్పొరేషన్ ఉద్యోగుల తీరు..!

మేయర్ భర్త జన్మదిన వేడుకల్లో హడావుడి ● చర్చనీయాంశంగా మారిన వైనం



వేడుకల్లో పాల్గొన్న కార్పొరేషన్ రెవెన్యూ సిబ్బంది

ఒంగోలు(కార్పొరేషన్), జూన్ 20: ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయ సిబ్బంది వైసీపీ నేతలపై స్వామి భక్తి చాటుకున్నారు. గురువారం మేయర్ గంగాడ సుజాత ఇంట్లో జరిగిన ఆమె భర్త అరుణ్‌రాజు పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని హడావిడి చేశారు. ఉదయం నుంచే మేయర్ ఇంటి వద్దకు చేరుకుని ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అంతేగాకుండా పూల దండలు.. బొకేలు, శాలువాలతో ఆయనను అభినందనలతో ముంచెత్తారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఇక్కడ విషయం ఏమిటంటే ఆయన ప్రజా ప్రతినిధి కాదు.. అంతకు మించి కార్పొరేషన్ అధికారి కాదు. కేవలం మేయర్ భర్త. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆయనకు కార్యాలయ ప్రోటోకాల్ అవసరం లేదు. కార్పొరేషన్ నుంచి ఎలాంటి రాచమర్యాదలు అవసరం లేదు. అయినా కార్యాలయ మేనేజరుతోపాటు, రెవెన్యూలో ఒకరిద్దరు ఆర్ఐలు మినహా మిగిలినవారందరితోపాటు, ఇంజనీరింగ్‌లోని కొందరు డీఈలు, ఏఈలు, శానిటేషన్ నుంచి పలువురు ఇన్‌స్పెక్టర్లు హాజరై ఆయనను అభినందనలతో ముంచెత్తారు. వైసీపీకి చెందిన మేయర్ భర్తకు ఇలా ప్రభుత్వ ఉద్యోగులు గౌరవ మర్యాదలు అందించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు శుభాకాంక్షలు తెలపడంలో ఎలాంటి తప్పులేదు. అది రాజకీయపరమైన అంశం. అయితే ఇక్కడ కార్పొరేషన్ అధికారులు, ఉద్యోగులు పాల్గొనడమే విమర్శలకు తావిస్తున్నది. ఈ క్రమంలో 'ఆంధ్రజ్యోతి' ఈ విషయాన్ని కొందరి వద్ద ప్రస్తావించగా, ఇటీవల మేయర్ సుజాత రెవెన్యూ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి, టీడీపీ అధికారంలోకి వచ్చినా ఏమీ కాదు.. వైసీపీ కార్పొరేటర్లు ఎవరూ ఆ పార్టీలోకి చేరడం లేదు. మీ ఉద్యోగాలకు ఎలాంటి ఢోకా లేదు. నాది భరోసా. మిమ్మల్ని ఎవరూ మీ సీట్లు తొలగించరని చెప్పినట్లు సమాచారం. అంతేగాకుండా కౌన్సిల్‌లో టీడీపీకి బలం లేదు. మనదే పైచేయి కాబట్టి మీరందరు ధైర్యంగా ఉండాలని, అన్నింటికి సహకరించాలని ఆదేశించడంతో పాటు, రెవెన్యూ సిబ్బందితో జరిగిన సమావేశం, చర్చించిన విషయాలు బయటకు రావడానికి వీలు లేదని హెచ్చరించినట్లు తెలిసింది.

'నేను బడికి పోతా'ను విజయవంతం చేయాలి : డీఈవో



ఉద్యోగ విరమణ చేసిన హెచ్‌ఎంలను సత్కరించిన డీఈవో సుభద్ర

ఒంగోలు(విద్య), జూన్ 20 : బడిఈడు బాలబాలికలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన నేను బడికిపోతా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఈవో డి.సుభద్ర తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని స్పందనహాలులో గురువారం ఒంగోలు డివిజన్‌లోని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశానికి ఉపవిద్యాధికారి అనితారోజ్‌రాణి అధ్యక్షత వహించారు. జూలై 12లోపు మధ్యలో బడిమానేసిన విద్యార్థులను గుర్తించి వారందరినీ పాఠశాలల్లో చేర్పించాలని డీఈవో కోరారు. స్కూళ్లలో హెచ్‌ఎం, టీచర్లు ఉదయం 9 లోపు, విద్యార్థులు 10.30 లోపు హాజరునమోదు పూర్తి చేయాలన్నారు. స్టూడెంట్ ఇన్‌ఫోలో విద్యార్థుల వివరాలను వెంటనే యుడైస్ ప్లస్‌లో నమోదు చేయాలని చెప్పారు. పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. స్టూడెంట్స్ కిట్లకు సంబంధించి వచ్చిన మెటీరియల్‌ను వెంటనే విద్యార్థులకు పంపిణీ పూర్తి చేయాలని డీఈవో ఆదేశించారు. అనంతరం ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు ఉద్యోగ విరమణ చేసిన ఎంఈవోలు, హెచ్‌ఎంలను హెచ్‌ఎం అసోసియేషన్ నాయకులు కాంతారావు, జీఎస్ఆర్.సాయి, సీహెచ్.సుబ్బారావు, మస్తాన్, మహాలక్ష్మి, రమణకుమార్, అరుణకుమారి, కోటమ్మ, సత్యవతిలను ఘనంగా సత్కరించారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

మీ సర్టిఫికెట్స్ పోయినవా ?

■ మీరు పోగొట్టుకున్నా / కాలిన / చిరిగిన 10, ఇంటర్, డిగ్రీ, మొ॥ సర్టిఫికెట్స్ తెప్పించబడును. సర్టిఫికెట్స్ కరెక్షన్ & పేరు మార్పిడికి గైడెన్స్, స్టూడెంట్స్ సర్వీస్ సెంటర్, గుంటూరు. సెల్ : 98491 85616.

AJG-191298

EDUCATION

■ B.Sc., డిజిటల్ ఫొరెన్సిక్స్ & సైబర్ సెక్యూరిటీ / AI & ML / డేటా అనలిటిక్స్ - 3 సం.ల కోర్సులు. అర్హత : ఇంటర్ Bi.PC / MPC. UGC & కృష్ణా యూనివర్శిటీ గుర్తింపు. ఇంటర్ మార్కుల ఆధారంగా డైరెక్ట్ అడ్మిషన్. అన్ని ప్రభుత్వ ఉద్యోగార్హత. అడ్మిషన్లకై సంప్ర. ఆంధ్రలయోల కాలేజ్, విజయవాడ. సెల్ : **77999 34688, 99125 67659**

AJB -194717

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఉత్సాహంగా రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు

పోటీలను ప్రారంభించిన దామచర్ల సత్య, నూకసాని

గుంటూరు జిల్లా ఎడ్లకు ప్రథమస్థానం



బండలాగుడు పందేలను ప్రారంభిస్తున్న దామచర్ల సత్య, నూకసాని బాలాజీ



బండను లాగుతున్న ఎడ్ల జత

సింగరాయకొండ, జూన్ 20 : పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం గ్రామానికి చెందిన శ్రీకృష్ణ యాదవ్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి బండలాగుడు ఎడ్ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీలు ప్రారంభించారు. ఈ పోటీల్లో నంద్యాల, ప్రకాశం, బాపట్ల, గుంటూరు, కృష్ణా జిల్లాలకు చెందిన 5 ఎడ్ల జతలు పాల్గొన్నాయి. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కుంచనపల్లికి చెందిన పులంగం తిశష్నారెడ్డి, జిస్విత్‌తారెడ్డిల ఎడ్ల జత నిర్ణీత 20 నిమిషాల్లో 3,310 మీటర్ల దూరాన్ని లాగి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. నంద్యాల జిల్లా సిరివెళ్ల మండలం గుంపరమానుదిన్నె గ్రామానికి చెందిన కుందూరు రాంభూపాల్‌రెడ్డి ఎడ్ల జత 3300 మీటర్ల దూరాన్ని లాగి ద్వితీయ స్థానంలో నిలిచింది. బాపట్ల జిల్లా వేటపాలెం చుండూరు గ్రామానికి చెందిన ఆర్కే. బుల్స్ ఎడ్ల జత 3000 మీటర్లు లాగి తృతీయ స్థానాన్ని దక్కించుకుంది. కృష్ణా జిల్లా, ఘంటశాల మండలం ఎంకేఎం బుల్స్ ఎడ్ల జత 2,712 మీటర్లు దూరాన్ని లాగి నాల్గో స్థానం, టంగుటూరుకు చెందిన మక్కెన కోటేశ్వరరావు ఎడ్ల జత 2100 మీటర్లు లాగి ఐదో స్థానంలో నిలిచాయి. ప్రథమబహుమతి రూ.70వేలను సోమరాజుపల్లికి చెందిన టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, ద్వితీయ బహుమతి రూ. 50వేలను సింగరాయకొండకు చెందిన జీఎస్కే. బిల్డర్ గంజి ప్రసాద్, తృతీయ బహుమతి రూ. 40 వేలను అయ్యప్పనగర్‌కు చెందిన బాపట్ల బ్రదర్స్, చతుర్థ బహుమతి రూ.30 వేలు గౌదగట్లవారిపాలెంకు చెందిన సవిడిబోయిన మురళి, శేషయ్య, కోటేశ్వరరావు, శివ, పంచమ బహుమతి రూ.20వేలను పాతసింగరాయకొండకు చెందిన చిమట మాధవలు విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, నేతలు చీమకుర్తి కృష్ణ, గాలి హరిబాబు, మించల బ్రహ్మయ్య, నక్కా బ్రహ్మేశ్వరరావు, వేల్పుల వెంకట్రావు, దొడ్డా మహీధర్‌రెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు రాజేష్, శ్రీకృష్ణయాదవ్ యూత్ ఫోర్స్ కమిటీ సభ్యులు కొట్టే జాలయ్య, నక్కా శ్రీనివాసులు, కొట్టే నరసింహారావు, మోరబోయిన వంశీ తదితరులు పాల్గొన్నారు.

కరువు నివారణ చర్యలు చేపట్టాలి



కేంద్ర బృందానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 20 : జిల్లాలో శాశ్వత కరువు నివారణ చర్యలు తీసుకోవాలని రైతుసంఘం, కౌలు రైతు సంఘం నాయకులు గురువారం ఒంగోలు వచ్చిన కేంద్ర కరువు బృంద సభ్యులను కోరారు. జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులపై వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల కార్యదర్శులు పమిడి వెంకట్రావు, వి.బాలకోటయ్య మాట్లాడుతూ గత ఖరీఫ్, రబీ సీజన్లలో జిల్లా పశ్చిమ ప్రాంతంలో 30 మండలాల్లో కరువు తీవ్రంగా ఏర్పడి పంటలు పూర్తిగా ఎండిపోయాయన్నారు. పశువులకు తాగేందుకు నీరు కూడా లేదన్నారు. అయినా ఖరీఫ్‌లో ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించలేదని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకపోవడం వల్ల పశ్చిమ ప్రాంత రైతులు నిత్యం తీవ్రంగా దెబ్బతింటున్నారని కరువు బృందం సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు జె.జయంతిబాబు, పి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

యువకుల సహకారంతో బోర్లకు మరమ్మతులు



బోరుకు మరమ్మతులు చేస్తున్న మెకానిక్‌లు

పుల్లారెడ్డిపాలెం(టంగుటూరు), జూన్ 20 : మండలంలోని పుల్లారెడ్డిపాలెంలో ఎంతో కాలంగా చెడిపోయిన బోర్లకు గ్రామ యువత మరమ్మతులు చేపట్టింది. వారందరూ సొంత నిధులు పోగేసి అందుకు అవసరమైన సామగ్రిని తెప్పించారు. మెకానిక్‌లను రప్పించి రెండు బోర్లను బాగు చేయించారు. నిన్నటి వరకు గ్రామస్థులు నీటి కోసం తహతహలాడారు. పంచాయతీవారు సరఫరా చేసే రక్షిత మంచినీటి పథకం నీరు వారానికి ఒక్కరోజుకే పరిమితమైంది. పరిస్థితిని అర్థం చేసుకొని ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాల్సిన అధికారులు కూడా మౌనం దాల్చారు. దీంతో స్థానికులు నీటికి తీవ్రంగా అవస్థలు పడ్డారు. ఇక నుంచి ఆ కష్టాలు తీరాయని, అందుకు కారణమైన యువకులను గ్రామస్థులు అభినందించారు. అన్నవరపు మనోహర్, పిల్లి కొండలరావు, బత్తుల సుమన్, చల్లాపల్లి తిరుమలరావు, అన్నవరపు రవితేజ, నాగబాబు, ఏకా శ్రీను, డేవిడ్ తదితరులు ఉన్నారు.

అవీ..ఇవీ..

నేడు పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

● డీఈవో సుభద్ర

ఒంగోలు(విద్య), జూన్ 20: జిల్లాలోని అన్ని పాఠశాలల్లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలని డీఈవో డి.సుభద్ర గురువారం ఒక ప్రకటనలో కోరారు. యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ ప్రధాన అంశంగా ఈ దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు గుగూల్ డ్రైవ్ ద్వారా లింక్‌ను ఉపయోగించి తప్పని సరిగా అప్‌లోడ్ చేయాలన్నారు. యోగా వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించాలని చెప్పారు. ఉప విద్యాధికారులు, ఎంఈవోలు తమ పరిధిలోని పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డీఈవో కోరారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ రాజీనామా

ఒంగోలు(కల్చరల్), జూన్ 20: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ రాచగొర్ల వెంకటసుశీల తన పదవికి రాజీనామా చేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ కూటమి ఘనవిజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో గత వైసీపీ ప్రభుత్వంలో నామినేటెడ్ పోస్టులలో నియమితులైన వారు రాజీనామా చేయాలని ఈనెల 8వ తేదీన పౌర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో తన పదవికి వెంకటసుశీల రాజీనామా చేయగా ఈ నెల 19వ తేదీన ఆమోదించినట్లు గురువారం ప్రభుత్వం నుంచి సమాచారం అందినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి తెలిపారు.

గాన పురస్కారం ప్రదానం



శ్రావ్యను సన్మానిస్తున్న అతిథులు

ఒంగోలు(కల్చరల్), జూన్ 20: హైదరాబాద్‌లో ప్రముఖ సాంస్కృతిక సంస్థ రాగరంజనీ త్యాగరాయ గానసభ కళా లలిత కళావేదికలో ఒంగోలుకు చెందిన గాయిని పి.శ్రావ్యను గాన పురస్కారంతో సన్మానించింది. సంస్థ అధ్యక్షురాలు నాగమణిశేఖర్ అధ్యక్షత జరిగిన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దైవజ్ఞశర్మ, సినీ, టీవీ సంగీత దర్శకులు ప్రవీణ్‌కుమార్, స్టేట్ బ్యాంక్ విశ్రాంత ఏజీఎం చింతలపూడి త్రినాథరావు తదితరుల చేతులమీదుగా శ్రావ్యకు పురస్కారాన్ని అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. కాగా ఆమెకు పురస్కారం లభించటం పట్ల ఒంగోలుకు చెందిన అన్నమయ్య సేవా సమితి అధ్యక్షుడు ఐ.మురళీకృష్ణ, గాయినీ డి.ఉషారాణి, మొవ్వా నాగేశ్వరరావు, మా మూర్తి తదితరులు అభినందనలు తెలిపారు.

ఘనంగా శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

మద్దిపాడు, జూన్ 20: మద్దిపాడులోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం ప్రధాన అర్చకులు మద్దిపాటి వెంకటరమణ దీక్షితులు, గోపయ్య ఆధ్వర్యంలో స్వామి వార్లకు ప్రత్యేక పూజలు, విశేష అలంకరణలు చేశారు. ఆలయాన్ని విద్యుదీపాలతో సుందరంగా అలంకరించారు. ఈ నెల 23న స్వామి వారి కళ్యాణోత్సవాన్ని గ్రామస్థుల సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి సైతం భక్తులు పెద్దసంఖ్యలో వస్తారని, వారికి పలు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.

రక్తహీనతపై అవగాహన

మద్దిపాడు, జూన్ 20: సరైన అవగాహనతోనే రక్తహీనత దూరం చేసుకోవచ్చని సర్పంచ్ చిట్టిబోయిన అనిల్‌కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. గురువారం వెల్లంపల్లి సచివాలయంలో వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మద్దిపాడు పీహెచ్‌సీ డాక్టర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ 15 రోజులు పాటు ఎనీమియాపై అవగాహన కార్యక్రమాలు న్విహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అద్దేపల్లి దుర్గాభవాని, బాలకోటయ్య, శ్రీదేవి, ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అదనపు పొగాకుపై పెనాల్టీ విధించడం తగదు

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 20 : రాష్ట్రంలోని రెతులుఉ పండించిన పొగాకు అదనపు ఉత్పత్తిపై పెనాల్టీ విధించకుండా చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ.ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అదనపు పొగాకు ఉత్పత్తిపై పెనాల్టీ విధిస్తారని ప్రచారం జరుగుతుండటంతో రైతుల్లో ఆందోళన నెలకొందన్నారు. గురువారం పొగాకు బోర్డు ఈడీ అద్దంకి శ్రీధర్‌బాబుకు ఈ మేరకు వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా పొగాకు పంట ఉత్పత్తి తగ్గుదల, పెరుగుదల ఉంటాయన్నారు. ప్రస్తుత సీజన్‌లో వాతావరణం కారణంగా పంట నాణ్యత తగ్గిందన్నారు. కర్ణాటక రాష్ట్రంలో అదనపు ఉత్పత్తిపై ఎటువంటి పెనాల్టీ విధించకుండా రైతులను ఆదుకున్న విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా రైతులకు అండగా ఉండాలని ఆయన కోరారు.

క్విస్‌లో అవగాహన సదస్సు

ఒంగోలు(విద్య), జూన్ 20: ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆటోక్యాడ్‌పై ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న అవగాహన సదస్సు గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ శిక్షకురాలు లక్ష్మీప్రసన్న, బేసిక్స్ ఇన్ ఆటో క్యాడ్ అనే అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. క్విస్ విద్యాసంస్థల చైర్మన్ నిడమానూరి సూర్యకళ్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ ఆధునిక డ్రాయింగ్ నేర్చుకోవాల్సిన అవశ్యకతను వివరించారు. వైస్‌చైర్మన్ డాక్టర్ గాయత్రి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోగలరన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతరావు, కె.చంద్రశేఖర్, జి.శ్రీనివాసరావు, నవనీత కృష్ణన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కార్మికులపై వేధింపులను ఆపాలి

ఒంగోలు(కలెక్టరేట్) జూన్ 20: మధ్యాహ్న భోజన పథకం కార్మికుల తొలగింపు, వారిపై వేధింపులను ఆపాలని మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గురునాథం, పి.కల్పన గురువారం ఒక ప్రకటనలో కోరారు. భోజన పథకం కార్మికులు గత 23 సంవత్సరాలుగా ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్లో విద్యార్థులకు ప్రభుత్వం మెనూ ప్రకారం ఆహారాన్ని వండి పెడుతున్నారన్నారు. అనేక సంవత్సరాలుగా దీనినే నమ్ముకొని జీవిస్తున్నారని, వారిని తొలగించకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

బ్యూటీపార్లర్‌లో అగ్నిప్రమాదం



బ్యూటీ పార్లల్‌లో రేగుతున్న మంటలు

ఒంగోలు(క్రైం), జూన్ 20: బ్యూటీపార్లర్‌లో అగ్ని ప్రమాదం జరిగి సుమారు రూ.4 లక్షలు విలువైన సామగ్రి అగ్నికి ఆహుతి అయ్యింది. ఈ సంఘటన ఒంగోలు నగరం లాయర్‌పేటలో గల వీఐపీరోడ్డులో గురువారం జరిగింది. వివరాలలోకి వెళితే.. ప్రొఫెషనల్ హెయిర్ అండ్ బ్యూటీ సెలూన్ ట్రైయినింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు రావడంతో అగ్ని ప్రమాదం జరిగింది. దీంతో అక్కడ ఉన్న ఫర్నీచర్‌తో పాటుగా సామగ్రి కాలిపోయాయి. బ్యూటీ పార్లర్‌లో నుంచి దట్టమైన పొగలు రావడంతో చుట్టుపక్కల వారు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. సుమారు రూ.4 లక్షల ఆస్తినష్టం వాటిల్లిందని బ్యూటీ పార్లర్ యజమాని భర్త విన్నకోట సురేష్ వాపోయారు. వన్‌టౌన్ పోలీసులు చుట్టుపక్కల వారిని అప్రమత్తం చేశారు.

వెండి సింహాసనం బహూకరణ

ఒంగోలు(కల్చరల్), జూన్ 20: ఒంగోలు నగరం శ్రీగిరిలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలోని భోగ శ్రీనివాసమూర్తి స్వామికి సీవీ.రామకృష్ణారావు, ఇందిరాదేవి దంపతులు వెండి సింహాసనాన్ని గురువారం బహూకరించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, అర్చిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, ధర్మకర్తలు వేంకటేశ్వరరావు, లక్ష్మీకుమారిలు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించగా, అర్చకులు వేద ఆశీర్వచనాన్ని ఇచ్చారు. స్వామివారి విశేష పూజా కార్యక్రమాల సందర్భంగా ఈ సింహాసనాన్ని ఉపయోగించనున్నట్లు వారు పేర్కొన్నారు.

నేటి నుంచి రాజరాజేశ్వరి అమ్మవారికి కుంభాభిషేకాలు

ఒంగోలు(కల్చరల్), జూన్ 20: ఒంగోలు నగరం గద్దలగుంటపాలెంలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు అమ్మవారి ఏకవింశతి వార్షిక మహా కుంభాభిషేక మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన ధర్మకర్తలు గురువారం తెలిపారు. శుక్రవారం అంకురార్పణ, 22న హోమాలు, అమ్మవారికి ప్రత్యేక అలంకారం, 23న మహామృత్యుంజయ హోమాలు, అన్న సంతర్పణ ఉంటాయన్నారు. అదేవిధంగా శనివారం సాయంత్రం అమ్మవారికి పసుపు, కుంకుమలతో మహిళలచే ప్రత్యేక పూజలు ఉంటుందని, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.



వెంకుపాలెం నుంచి తిరుపతికి బయలు దేరుతున్న టీడీపీ కార్యకర్తలు, నాయకులు

తిరుపతికి కాలినడకన బయలుదేరిన టీడీపీ కార్యకర్తలు

పొన్నలూరు, జూన్ 20 : టీడీపీ అధికారంలోకి రావాలని, కొండపి ఎమ్మెల్యేగా డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి గెలవాలని కోరుతూ తిరుపతి వేంకటేశ్వరస్వామిని మొక్కుకున్న టీడీపీ కార్యకర్తలు ఆ మేరకు గురువారం మండలంలోని వెంకుపాలెం నుంచి తిరుపతికి కాలినడకన బయలుదేరి వెళ్లారు. వీరిపాదయాత్రను పార్టీ మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు జెండా ఊపి ప్రారంభించారు. పాదయాత్రకు ముందుగా గ్రామంలోని రాములవారిగుడిలో పూజలు చేశారు. గ్రామానికి చెందిన పార్టీ మండల ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర ఆధ్వర్యంలో మాదాల నరేష్, గొర్రెపాటి కోటేశ్వరరావు, ముప్పరాజు పవన్, ముప్పరాజు మహేంద్ర, చెరుకూరి చంద్ర, ముప్పరాజు బాలకృష్ణ, మాదాల ప్రసాద్ బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హనుమంత వాహనంపై లక్ష్మీనరసింహుడు

పాతసింగరాయకొండలో వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

స్వామిని దర్శించుకున్న దామచర్ల సత్య, నూకసాని

సింగరాయకొండ, జూన్ 20 : దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధిగాంచిన పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో ఐదో రోజైన గురువారం మూలవిరాట్ వరాహలక్ష్మీనరసింహస్వామి, అమ్మవార్లు శ్రీదేవి, భూదేవి, యోగానంద లక్ష్మీనరసింహస్వామి, స్వయంభు ఆంజనేయుడిని ప్రత్యేక పూలతో అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం చప్పర వాహనంపై పూలతో అలంకృతుడైన స్వామిని మోతకాపులు గ్రామోత్సవానికి మోసుకెళ్లారు. రాత్రికి స్వామిని హనుమంత వాహనంపై ఊరేగించారు. భక్తులు అధికసంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ పామర్తి మాధవరావు, ఈవో పి. కృష్ణవేణి, ప్రధాన అర్చకుడు ఉదయగిరి వెంకటశేషా లక్ష్మీనరసింహాచార్యులు, అర్చకుడు నరసింహాచార్యులు, యాజ్ఞికం సుదర్శనాచా ర్యులు, ట్రస్టుబోర్డు సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామవీధుల్లో విహరిస్తున్న స్వామివారు

ప్రత్యేక ఆకర్షణగాపందిళ్లు

హనుమంతసేవ సందర్భంగా స్వామి ఉత్సవం జరిగే గ్రామ వీధుల్లో గ్రామస్థులు పందిళ్లు వేశారు. సున్నం, ఎర్రమట్టితో కర్రలను పూజించి ఏర్పాటు చేసిన మామిడి తోరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి పందిర వద్ద స్వామిని ఆపి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. శుక్రవారం ఉదయం మోహిని ఉత్సవం జరగనుంది. రాత్రికి గరుడసేవ నిర్వహిస్తారు. శ్రీకృష్ణయాదవ్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో కచేరి ఉంటుంది.

స్వామిని దర్శించుకున్న దామచర్ల సత్య, నూకసాని

బ్రహ్మోత్సవాల సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ గురువారం రాత్రి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు మేళతాళాలతో సాదరంగా స్వాగతం పలికారు.

పిల్లలను బడిలో చేర్పించాలి


పొన్నలూరు(కొండపి), జూన్ 20 : మండలంలోని 6 నుంచి 18 ఏళ్లలోపు బడిమానిన పిల్లలందరినీ తప్పనిసరిగా బడిలో చేర్పించే విధంగా కృషి చేయాలని ఎంపీడీవో కల్పన చెప్పారు. పొన్నలూరులోని ఎంఈవో కార్యాలయంలో గురువారం జరిగిన నేను బడికిపోతా కార్యక్రమ సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. తహసీల్దార్ సుధాకర్‌రావు, ఎంఈవోలు ఇడపలపాటి రవిచంద్రబాబు పాల్గొన్నారు.

జరుగుమల్లిలో.. జరుగుమల్లిలోని ఎంపీడీవో కార్యాలయంలో నేను బడికిపోతా కార్యక్రమ సమీక్ష సమావేశాన్ని అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జలజాక్షి, ఎంఈవో బి. నాగేంద్రవదన్ పాల్గొన్నారు.



పొగాకు కూలి చెల్లింపుపై వివాదం

టంగుటూరు, జూన్ 20 : ముఠాకూలీలు, టుబాకో బోర్డు అధికారుల నడుమ కూలి చెల్లింపుపై వివాదం నెలకొంది. గురువారం కూలీలు పొగాకు బేళ్ల కాటాకు ముందుకు రాలేదు. దీంతో టుబాకో బోర్డు కార్యకలాపాలు నిలిచిపోయాయి. బుధవారం రాత్రికే పొందూరు రైతులు తమ బేళ్లను వేలం కేంద్రానికి తెచ్చారు. ఆ తెల్లవారు జాము నుంచే బేళ్లను ముఠా కూలీలు కాటా వేస్తారు. కూలి చెల్లింపులో వివాదం వల్ల బేళ్లు కాటా వేయడం నిలిచిపోయింది. దీంతో వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్లు నిలిచిపోయాయి. వేలం కేంద్రం సూపరింటెండెంట్ ఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ కారణంగా కూలి డబ్బులు బోర్డు వద్ద నుంచి రానందునే ఇవ్వలేకపోయామని, త్వరలో నిధులు వస్తాయని చెప్పారు.











ఆక్రమిత స్థలానికి కొలతలు


ఆర్‌అండ్‌బీ స్థలంలో కొలతలు వేస్తున్న సచివాలయం సర్వేయర్ నరేష్

మార్కాపురం, జూన్ 20: మండలంలోని దరిమడుగు గ్రామంలో ఆక్రమణకు గురైన ఆర్‌అండ్‌బీ స్థలానికి రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ అధికారులు గురువారం కొలతలు వేశారు. ఆర్‌అండ్‌బీ డీఈఈ రమణయ్య ఏఈ సందీప్‌ల పర్యవేక్షణలో ఇడుపూరు సచివాలయం సర్వేయర్ నరేష్ 856 సర్వే నెంబర్ మొత్తానికి కొలతలు వేశారు. మరీ ముఖ్యంగా ఎస్సీ కాలనీకి పక్కన ఆర్‌అండ్‌బీ స్థలంలోని నిర్మాణాలు కూడా అక్రమమే అని తేల్చారు. ఆర్‌అండ్‌బీకి చెందిన 3.01 ఎకరాలను పూర్తిస్థాయిలో కొలిచి చుట్టూ హద్దు రాళ్లు పాతి భవిష్యత్తులో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకుంటామని డీఈఈ రమణయ్య తెలిపారు. అంతేకాక అక్రమ నిర్మాణం విషయం రెవెన్యూ ఉన్నతాధికారులకు నివేధించి వారికి తగు సూచనలు ఇచ్చారు.

23న మండల సర్వసభ్య సమావేశం

పెద్ద దోర్నాల, జూన్ 20: స్థానిక ఎంఈవో కార్యాలయంలో ఈ నెల 23న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నాసర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా ఈ నెల 22న సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. అయితే అసెంబ్లీ సమావేశాలు ఉండడంతో సమావేశ తేదీని మార్చారు. కావున ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖాధికారులు ఈ మార్పును గమనించి హాజరు కావాలని ఆయన కోరారు.

ఘనంగా నారా భువనేశ్వరి జన్మదినం


కేకు కట్ చేస్తున్న టీడీపీ నాయకుడు డాక్టర్ లలిత్‌సాగర్

దర్శి, జూన్ 20: సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను గురువారం దర్శిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో దర్శి నియోజకవర్గ టీడీపీ నాయకుడు డాక్టర్ లలిత్ సాగర్, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య కేకు కట్ చేసి అభిమానులకు పంచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భువనేశ్వరి రాష్ట్రమంతా నిజం గెలవాలి కార్యక్రమం ద్వారా పర్యటించి టీడీపీ కూటమి విజయంలో కీలక పాత్ర వహించారన్నారు. కార్యక్రమంలో టీడీపీ తాళ్లూరు మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఒబుల్‌రెడ్డి, నాయకులు దారం సుబ్బారావు, ఎస్వీ రామయ్య, ఫుల్లలచెరువు చిన్నా, కొండారెడ్డి, గుర్రం బాలకృష్ణ, ఎం.రమేష్, కాలేషవలి, కల్లూరి సుబ్బు, మల్లికార్జున్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధిగా పేరు మార్చడం అభినందనీయం

తాళ్లూరు, జూన్ 20: జగనన్న విదేశీ విద్య పథకానికి అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధిగా సీఎం చంద్రబాబు పేరు మార్పుచేయటం హర్షించదగ్గ విషయమని జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దారా అంజయ్య అన్నారు. గురువారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వం అంబేడ్కర్ విదేశీ విద్యాపథకాన్ని పేరు మార్చి జగనన్న విదేశీ విద్యా పథకంగా మార్చారన్నారు. అప్పుడు తాము వ్యతిరేకించినట్టు చెప్పారు. ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించి సీఎంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబునాయుడు దళితుల పై అభిమానంతో, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పట్ల ప్రత్యేక గౌరవంతో గతంలో ఉన్నట్లుగా మార్పుచేయటం హర్షనీయమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు దళితుల ఆత్మగౌరావాన్ని నిలబెట్టి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకంగా మార్చటం పట్ల అంబేడ్కర్ వాదులు, యువజన సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయన్నారు.

ఇంటి తాళాలు పగులగొట్టి చోరీ

పామూరు, జూన్ 13 : ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి తలుపులు, బీరువా తాళాలు పగులకొట్టి నగదు, బంగారం దోచుకెళ్లారు. ఈ సంఘటన బుధవారం రాత్రి పట్టణంలో చోటుచేసుకుంది. బాధితుడు పసుపులేటి రవికుమార్ చెప్పిన వివరాల ప్రకారం.. ఉదయం గుంటూరువెళ్లి తిరిగివచ్చేసరకి ఇంటి తలుపులు, బీరువా తాళాలు పగులగొట్టి ఉన్నాయన్నారు. ఆందోళనతో లోపలికివెళ్లి చూడగా, బీరువాలోని రూ.54 వేలు నగదు, 17 గ్రాముల బంగారం చోరీ అయిందని తెలిపారు. సీఐ రామానాయక్ తెలపగా, క్లూస్‌టీం వేలిముద్రలు సేకరించారని తెలిపారు. గతంలో 2022 ఆగస్టు నెలలోనూ చోరీ జరిగిందని తెలిపారు. కేసు నమోదు చేశారే గాని రికవరీ చేయలేదని బాధితుడు తెలిపారు.

త్వరితగతిన మట్టినమూనాలను సేకరించాలి

పీసీపల్లి, జూన్ 20: త్వరితగతిన మట్టి నమూనాలను సేకరించి మట్టి పరీక్షలు చేయించాలని మండల వ్యవసాయ అధికారి జి.వెంకటస్వామి గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. స్థానిక ఆర్బీకేలో గురువారం వ్యవసాయ సహాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఈ సీజన్‌లో 539మట్టి నమూనాలను సేకరించాలన్నారు. సేకరించిన మట్టి నమూనాలను ల్యాబ్‌కు పంపించి పరీక్షించిన అనంతరం భూమి యొక్క సాంద్రతకు సంబంధించిన రిపోర్టును ప్రభుత్వమే ఉచితంగా రైతులకు అందజేస్తుందని చెప్పారు. కౌలు రైతులను గుర్తించి గ్రామ రెవెన్యూ అధికారుల ద్వారా కార్డులు ఇవ్వాలన్నారు. సమావేశంలో ఏఈవో పుల్లయ్య, వీఏఏలు, తదితరులు పాల్గొన్నారు.

సాగర్ పైపులైన్‌కు లీకులు

- రెండు రోజులు నుంచి వృధాగా పోతున్న తాగునీరు
- కనీసం పైపులకు మరమ్మతులు చేపట్టని అధికారులు

పొదిలి, జూన్ 20 : పట్టణంలోని చిన్నబస్టాండ్ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంతంలో సాగర్‌పైపులైన్ లీకులతో నీరు వృధాగా పోతోంది. రెండు రోజుల నుంచి సాగర్‌నీరు వృధాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో అధికారులు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. పట్టణంలో అసలే తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్న విషయం అధికారులకు తెలుసు. అయినప్పటికీ సంబంధిత అధికారులు రెండురోజులుగా కిలోమీటర్ల కొద్ది నీరు వృధాగా పోతున్న దానిని గుర్తించి పైపులైన్ల మరమ్మతులు చేయక పోవడం విశేషం. తాగునీరు సరఫరా చేసినప్పుడల్లా ఎక్కడో ఒక చోట లీకులై బయటపడి నీరు వృధాగా పోతోంది. అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బిందెడు నీటి కోసం రేయింబవళ్లు నిరీక్షించినా నీరు దొరకడం లేదని, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి స్పందిస్తూ, ఆ ప్రాంతాన్ని పరిశీలించి పైపులైన్ లీకేజీకి మరమ్మతులు చేస్తామన్నారు.


వేంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద ఇలా


చిన్నబస్టాండ్‌లో వృథాగా పోతున్న సాగర్‌నీరు

మొక్కు చెల్లించేందుకు శ్రీశైలానికి టీడీపీ నాయకులు


పాదయాత్రగా వెళుతున్న టీడీపీ కార్యకర్తలు

తర్లుపాడు, జూన్ 20: టీడీపీ అధికారంలోకి వచ్చి, మార్కాపురం ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డి ఘన విజయం సాధించడంతో మీర్జపేట గ్రామానికి చెందిన 50 మంది టీడీపీ నాయకులు మొక్కు లు తీర్చుకునేందుకు శ్రీశైలానికి పాదయాత్రగా తరలివెళ్లారు. టీడీపీ నాయకులు రోశప్ప నాయుడు, గుర్రపుసాల నరసింహా రావు, పసల వెంకటేశ్వర్లు, గొలమారి కాశిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ముందుగా గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. తర్లుపాడులో కూడా పాదయాత్రగా వెళ్తున్న నాయకులకు స్థానిక టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికి హారతులిచ్చారు. అనంతరం సీతా నాగులవరంలో కూడా పుచ్చనూతల గోపినాథ్ చౌదరి ఆధ్వర్యంలో హారతు లిచ్చి సాగనంపారు. కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు విష్ణుష్‌రెడ్డి, మార్కాపురం పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇన్‌చార్జ్ కందుల రామిరెడ్డి కుమారుడు రోహిత్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు ఉడుముల చిన్నపురెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మేకల వెంకట్, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు కంచెర్ల కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులపై కేంద్రబృందం పర్యటన



రైతులను సమస్యలను అడిగి తెలుసుకుంటున్న సభ్యులు

మార్కాపురం రూరల్, జూన్ 20: మండలంలోని వేములకోట, కోలభీమునిపాడు గ్రామాలలో కేంద్రబృందం అధికారులు, జిల్లా స్థాయి అధికారులు గురువారం పర్యటించారు. చెరువు, పొలాలను పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. గ్రామాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేములకోట చెరువు కట్ట వద్ద గ్రామ రైతులతో స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామ రైతులు మాట్లా డుతూ.. సుమారు 30 సంవత్సరాల క్రితం ఈ చెరువు కింద వరి పంటలు సాగు చేశావారమని తెలిపారు. చెరువులో దట్టంగా పెరిగిన పిచ్చి కంపను తొలగించి చెరువ కట్టను రాతి కట్టడంతో ఆధునీకరించాలని కోరారు. భవిష్యత్తులో వెలి గొండ ప్రాజెక్టు పూర్తయితే ఈ చెరువుకు నీరు వస్తుందని గ్రామ రైతులు అధికారులకు తెలిపారు. అనంతరం కోలభీమునిపాడు గ్రామంలో గతంలో రైతుల సాగు చేసి పంట నష్టపోయిన పొలాలను పరిశీలించారు. ఆ గ్రామ రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించారు. గ్రామ రైతులతో ముఖాముఖి నిర్వహించారు. గత సంవత్సరం పత్తి, మిరప పైర్లు సాగు చేసి తీవ్రంగా నష్టపోయామని రైతులు తెలిపారు. పశువులకు పశుగ్రాసం కొరత ఉండటంతో ఇతర జిల్లాల నుంచి అధిక ధరలు వెచ్చించి పశుగ్రాసం కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. అనంతరం కేంద్ర బృందం సభ్యులు మాట్లాడుతూ.. చెరువు, పొలాలు, ఈ ప్రాంత రైతుల సమస్యలను తెలుసుకుంటున్నామని ఈ నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు రాష్ట్ర సీడబ్ల్యూఎసీ డైరెక్టర్ మున్నా జి.ఉపాధ్యాయ్, కేంద్రం నుంచి పశు సంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్సీ కశ్యప్, ఫుడ్ పబ్లిక్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ (న్యూఢిల్లీ) మదన్‌మోహన్ మౌర్య, నీత్ ఆయోగ్ సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ న్యూఢిల్లీ అనురాధ భట్నా, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా స్థాయి అధికారులు డీఏవో శ్రీనివాసరావు, డ్వామా పీడీ అర్జున్‌రావు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మర్దన్ అలీ, పశుసంవర్ధక శాఖ జేడీఏ డాక్టర్ బేబీ రాణి, వ్యవసాయ శాఖ ఏడీఏ బాలాజీ నాయక్, తహశీల్దార్ రవికుమార్, ఎంపీడీవో చందన, ఏవో దేవిరెడ్డి శ్రీనివాసులు, పశుసంవర్ధక శాఖ ఏడీఏ చిన్న బాలునాయక్, వెలుగు ఏపీఎం రమేష్ బాబు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో జీవరత్నం, ఉద్యానవన శాఖ అధికారి రమేష్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను పరిష్కరిద్దాం

- డిప్యూటీ తహసీల్దార్ విజయభాస్కర్

ఎర్రగొండపాలెం, జూన్ 20 : రెవెన్యూ వ్యవస్థకు ప్రజలకు అవినాబావ సంబంధం ఉందని డిప్యూటీ తహసీల్దారు విజయభాస్కర్ అన్నారు. ఎర్రగొండపాలెం తహసీల్దారు కార్యాలయంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ దినోత్సవ సభలో ఆయన మాట్లాడారు. ప్రజలకు నిత్యం రెవెన్యూ కార్యాలయాల్లో అవసరాలు ఉంటాయని, ప్రతి సమస్య రెవెన్యూ కార్యాలయాల్లో పరిష్కారం కావాల్సి ఉందన్నారు. గ్రామాల్లో సమస్యలపై వచ్చే అర్జీదారుల సమస్యలు వీఆర్వోలు సకాలంలో పరిష్కరించాలని అన్నారు. రెవెన్యూ చట్టలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐలు, వీఆర్వోలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ముండ్లమూరు, జూన్ 20: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో మాధవీలత అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైద్యాధికారులు, సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రధానంగా విష జ్వరాలు, మలేరియా లాంటివి వస్తుంటాయన్నారు. అలాంటి వ్యాధులు ప్రభలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. సమావేశంలో వైద్యాధికారులు మధుశంకర్, ప్రవీణ్ ప్రకాష్, జాస్మిన్, వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

మార్కాపురం వన్‌టౌన్, జూన్ 19: తీవ్ర వర్షాభావంతో అలమటిస్తున్న మార్కాపురం ప్రాంతాన్ని కరువు ప్రాం తంగా ప్రకటించాలని ఏపీ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బృందాన్ని కలిసి గురువారం వినతిపత్రం ఇచ్చారు. అడుగంటిపోయిన నీటిమట్టాన్ని పెంచే విధంగా చెక్‌డ్యాంల నిర్మాణం చేపట్టాలని అన్ని చెరువులకు మరమ్మ తులు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ ఏడాది పంట నష్ట పోయిన రైతులకు బ్యాంకు రుణాలు రద్దు చేయాలని 2024-25కు సంబంధించి వడ్డీలేని బ్యాంకు రుణాలు రూ.2లక్షలు ఇవ్వాలన్నారు. ఉపాధి కార్మికులకు ఉపాధి కల్పించాలని 200 రోజుల పనిదినాలతో పాటు రోజువారి రూ.600 కూలీ ఇవ్వాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టు వెంటనే పూర్తి చేయాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి బ్యాంకు రుణాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఏరువ పాపిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా బాలనాగయ్య, తిరుపతయ్య, అడివయ్య, ఏడుకొండలు, కేవీపీఎస్ నాయకులు జనుమాల నాగయ్య పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన మొక్కలు అందించండి

నర్సరీల నిర్వాహకులతో ఉద్యానశాఖాధికారి శ్వేత

బేస్తవారపేట, జూన్ 20: నర్సరీల ద్వారా రైతులకు నాణ్యమైన మొక్కలు అందించాలని ఉద్యానశాఖాధికారి డి.శ్వేత సూచించారు. ఆమె గురువారం బేస్తవారపేట మండలంలోని చెట్టిచెర్ల సమీపంలోని నర్సరీలను తనిఖీ చేశారు. పలు సూచనలు ఇచ్చారు. నాణ్యమైన మొక్కలు సరఫరా చేయడం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. విత్తనాలు ట్రేలో వేసే కోకోపిట్‌లో వేపపిండి ట్రైకోడెర్మవిరిడి కలపి వేయడం వలన తెగుళ్ల నుంచి మొక్కలను కాపాడవచ్చన్నారు. నారు మడిలో రసం పీల్చే పురుగులను అదుపు చేయడానికి ఫిప్రొఫిల్ గులికలను వేయాన్నారు. నారు ఎదుగుదలను బట్టి 5, 7 రోజుల వ్యవధిలో 19-19-19 మందును పిచికారి చేయాలన్నారు. అవసరాన్ని బట్టి సూక్ష పోషక మిశ్రమాన్ని కూడా పిచికారి చేయాలని సూచించారు. అనుమతి లేని నర్సరీలకు నోటీసులు అందజేసినట్లు తెలిపారు.

అవీ..ఇవీ..

మురుగు కాలువలు ఏర్పాటు చేయండి

- పంచాయతీ కార్యదర్శికి బీసీ కాలనీ వాసుల వినతి

బేస్తవారపేట, జూన్ 20 : బేస్తవారపేట మేజర్ పంచాయతీలోని బీసీ కాలనీ శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారి వీధిలో రోడ్లకు ఇరువైపుల మురుగు కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్న పాటి వర్షం పడినా ఎక్కడి నీరు అక్కడే ఉన్నట్లు దుస్థితి నెలకొంది. దోమలకు నిలయంగా మారి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని పలు సార్లు కార్యదర్శికి పిర్యాదు చేశామని కాలనీ వాసులు ఆరోపించారు.అధికారులు స్పందించి వెంటనే సైడు కాలువలు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- ఎంఈవో మస్తాన్ నాయక్

పెద్దదోర్నాల, జూన్ 20 :ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంఈవో మస్తాన్‌నాయక్ అన్నారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జీసీలో ప్రెషర్స్‌డే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మస్తాన్‌నాయక్ మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అర్హత ఉన్న ఉపాధ్యాయులను నియమించి, మౌలిక వసతులు కల్పిస్తోందన్నారు. దీంతో పాటు పలు పథకాలు అమలుజేస్తోందన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని పిల్లలను బడికి పంపించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంఈవో కొండలరావు, ప్రధానోపాధ్యాయులు రత్నప్రసాద్, ఎం నాగేశ్వరరావు, వెంకటయ్య, రామకృష్ణనాయక్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, అనంతలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత పెంచాలి

కొమరోలు, జూన్20: మండలంలోని ప్రభుత్వ పాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంచాలని మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండలంలోని ప్రధానోపాధ్యాయులతో ఎంపీపీ కామూరి అమూల్య ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రస్తుతం 'బడికి పోదాం' కార్యాక్రమంలో భాగంగా వచ్చేనెల 13 వరకు ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి తిరిగి విద్యార్థులను గుర్తించి చేర్పించాన్నారు. కార్యాక్రమంలో తహశీల్దార్ మల్లికార్జునరావు, ఎంపీడీవో నరసింహారావు, ఎంఈవోలు కావడి వెంకటేశ్వర్లు, బొర్రా వెంకటరత్నం, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

మీ సర్టిఫికెట్స్ పోయినవా ?

■ మీరు పోగొట్టుకున్నా / కాలిన / చిరిగిన 10, ఇంటర్, డిగ్రీ, మెు॥ సర్టిఫికెట్స్ తెప్పించబడును. సర్టిఫికెట్స్ కరెక్షన్ & పేరు మార్పిడికి గైడెన్స్. స్టూడెంట్స్ సర్వీస్ సెంటర్, గుంటూరు. సెల్ : 98491 85616.
AJG-191298

EDUCATION

■ B.Sc., డిజిటల్ ఫోరెన్సిక్స్ & సైబర్ సెక్యూరిటీ / AI & ML / డేటా అనలిటిక్స్ - 3 సం.ల కోర్సులు. అర్హత : ఇంటర్ Bi.PC / MPC. UGC & కృష్ణా యూనివర్సిటీ గుర్తింపు. ఇంటర్ మార్కుల ఆధారంగా డైరెక్ట్ అడ్మిషన్. అన్ని ప్రభుత్వ ఉద్యోగార్హత. అడ్మిషన్లకై సంప్ర. ఆంధ్రలయోల కాలేజ్, విజయవాడ. సెల్ : **77999 34688, 99125 67659**
AJB -194717

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి




శుభాకాంక్షలు
మార్కాపురం జిల్లా
ఏర్పాటే లక్ష్యంగా
వెలిగొండ సాధనే ధ్యేయంగా
ప్రజల ఆశీస్సులతో అఖండ విజయం సాధించి
నేడు మార్కాపురం శాసనసభ్యునిగా
ప్రమాణ స్వీకారం చేయుచున్న
రాజకీయ సామ్రాట్
శ్రీ కందుల నారాయణరెడ్డి గారికి
శుభాకాంక్షలతో...
వెన్నా పోలిరెడ్డి
Harshitha Granites, మార్కాపురం
సూర పరమేశ్వరరెడ్డి
మార్కాపురం
వెన్నా నవీన్‌రెడ్డి
VNR Grand, Kaveri inn
శ్రీ కందుల నారాయణరెడ్డి గారు
శాసనసభ్యులు, మార్కాపురం
వెన్నా నాగార్జునరెడ్డి
Rockwell School(CBSE)
VNR Builders, మార్కాపురం
వెన్నా నరేంద్రరెడ్డి
Yamuna Slate Indistries,
మార్కాపురం
సూర బైరెడ్డి కౌశిక్





శంకుస్థాపన ప్రదేశంలో వివిధ స్థలాల మట్టి వద్ద నమస్కరిస్తున్న చంద్రబాబు



జగన్ కూల్చివేసిన ప్రజావేదికను పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు

ప్రపంచ రాజధాని అమరావతి.. అడవిలా మారిన వైనాన్ని.. ఆంధ్రుల కలల రాజధాని.. శ్మశాన వైరాగ్యంలో చిక్కుకున్న తీరును.. నవ్యాంధ్ర అభివృద్ధికి సంకేతంగా ఉండాల్సిన అమరావతి.. విధ్వంసమైన వైనాన్ని చూసిన చంద్రబాబు ఆవేదన చెందారు. ఐదేళ్లుగా రాష్ట్రాన్ని వెంటాడిన విధ్వంసక పీడనను, కమ్ముకున్న నిశ్శబ్దాన్ని, అలుముకున్న చీకట్లను అధిగమించి అమరావతిని అభివృద్ధి పథాన నడిపిస్తానని అభయం ఇచ్చారు. అమరావతి భవిష్యత్‌నకు సంకేతంగా నిలిచిన నిలువెత్తు కట్టడాలను.. అత్యద్భుత నిర్మాణాల పునాదులను.. ఐదేళ్ల పాలనలో జగన్ గాలికి వదిలేయడాన్ని ప్రత్యక్షంగా చూసిన చంద్రబాబు చలించిపోయారు. ఐదేళ్లుగా రహదారులు, భవనాలు నిర్లక్ష్యానికి బలైపోవడం చూసిన నవ్యాంధ్ర రాజధాని సృష్టికర్త చంద్రబాబు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఎట్టి పరిస్థితుల్లో అమరావతిని అభివృద్ధి పథాన నడిపించాలన్న దీక్ష తన పర్యటనలో కనబరిచారు. అదే హామీని రాజధానివాసులకు కూడా ఇచ్చి ధైర్యం చెప్పారు.



గ్రూప్ 4 ఎంప్లాయిస్ భవనాలను పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు

ఆవేదన.. అభయం



ఎమ్మెల్యే క్వార్టర్స్‌ను పరిశీలిస్తున్న చంద్రబాబు, మంత్రి నారాయణ



నీటిలో నానుతున్న సచివాలయ టవర్స్‌ను పరిశీలిస్తున్న చంద్రబాబు, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే నరేంద్ర తదితరులు

- అమరావతిలో సీఎం చంద్రబాబు పర్యటన
- వైసీపీ నిర్లక్ష్యానికి బలైన నిర్మాణాల పరిశీలన
- శంకుస్థాపన ప్రదేశంలో సాష్టాంగ నమస్కారం
- ఉండవల్లిలోని ప్రజావేదిక నుంచి పర్యటన ప్రారంభం
- రాజధాని రైతుల త్యాగాలను శ్లాఘించిన ముఖ్యమంత్రి
- అమరావతి స్థల మహత్యమే విధ్వంసాన్ని తట్టుకోగలిగింది
- 1631 రోజులు యజ్ఞం చేసి అమరావతిని మహిళలు కాపాడారు
- సంపద కేంద్రాన్ని ధ్వంసం చేయాలని చూసినా పోరాడి నిలిచింది
- ఐదేళ్ల విధ్వంసంపై త్వరలో శ్వేతపత్రం విడుదల చేస్తానన్న ముఖ్యమంత్రి



వారిది విధ్వంసం.. మాది బాధ్యత

ప్రజల సంపద.. సంపద సృష్టి కేంద్రం.. స్వయంపోషక నగరమైన అమరావతిపై ఐదేళ్లలో వైసీపీ నేతలు విషం గక్కారు. బ్రాండ్ ఇమేజ్‌ను చంపేయాలనుకున్నారు.. అని చంద్రబాబు తెలిపారు. ఐదేళ్ల నిర్లక్ష్యానికి బలైన అమరావతిని చూసి చలించిపోయిన చంద్ర బాబు సీఆర్‌డీఏ కార్యాలయంలో రాజధాని రైతులు, మీడియాతో మాట్లాడారు. అమరావతి దుస్థితిని చూసినప్పుడు చెప్పలేని బాధ, ఆవేదన కలిగాయని చెప్పారు. శంకుస్థాపన ప్రాంతంలో పవిత్రమైన మట్టిని భద్రపరిస్తే ఆ మట్టిని రాజధాని రైతులు ఐదేళ్లపాటూ కాపాడారన్నారు. మాస్టర్‌ప్లాన్ నమూనాను అల్లరిమూకలు దెబ్బ తీసేందుకు కూడా యత్నించారన్నారు. 1631 రోజులపాటు రాజధాని రైతులు, మహిళలు యజ్ఞం చేసి అమరావతిని కాపాడుకున్నారన్నారు. వారి త్యాగం మరువలేనిదంటూ వారిని అభినందించారు. రాజధానిలో నిలిచిపోయిన భవనాలు చూస్తే ఆవేదన కలిగిందన్నారు. ఐదేళ్ల క్రితం వేసిన మట్టి అలానే ఉందన్నారు. పైపులు, ఇసుక దొంగలించుకుపోయారన్నారు. రోడ్డు కోసం వేసిన మట్టిని కూడా తవ్వుకుపోయారని తెలిపారు. ఒక్క భవనాన్ని కూడా గత ప్రభుత్వం ముట్టుకోలేదని, దేన్నీ పట్టించుకోలేదని వాటిని చూస్తే ఏమి చేయాలో కూడా తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఐదేళ్లలో రోడ్లు, భవన నిర్మాణాలన్నీ పూర్తి చేసుకునేవని చెప్పారు. 80 శాతం పనులు పూర్తి అయిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆలిండియా సర్వీస్ ఉద్యోగుల క్వార్టర్లు ఎక్కడవిక్కడే ఆగిపోయాయన్నారు. కార్యదర్శులు, ప్రిన్సిపల్ కార్యదర్శుల భవనాలు తుమ్మ చెట్లతో నిండిపోయాయని తెలిపారు. గ్రూప్-4 ఉద్యోగుల భవనాలు సగంలో ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుజాతి గర్వంగా, సగౌరవంగా చెప్పుకునే రాజధానిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. రాజధాని నిర్మాణం విషయంలో అధైర్యం వద్దని, బాధ్యతగా నిర్మాణం చేపడతామని భరోసా ఇచ్చారు. వైసీపీ పాలన ఎంత విధ్వంసకరంగా జరిగిందో పోలవరం, అమరావతిని పరిశీలిస్తే తెలుస్తుందన్నారు.



గ్రూప్ డి హౌసింగ్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న చంద్రబాబు



హైకోర్టు వద్ద చంద్రబాబుకు అభివాదం చేస్తున్న ప్రజానీకం



అమరావతి ఆర్ట్ గ్యాలరీలోని నమూనాలను పరిశీలిస్తున్న చంద్రబాబు

తుళ్లూరు/ గుంటూరు, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రెండు కళ్లలాంటి పోలవరం, అమరావతిపై దృష్టి సారించారు. ఈ క్రమంలో ఇటీవల పోలవరంలో పర్యటించిన ఆయన గురువారం అమరావతిలో పాదం మోపారు. అమరావతిలో వైసీపీ అధినేత జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో సృష్టించిన విధ్వంసాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా చూసి చలించిపోయారు. వైసీపీ ఐదేళ్ల విధ్వంసకర పాలనకు నిదర్శనంగా నిలిచిన అమరావతిని చూసిన ఆయన ఆవేదన చెందారు. వైసీపీ ప్రభుత్వం తొలుత పడగొట్టిన ఉండవల్లిలోని ప్రజావేదిక నుంచి ముఖ్యమంత్రి అమరావతి పర్యటన ప్రారంభమైంది. ప్రజావేదిక వద్ద శిథిలాలను పరిశీలించారు. విధ్వంసంతో మొదలైన వైసీపీ పాలన విధ్వంసకరంగానే సాగిందని ఆవేదన చెందారు. అక్కడి నుంచి ఉద్దండరాయునిపాలెంలోని రాజధాని శంకుస్థాపన ప్రాంతాన్ని పరిశీలించారు. పెద్దసంఖ్యలో రాజధాని ప్రాంతవాసులు అక్కడకు చేరుకుని చంద్రబాబు కోసం వేచి చూశారు. పవిత్రమైన మట్టి, పుణ్యజాలలతో చేసిన స్థూపాన్ని సందర్శించి సాష్టాంగ నమస్కారం చేశారు. మోదీ శంకుస్థాపన చేసిన శిలాఫలకాలతో పాటు అక్కడున్న యజ్ఞశాలలను, మాస్టర్‌ప్లాన్ నమూనా మ్యూజియాన్ని ఆయన సందర్శించారు. దాన్ని విధ్వంసం చేసేందుకు ప్రయత్నించిన తీరును చూసి చంద్రబాబు ఆవేదన చెందారు. అనంతరం హైకోర్టు క్రాస్ రోడ్డులోని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవన సముదాయాల్ని పరిశీలించారు. మూడంతస్తుల వరకూ మెట్లు ఎక్కి భవనాల్లోని గదులను పరిశీలించారు. ఆ తర్వాత ఆలిండియా సర్వీసెస్ జూనియర్ ఉద్యోగుల భవన సముదాయాలను పరిశీలించారు. అక్కడ నుంచి సెక్రటేరియట్ భవనాల కోసం వేసిన పునాదులను పరిశీలించి అవి నీటిలో నానిపోయి ఉండటాన్ని చూసి చలించిపోయారు. వాటి పరిస్థితిపై అధికారులతో ఆరా తీశారు. అనంతరం క్లాస్-4 ఉద్యోగుల భవన సముదాయాలను పరిశీలించారు. సగంలో ఆగిపోయిన వాటి దుస్థితిని గమనించారు. అక్కడి నుంచి హైకోర్టు మీదగా జడ్జిల భవన సముదాయాలను పరిశీలించేందుకు బయలుదేరగా, హైకోర్టు న్యాయవాదులు ఆయన కాన్వాయ్ వద్దకు పరిగెత్తుకుంటూ వచ్చి అభివాదం చేశారు. ఆ తర్వాత న్యాయమూర్తులు, మంత్రుల గృహ సముదాయాలను చూసుకుంటూ సీఆర్డీఏ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ పర్యటనలో చంద్రబాబు వెంట పురపాలక శాఖామంత్రి నారాయణ, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్రకుమార్, కొలికిపూడి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, పురపాలక శాఖ కమిషనర్ సింగాల్, సీఆర్డీఏ కమిషనర్ కాటంనేని భాస్కరరావు, కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ రాజకుమారి, అమరావతి మహిళా జేఏసీ నేత శిరీష, పులి చిన్నా, టీడీపీ నేతలు, అమరావతి రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్థల మహత్యమే.. కాపాడింది

ప్రముఖ ఆలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రార్థనలు చేసి పవిత్రమైన మట్టిని, నదుల నుంచి పుణ్యజలాలను తెచ్చి అమరావతికి శంకుస్థాపన చేశాం. స్వతంత్ర్య సమర యోధులు, త్యాగమూర్తుల జన్మస్థలాల నుంచి మట్టిని, జలాలను తెచ్చాం. ఆ మహిమే ఈ రోజు అమరావతిని కాపాడింది. అమరావతి పవిత్రమైన ప్రాంతంగా మారింది. తాత్కాలికంగా కొంతమంది ఈ ప్రాంతాన్ని అతలాకుతలం చేయాలనుకున్నా ఆ స్థల మహత్యం వల్ల మళ్లీ తిరిగి నిలబెట్టుకోగలిగాం.

ఆలోచించండి..

వైసీపీకి ఓటు వేసి వారు ఐదేళ్లలో రాష్ట్రం ఏవిధంగా నష్టపోయిందో తెలుసుకోవాలి. ఐదేళ్లలో ఎలా ఉండాల్సిన రాజధాని ఎలా ఉందో ఒక్కసారి అర్థం చేసుకోవాలి. అమరావతిలో జరిగిన విధ్వంసాన్ని చూసి జగన్‌రెడ్డి పాలన గురించి ఆలోచించాలి. ఇటువంటి వారు రాజకీయాల్లో ఉంటే రాష్ట్రానికి తిప్పలు తప్పవు. రాజకీయాలకు పనికిరాని వ్యక్తి, ముఖ్యమంత్రిగా అర్హత లేని వ్యక్తి ఆ పదవి వస్తే ఏమిచేస్తాడో ఈ ఐదేళ్లు చూశాం. రాష్ట్ర ప్రజలు ఒక్క సారి తాము ఎవరిని కోరుకున్నామో ఆలోచించాలి. అమరావతి, పోలవరం వ్యక్తిగత సంపద కేంద్రాలు కావు. ఏ ఒక్క వ్యక్తికో, వర్గానికో ప్రాంతానికో పరిమితమైనవి కావు. ఇవి సంపద కేంద్రాలు. సంపద సృష్టిస్తే సమాజానికి పనికివస్తుంది. వ్యక్తులు బాగుపడతారు. ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించవచ్చు. కానీ ఐదేళ్లు జగన్ దీనిని విస్మరించి.. అటు పోలవరం, ఇటు అమరావతిని పాడుబెట్టి ప్రజలను నష్టపరిచాడు.







నిర్మాణానికి నోచుకోకపోవడంతో నిలిచిపోయిన రాజధానిలోని భవనాలు

రెవెన్యూ మంత్రిగా అనగాని

- బాధ్యతలు స్వీకరించిన సత్యప్రసాద్
- శాఖను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్న మంత్రి
- భూముల రీసర్వేలో రైతుల సమస్యలను పరిష్కరిస్తాం

రేపల్లె, జూన్ 20: ఇటీవల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. చంద్రబాబు క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్న ఆయనకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపుల శాఖ బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన గురువారం వెలగపూడి సచివాలయం నాలుగో బ్లాకులో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపుల శాఖ మంత్రిగా వేదపండితుల సమక్షంలో పూజలు నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. అనంతరం రెవెన్యూ దినోత్సవం సందర్భంగా రెవెన్యూ అధికారులు మంత్రితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రులు గొట్టిపాటి రవికుమార్ జనార్ధన్, నాదెండ్ల మనోహర్, బాలవీరాంజనేయ స్వామి, సవిత, బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ఎంఎస్ రాజు, గళ్లా మాధవి, ఎంఎం కొండయ్య, చింతమనేని ప్రభాకరరావు, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ తదితరులు అనగానికి అభినంధనలు తెలిపారు.

జవాబుదారీతనాన్ని పెంపొందిస్తా

రెవెన్యూ శాఖలో జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తానని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ భూముల రీసర్వేలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కోర్టు కేసుల సమర్థ నిర్వహణకు ఆన్‌లైన్‌లో రెవెన్యూ కోర్టు విధానం ప్రవేశపెడతామన్నారు. రెవెన్యూ సిబ్బందికి శిక్షణ కోసం ప్రత్యేకంగా రెవెన్యూ అకాడమీ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. ఏపీ రెవెన్యూ శాఖను దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా నిర్ణీత కాల వ్యవధిలో జారీకి తగిన కార్యాచరణ రూపొందిస్తామన్నారు. గత ప్రభుత్వంలో కొంతమంది మంత్రులు ఇష్టానుసారంగా భూములను ఆక్రమించారన్నారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో జగన్ అండ్ కో ప్రభుత్వ భూములను తక్కువ ధరలకే కట్టబెట్టి వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని, వాటిపై విచారణ జరిపి ప్రభుత్వ ఆస్తులను జప్తు చేస్తామని తెలిపారు. రెవెన్యూ శాఖ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టి రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేస్తామని మంత్రి తెలిపారు.



మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనగాని సత్యప్రసాద్‌తో రెవెన్యూ అధికారులు

పట్టాలెక్కిన అమరావతి రైలు

- స్పెషల్ రైల్వే ప్రాజెక్టుగా ప్రకటించిన కేంద్రం
- రైల్వే మంత్రిత్వ శాఖ గజిట్ నోటిఫికేషన్ జారీ
- ఇక భూసేకరణ సులభతరమని తేల్చిన రైల్వేవర్గాలు
- ఇదో శుభ పరిణామం అంటున్న అమరావతి రైతులు



గుంటూరు, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): ఎన్‌డీఏ-1 ప్రభుత్వంలో ఏపీకి మంజూరైన అమరావతి నూతన రైలుమార్గం తిరిగి ఎన్‌డీఏ-3లో పట్టాలపైకి వచ్చింది. అమరావతి నూతన రైలుమార్గాన్ని స్పెషల్ రైల్వే ప్రాజెక్టుగా కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ నోటిఫై చేసింది. ఈ మేరకు భూసేకరణ నిమిత్తం తాజాగా ఆ శాఖ గజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అమరావతి రైలు మార్గం కోసం ఏపీలోని గుంటూరు, ఎన్‌టీఆర్, పల్నాడు, తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో భూములను సేకరించాల్సి ఉన్నది. కేంద్రం తాజా నిర్ణయం వల్ల భూసేకరణ సులభతరం అవుతుందని రైల్వేవర్గాలు చెబుతున్నాయి. ప్రజావసరాల కోసం జాతీయ మౌలిక సదుపాయాలు కల్పించే క్రమంలో అమరావతి రాజధాని నూతన రైలుమార్గాన్ని స్పెషల్ రైల్వే ప్రాజెక్టుగా కేంద్రం పరిగణిస్తున్నట్లు పేర్కొన్నది. మరికొద్ది రోజుల్లో కేంద్రంలో ఏర్పడిన ఎన్‌డీఏ-3 ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ని ప్రవేశపెట్టబోతుండటంతో అమరావతి రైలుమార్గం ప్రాజెక్టు భూసేకరణకు కూడా నిధులు కేటాయించే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. మొదట్లో ఇది కాస్టు షేరింగ్ ప్రాజెక్టు. నిధుల కొరతతో రాష్ట్ర ప్రభుత్వం అప్పట్లో కేంద్రమే ఈ ప్రాజెక్టుని చేపట్టాలని విజ్ఞప్తి చేయగా సొంత నిధులతోనే పూర్తి చేయాలని రైల్వే శాఖ భావించింది. ఇప్పుడు టీడీపీ ఆధారిత ఎన్‌డీఏ-3 ప్రభుత్వం కేంద్రంలో పగ్గాలు చేపట్టిన దృష్ట్యా కేంద్రమే భూసేకరణ చేసే అవకాశం ఉన్నది. టీడీపీ అధికారంలోకి వచ్చిన రెండు వారాల వ్యవధిలోనే అమరావతి రాజధానికి మేలు చేసే నిర్ణయం కేంద్ర ప్రభుత్వం నుంచి వెలువడటం శుభపరిణామమని రైతులు పేర్కొంటున్నారు.

రైలు మార్గం రెండు దశల్లో..

తెలంగాణలోని ఖమ్మం జిల్లా ఎర్రుబాలెం నుంచి అమరావతి మీదగా నంబూరు వరకు(56.53 కిలోమీటర్లు) తొలి దశలో సింగిల్ లేన్ అమరావతి రైలుమార్గానికి డీపీఆర్ రూపుదిద్దుకొన్నది. ఇది ఒక విధంగా విజయవాడకు బైపాసు రైలుమార్గంగా ఉపయోగపడుతుంది. అలానే నరసరావుపేట నుంచి సత్తెనపల్లి, పెదకూరపాడు నుంచి అమరావతికి కూడా రెండు సింగిల్ లేన్‌మార్గాలను ఇందులో చేర్చారు. వీటిని రెండో దశలో నిర్మిస్తారు. ఇందుకోసం మొత్తంగా రూ.2,800 కోట్లకు పైగా నిధులు ఖర్చు అవుతాయని అంచనా వేశారు. ఈ ప్రాజెక్టులో కృష్ణానదిపై 3 కిలోమీటర్ల రైలువంతెన నిర్మాణం కూడా చేపట్టాల్సి ఉంటుంది. ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో ఈ ప్రాజెక్టుని రైల్వే శాఖ అటకెక్కించింది. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఈ ప్రాజెక్టు కోసం ఒక్క రూపాయిని కూడా కేంద్రం నుంచి అడగలేదు. ఇక అమరావతి రైలుమార్గం మరిచిపోవాల్సిందేనని భావిస్తున్న తరుణంలో రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రావడం.. కేంద్రంలో చంద్రబాబు కీలకపాత్ర నేపథ్యంలో అమరావతి రైలు ప్రాజెక్టు ముందుకు తీసుకెళతోందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతున్నది.

గొట్టిపాటి దృష్టికి పులివెందుల సమస్యలు

మంత్రికి వివరించిన బీటెక్ రవి

అద్దంకి, జూన్ 20 : విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను టీడీపీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బీ టెక్ రవి) గురువారం కలసి నియోజకవర్గ సమస్యలను వివరించారు. సచివాలయంలో గురువారం మంత్రిని కలిసిన బీటెక్ రవి పులివెందుల ని యోజకవర్గంలో సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.


గొట్టిపాటికి సమస్యలు వివరిస్తున్న బీటెక్ రవి

పోపూరి దాతృత్వాన్ని కొనియాడిన ఏలూరి

బస్సు షెల్టర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఇనగల్లు(పర్చూరు), జూన్ 20: పర్చూరు మండలం ఇనగల్లు గ్రామంలో ప్రయాణికుల సౌకర్యార్థం పోపూరి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారి కుమారులు పోపూరి శ్రీనివాసరావు, రమే ష్ బాబు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్‌ను గురువారం ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హాజరై బస్సు షెల్టర్‌ను ప్రారంభించారు. వెంకటేశ్వర్లు దశదిన కర్మ కా ర్యక్రమంలో భాగంగా హాజరైన ఎమ్మెల్యే ఆ యన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కారుమంచి కృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు ధూళిపల్లి వెంకటస్వామి, మక్కెన శేఖర్‌బాబు, అడ్డగడ్డ వేణుబా బు, ఫ్యాక్టరీ శ్రీను, మహిళా నాయకులు జయ మ్మ, పోపూరి శ్రీనివాసరావు, రావి రంగనాథబాబు, కాపు రవిచంద్ర, బేతపూడి సురేష్, షేక్ గౌస్, గ్రామస్థులు పాల్గొన్నారు.


వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

శ్రీశైలానికి టీడీపీ నేతల పాదయాత్ర

సంతమాగులూరు, జూన్ 20 : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, అద్దంకిలో గొట్టిపాటి రవికుమార్ భారీ మెజారిటీతో గెలిచి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో సంతమాగులూరు మండలం పత్తేపురం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన పాదయాత్రను టీడీపీ నాయకులు అట్లా చినవెంకటరెడ్డి ప్రా రంభించారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి పంట లు బాగా పండాలని ఆకాంక్షిస్తూ పత్తేపురం నుంచి గు రువారం శ్రీశైలానికు పాదయాత్ర చేపట్టారు. ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి పాదయాత్రను ప్రారంభించారు. పాదయాత్రకు సంతమాగులూరు, పుట్టావారిపాలెం, కామేపల్లి, వెల్లలచెరువు వద్ద టీడీపీ నాయకులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు.


పాదయాత్రను ప్రారంభిస్తున్న చినవెంకటరెడ్డి

పురందేశ్వరికి బీజేపీ నేతల శుభాకాంక్షలు

అద్దంకి, జూన్ 20 : బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిని అద్దంకి బీజేపీ నేతలు గురువారం విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కిసాన్ మోర్చా జో నల్ ఇన్‌చార్జి పర్చూరు శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా కిసాన్ మోర్చా జనరల్ సెక్రటరీ మంగ మూరి సురేష్, కోశాధికారి గుడిమెట్ల అశోక్‌కుమార్ ఉన్నారు.



గోరంట్లకు మంత్రుల అభినందనలు

అద్దంకి, జూన్ 20 : ప్రొటెం స్పీకర్‌గా ప్రమాణం చేసిన గోరంట్ల బుచ్చయ్య చౌదరిని గురువారం రాజభవన్ వద్ద విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గొట్టిపాటి రవికుమార్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు కలిసి గోరంట్ల బుచ్చయ్య చౌదరిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



23న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

పంగులూరు, జూన్ 20 : పంగులూరులో ఈనెల 23న ఉచిత మెగా కంటివైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు క్యాంప్ ఇన్‌చార్జి చిలుకూరి వీరరాఘవయ్య తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర్ నేత్రాలయం పెదకాకాని గుంటూరు వారి సంయుక్త సహకారంతో రోటరీ క్లబ్ భవన ప్రాంగణంలో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే శిబిరంలో కంటి పరీక్షలు చే యించుకనే వారు ఆధార్, ఆ రోగ్యశ్రీ కార్డు తీసుకురావాలని కోరారు.

భక్తుల కొంగుబంగారం కనకనాగవరపమ్మ

అరుగు, రెయిలింగ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కొండయ్య

వేటపాలెం(చీరాల), జూన్ 20 : భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ కనకనాగవరపమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. రావూరిపేటలోని నాగారపమ్మ అమ్మవారి ప్రాంగణంలోని వేపచెట్టు చుట్టూ నిర్మించిన అరుగును, రెయిలింగ్‌ను గురువారం ఎమ్మెల్యే కొండయ్య ప్రారంభించారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో జరిగే ఉత్సవాలు, శిడిమాను ఉత్సవ ప్రత్యేకతను ఆయల అర్చకులు వివరించారు. సంతరావూరుకు అమ్మవారికి ఉన్న అవినాభావ సంబంధాన్ని తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


నూతనంగా నిర్మించిన రెయిలింగ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రూ.20వేల విలువైన పుస్తకాల పంపిణీ

మేదరమెట్ల, జూన్ 20 : మండలంలోని యర్రబాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు దాతలు పుస్తకాలను పంపిణీ చేశారు. గురువారం యర్రబాలెంకు చెందిన మోరవినేని శైలేష్‌బాబు రూ.20వేల విలువైన నోట్‌పుస్తకాలు, పెన్నులు, టేబుల్ బుక్స్ , కాపీ నోట్‌బుక్స్, అట్లలు, పలకలు, విద్యార్థులకు అందించారు. సుమారు రూ.20వేల విలువైన ఈ పుస్తకాలను సర్పంచ్ బలుమూరి నాగరాజు గ్రామ పెద్దలు మోరవినేని కోటేష్‌బాబు, మావిళ్లపల్లి శ్రీహరిలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్నెం శ్రీనివాసరావు, ఉపాధ్యాయురాలు శ్రీ లక్ష్మి సమక్షంలో విద్యార్థులకు పంపిణి చేశారు. ఈ సంవత్సరం నుంచి పాఠశాలకు విద్యార్థుల రాకపోకలకు ఉచిత ఆటోను గ్రామస్థులు ఏర్పాటు చేశారు.


పుస్తకాలు పంపిణీ చేస్తున్న గ్రామ పెద్దలు

టీజీ భరత్‌ను కలిసిన ఆర్యవైశ్య నాయకులు

మేదరమెట్ల, జూన్ 20 : కర్నూలు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన టీజీ భరత్‌ను ఆర్యవైశ్య నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. గురువారం మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తూనుగుంట్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మద్దాళి సంజీవరావు, రాష్ట్ర ఆర్గనైజర్ పల్లబోతు వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజర్ భైయా ఆంజనేయులు, మద్దాళి రాఘవరావు తదితరులు ఆర్యవైశ్య రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామసత్యనారాయణ ఆధ్వర్యంలో టీజీ భరత్‌ను కలిసి అభినందనలు తెలిపారు.



భక్తిశ్రద్ధలతో పోలేరమ్మ కొలుపులు

నాగులపాలెం(పర్చూరు), జూన్ 20: పర్చూరు మండలం నాగులపాలెం గ్రామ దేవత పోలేరమ్మ అమ్మవారి కొలుపులను గురువారం భక్తిశ్రద్ధలో నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని పాడిపంటలతో వర్ధిల్లాలని, ప్రజలు ఆరోగ్యవంతంగా జీవించాలని కోరుతూ ప్రతి ఏటా అమ్మవారికి కొలుపులు జరుపుకోవడం ఆనవాయితీ. ఉదయం నుంచే ఆలయంలో భక్తులతో కిక్కిరిసింది. సాయంత్రం మేళ తాళాలతో అ మ్మవారిని పురవీధుల్లో మేళ తాళాలతో సంబరాలు నిర్వహించారు. భక్తులకు ఎలాం టి అసౌకర్యం కల్గకుండా ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.




23న సాహితీ మిత్ర మండలి సమావేశం

అద్దంకిటౌన్, మే 20 : అద్దంకిలోన సాహితీ మిత్ర మండలి సమావేశం ఈ నెల 23వ తేదీన స్థానిక మారంవారి సేవా సదన్‌లో ఉదయం 10 గంటలకు జరుగుతుందని మిత్ర మండలి సభ్యులు పుట్టంరాజు శ్రీరామచ్రంమూర్తి గురువారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశంలో అధ్యాత్మిక ప్రవచన కర్త, రచయిత పోలూరి వెంకటశివరామ ప్రసాదరావుకు ఆత్మీయ పురస్కారం అందించే కార్యక్రమం ఉంటుందని తెలిపారు.







నైట్ హాల్ట్ బస్సులను పునరుద్ధరించాలి

మంత్రి గొట్టిపాటికి విన్నవించనున్న ప్రజలు

బల్లికురవ, జూన్ 20 : గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయెగపడే అద్దంకి చిలకలూరిపేట నైట్ హాల్ట్ ఆర్టీసీ బస్సు సర్వీసును వెంటనే ఆర్టీసీ అధికారులు పునరుద్ధరించాలి రెండు మండలాలకు చెందిన ప్రయాణికులు కోరుతున్నారు. మూడు దశాబ్దాల నుంచి అద్దంకి నుంచి అద్దంకి మండలం కలవకూరు, శంకరవప్పా డు, ధర్మవరం, బల్లికురవ మండలం వల్లాపల్లి, అంబడిపూడి, గుంటుపల్లి, కొత్తపాలెం, నక్కబొక్కలపాడు, బల్లికురవ, కొణిదెన, కె.రాజుపాలెం గ్రామాల మీదుగా చిలకలూరిపేట వెళ్లే బస్సు సర్వీసు ఉంది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో ఉన్న రెండు సర్వీసులలో ఒకటి రద్దు చేశారు. గతంలో రెండు సర్వీసుల్లో ఒక నైట్ హాల్ట్ అద్దంకిలో మరొకటి చిలకలూరిపేటలో ఉండేవి. ఉదయం 5 గంటలకు వచ్చే ప్రయాణికులకు ఇవి ఎంతో ఉపయోగపడేవి అధికారుల అనాలోచిత నిర్ణయంతో చిలకలూరిపేట నైట్ హాల్టు సర్వీసును రద్దు చేశారు. దీంతో రెండు మండలాల పరిధిలోని ప్రయాణికులు పట్టణ ప్రాంతాలకు ఉదయం వెళితే రాత్రి వరకు తిరిగి వచ్చే సౌకర్యం లేదు. ఎంతో కాలంగా ఈ సమస్యపై గగ్గోలు పెడుతున్న ఎవరూ పట్టించుకోలేదు. టీడీపీ అధికారంలోకి రావడం, ఎమ్మెల్యే గొట్టిపాటి మంత్రి కావడం తో బస్సు సర్వీసు సమస్యను ఆయన దృష్టికి తీసుకు వెళ్లేందుకు పలు గ్రామాల ప్రజలు సిద్ధం అవుతున్నారు. బస్సు సర్వీసులు లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని ప్రమాదాలబారిన ప్రజలు పడే ప్ర మాదం పొంచి ఉందని ఆర్టీసీ అధికారులు వెం టనే అన్ని రూట్లలో బస్సులను నడిపేలా చర్య లు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.





ప్రజలకు మెరుగైన సేవలందిచడమే లక్ష్యం

ఆర్డీవో రవీందర్

పర్చూరు, జూన్ 20 : ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా రెవెన్యూ శాఖ పనిచేస్తుందని ఆర్డీవో గంధం రవీందర్ అన్నారు. రెవెన్యూ దినోత్సవాల్లో భాగంగా గురువారం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సీహెచ్.సుబ్బయ్య నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో పాల్గొన్నారు. ప్రజలకు విశేష సేవలందించిన పలువురు సిబ్బందిని పూలమాలలు, దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని శాఖలకు రెవెన్యూ శాఖ తల్లిలాంటిదని కొనియాడారు. శాఖ ద్వారా ప్రజలకు అందుతున్న వివిధ సేవల గురించి వివరించారు. కార్యక్రమంలో స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.


సిబ్బందిని సన్మానిస్తున్న ఆర్డీవో, తహసీల్దార్

లారీ డ్రైవర్ ఆత్మహత్య

అద్దంకి, జూన్ 20 : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా దెబ్బతిని పూర్తి స్థాయి లో నడవలేని స్థితికి చేరి, కుటుంబ పరిస్థితి సరిగ్గా లేక లారీ డ్రైవర్ ఆత్మహత్య కు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అద్దంకి పట్టణంలోని పెరికపాలెంకు చెందిన కత్తుల శేషు (50) లారీ డ్రైవర్‌గా పనిచేశారు. నాలుగు సంవత్సరాల కిందట జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో పూర్తిస్థాయిలో నడవలేని స్థితికి చేరాడు. దీంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి కూడా సరిగా లేకుండా పోయింది. భార్య, కూతుళ్లు కూడా వేరుగా ఉంటున్నారు. దీంతో మరింత కుంగిపోయిన శేషు గురువారం ఉదయం గుండ్లకమ్మ బ్రిడ్జి వద్దకు చేరుకొని మోకు (లావుతాడు)తో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేశారు.





భూముల రీసర్వేలో రైతుల సమస్యలను పరిష్కరిస్తాం

● రెవెన్యూ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సత్యప్రసాద్

రేపల్లె, జూన్ 20 : భూముల రీసర్వేలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తాం. రెవెన్యూ శాఖలో జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు కృషిచేస్తామని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపులు శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. గురువారం వెలగపూడి సచివాలయంలో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖామంత్రిగా 4వ బ్లాకులో వేదపండితుల సమక్షంలో పూజలు నిర్వహించి పదవీ బాధ్యతలను స్వీకరించారు. రెవెన్యూ దినోత్సవం సందర్భంగా కేక్ కట్‌చేసి రెవెన్యూ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి అనగానికి విద్యుత్‌శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్, రోడ్లు, భవనాల శాఖామంత్రి బీసీ జనార్ధన్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, సాంఘీక సంక్షేమ శాఖామంత్రి బాల వీరాంజనేయ స్వామి, బీసీ సంక్షేమశాఖామంత్రి ఎస్.సవిత, బాపట్ల ఎంపి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ఎంఎస్ రాజు, గల్లా మాధవి, ఎంఎం కొండయ్య, చింతమనేని ప్రభాకరరావు, మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు, రాజధాని రైతులు, ఉద్యోగులు జీ.సాయిప్రసాద్, అజయ్‌జైన్, ప్రభాకర్‌రెడ్డి, రవికుమార్, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, రేపల్లె నియోజకవర్గం నుండి టీడీపీ నాయకులు పెద్దసంఖ్యలో సచివాలయానికి చేరుకుని అభినందనలు తెలిపారు.





విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు

డీఎల్‌పీవో హనుమంతురావు



సిబ్బందితో మాట్లాడుతున్న డీఎల్‌పీవో

రామకృష్ణాపురం(చీరాలటౌన్), జూన్ 20 : ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది వివిధ నిర్వహణలో అలసత్వం వహించరాదని డీఎల్‌పీవో దారా హనుమంతురావు హెచ్చరించారు. గురువారం చీరాల మండల పరిధిలోని రామకృష్ణాపురం పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా పలు రికార్డులు పరిశీలన చేశారు. అంతేకాకుండా పంచాయతీ అభివృద్ధిపై ఇటీవల చేపట్టిన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తు తం ఎదుర్కొంటు న్న సమస్యలపై ఆరా తీశారు. పారిశుధ్యంపై విధిగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విధిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలు అందించాలన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ కిరణ్ కుమార్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

పారిశుధ్య నిర్వహణపై జాగ్రత్తలు

చీరాలటౌన్, జూన్ 20 : మునిసిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో పారిశుధ్య నిర్వహణ విధిగా జరగాలని మునిసిపల్ కమిషనర్ చక్రవర్తి పే ర్కొన్నారు. గురువారం కమిషనర్ గడియార స్తంభం వద్ద కార్మికుల అ టెండెన్స్ పరిశీలించారు. స్వర్ణ గేట్ వద్ద డ్రైనేజీని పరిశీలించారు. అలాగే పురపాలక సంఘం కార్యాలయం వెనుక గల మునిసిపల్ పార్కును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ మునిసిపాలిటీ అభివృద్ధికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వివరించారు.



సాంబశివరావు దంపతులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులు సేవా భావంతో పనిచేయాలి

పంగులూరు, జూన్ 20 : ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, భావితరాలకు విలువలతో కూడిన విద్యనందించే ఉపాధ్యాయుల సేవలు ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని సీపీఎం సీనియర్ నాయకుడు నాగబోయిన రంగారావు అన్నారు. పంగులూరు జడ్పీ ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన శిరిగిరి సాంబశివరావు, మిడిదొడ్డి చంద్రశేఖర్ దంపతులను ప్రజా ప్రతినిధులు, పాఠశాలల ఉపాధ్యాయులు గురువారం ఘనంగా సత్కరించారు. హెచ్‌ఎం రమాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రాయిణి ప్రమీల వెంకటసుబ్బారావు, చందలూరు, బూదవాడ, ఎన్టీపాడు, అలవలపాడు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గిరిజ, బంగారుకొండ, రమణయ్య, గోవిందరాజులు, ఉపాధ్యాయులు శిరిగిరి శ్రీను, చిలుకూరి శ్రీనివాసరావు, నారాయణ, హరిబాబు పాల్గొన్నారు

గ్రామీణ వైద్యులకు అవగాహన

ఇంకొల్లు, జూన్ 20 : ఇంకొల్లు మండలంలోని గ్రామీణ వైద్యులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీ ఏరియా సేల్స్ మేనేజర్ షేక్ మస్తాన్‌వలి మాట్లాడుతూ కొవిడ్ అనంతరం ప్రతి ఒక్కరూ గ్యాస్ ట్రబుల్‌తో బాధపగుతున్నారన్నారు. గ్రాస్ ట్ర బుల్‌పై అగాహన కలిగించారు. రోగులకు వచ్చే కడుపుమంట, గుండెలలో మంటకు తేడా తెలుసుకొని వైద్యం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ది ఇంకొల్లు మండల హెల్త్ ఫస్ట్ ఎయిడర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు రావినూతల శ్రీనివాసరావు, మండలంలోని గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



నోటుపుస్తకాలను పంపిణీ చేస్తున్న విశ్రాంత ఉపాధ్యాయులు

యద్దనపూడి, (మార్టూరు) జూన్ 20 : యద్దనపూడి మండలం అనంతవరం గ్రామంలోని హెచ్‌ఈ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఎంఈవో ఎం.చిలుకూరి గోపి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో స్వర్గీయ మద్దినేని బ్రహ్మానందం శకుంతల దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు జయరామకృష్ణ విద్యార్థలకు పుస్తకాలు, పెన్సిళ్లు, బలపాలను అందచేశారు. విశ్రాంత ఉపాధ్యాయులు పోపూరి నరసింహారావు చేతులమీదగా విద్యార్థులకు వాటిని అందచేశారు. మొత్తం 24 మంది విద్యార్థులకు రూ.10వేల విలువైన పుస్తకాలను అందచేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారాయణమ్మ, ఉపాధ్యాయులు వీరాంజనేయులు, మద్దినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

వేటపాలెం(చీరాలటౌన్), జూన్ 20 : గుంటూరులో చికిత్స పొందుతున్న కావూరి దావీదు (35) బుధవారం రాత్రి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే వేటపాలెం మండలం హరిజనవాడకు చెందిన కావూరి దావీదు(35) రోజువారి కూలీ. ఇతను ఈనెల 17వ తేదీ రాత్రి ద్విచక్ర వాహనంపై వేటపాలెం నుంచి ఇంటికి వెళుతూ అదుపు తప్పి కింద పడ్డాడు. ఈక్రమంలో అపస్మారక స్థితిలో చేరిన అతడిని కుటుంబ సభ్యులు ఒంగోలు రిమ్స్‌లో చేర్చి, అనంతరం గుంటూరుకు తరలించారు. ఆరోజు నుంచి చికిత్స పొందుతున్న దావీదు బుధవారం రాత్రి మృతిచెందాడు. గుంటూరు ఆసుపత్రిలో గురువారం పోస్ట్‌మార్టం జరిగింది.

ఏల్చూరులో విద్యుత్ తీగల చోరీ

సంతమాగులూరు, జూన్ 20 : మండలంలోని ఏల్చూరు గ్రామంలోని ఎర్రపాలంలో బుధవారం రాత్రి బోరుబావులకు అమర్చిన విద్యుత్ తీగలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. గ్రామానికి చెందిన సుమారు 10 మందికి చెందిన తీగల చోరీపైరైతులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

గర్భిణి మృతిపై విచారణ

చీరాలటౌన్, జూన్ 20 : మాతృ మరణాలపై ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైద్యాధికారి విజయలక్ష్మి పేర్కొన్నారు. ఇటీవల కాలంలో జాండ్రపేటకు చెందిన చేవూరి నాగమణి చీరాల ఏరియా హాస్పిటల్‌లో డెలివరీ అయింది. అనూహ్యంగా రక్తస్రావం అధికం కావడంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందింది. దీంతో హాస్పిటల్ సూపరింటెండెంట్ సుభాషిణి, వైద్యులతో జిల్లా అధికారి సమావేశం నిర్వహించారు. మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. సిబ్బంది విధిగా వైద్య సేవలందించాలని సూచించారు. వైద్యులు పాల్గొన్నారు.
















'సోమశిల'కు 4,908 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో



అనంతసాగరం : సోమశిల జలాశయానికి ఎగువ నుంచి గురువారం 4,908 క్యూసెక్కుల ప్రవాహం వస్తున్నట్లు అధికారులు తెలిపారు. డ్యాం పూర్తి సామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా 9.772 టీఎంసీల నీరు నిల్వ ఉంది. దిగువ డెల్టాకు 200, ఉత్తర, దక్షిణ కాలువలకు 10 క్యూసెక్కుల నీరు సరఫరా చేస్తున్నారు.

అగ్నికీలల్లో కూలిన బతుకులు

వారంతా దినసరి కూలీలు.. మధ్యాహ్నం వరకు పనులు చేసిన వేసవి తీవ్రతను భరించలేక ఇళ్లకు చేరుకున్నారు. ఇంటిల్లిపాది భోజనం ముగించుకుని అంతా నిద్రలోకి జారుకున్నారు. ఏం జరిగిందో ఏమో అటు కునుకు తీశారో లేదో ఇళ్లంతా పొగ కమ్మేసింది. ఆ ఘాటు వాసనకు తేరుకున్న వారంతా ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. నిమిషాల వ్యవధిలో ఇంటింటికి మంటలు వ్యాపించాయి. చుట్టేస్తున్న మంటలను ఆర్పేందుకు ఎంత శ్రమించినా వీలుకాకపోవడంతో వృద్ధులు, పిల్లలను ప్రాణాలతో బయటకు తీసుకొచ్చారు. చివరు అగ్నిమాపక దళం రెండు గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చింది. మంటల్లో చిక్కుకుని ఓ దివ్యాంగురాలు సజీవదహనమైంది. సర్వం కోల్పోయి బాధితులు ఒట్టిచేతులతో రోడ్డుపై నిలబడ్డారు. నెల్లూరులోని రంగనాయకులపేట సమీపంలోని బర్మాషెల్‌గుంటలో గురువారం మధ్యాహ్నం జరిగిన భారీ అగ్నిప్రమాదం పేదల జీవితాల్లో తీవ్ర విషాదం నింపింది.

- నెల్లూరు (క్రైం)



ఎగసిపడుతున్న అగ్ని కీలలు



● నెల్లూరులో భారీ అగ్నిప్రమాదం ● పూర్తిగా దగ్ధమైన 12 పూరిళ్లు
● ఇళ్లలో నుంచి పరుగులు తీసిన పేదలు ● దివ్యాంగురాలు సజీవ దహనం
● మరో ఇద్దరికి గాయాలు ● రిక్తహస్తాలతో రోడ్డుపైకి బాధితులు
● సంఘటన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ ● మంత్రి నారాయణ తక్షణ సాయం
● బాధితులకు టీడీపీ నేతల పరామర్శ ● మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డి దిగ్భ్రాంతి

నగరంలోని పాతచెక్‌పోస్ట్ వద్ద ఉంటున్న పేదలను రైల్వేలైను విస్తరణ పనుల కోసం ఐదేళ్ల క్రితం రంగనాయకులపేట రైల్వేగేటు సమీపంలోని బర్మాషెల్ గుంటకు తరలించారు. తమ ఆర్థిక స్తోమతను బట్టి పూరిళ్లు, రేకుల ఇళ్లు నిర్మించుకుని దినసరి కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో తూర్పు వైపు ఉండే పూరిళ్లలో మంటలు వ్యాపించాయి. పనులు ముగించుకుని మధ్యాహ్నం ఇళ్లకు చేరుకున్న స్థానికులు భోజనం ముగించుకుని నిద్రలోకి జారుకున్నారు. అయితే, ఉన్నట్టుండి ఇంట్లోకి పొగలు రావడం గమనించిన కొందరు కేకలు వేయడంతో అందరూ ఇళ్లలో నుంచి పరుగులు తీశారు. అప్పటికే తూర్పువైపు ఉన్న ఆరిళ్లకు మంటలు వ్యాపించాయి. చూస్తుండగానే మంటలు పడమర వైపు ఉన్న ఇళ్లకూ వ్యాపించాయి. దీంతో చేసేది లేక బాధితులు ఇళ్లలో ఉన్న వారిని బయటకు తీసుకు వచ్చి ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించారు. మంటలను అదుపు చేసే సమయంలోనే ఇంట్లోని గ్యాస్ సిలిండర్లు లీక్ అయి మంటలు ఉవ్వెత్తున 50 అడుగులకుపైగా ఎగిసి పడ్డాయి. జయమ్మ అనే వృద్ధురాలిని ఇంట్లో నుంచి బయటకు తీసుకువస్తుండగా వృద్ధురాలితోపాటు చంద్రకూ గాయాలయ్యాయి. ఇళ్లకు దగ్గర్లో ఉన్న చెత్త కుప్పల్లో మంటలు చెలరేగడంతో ఆ అగ్గిరవ్వలు ఇళ్లపై పడి మంటలు వ్యాపించాయా!? లేదా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇళ్లలో మంటలు చెలరేగాయా అన్నది విచారణలో తేలాల్సి ఉంది. కాగా ఆ ఘటనలో రూ.20 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు ఫిర్యాదు చేశారు.



మంటలను అదుపుచేస్తున్న అగ్నిమాపక దళం



దహనమవుతున్న బైక్

● మంత్రి నారాయణ తక్షణ సాయం

అగ్ని ప్రమాదంపై రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతురాలు నాగలక్ష్మి కుటుంబానికి రూ.50 వేలు, ఇళ్లు కోల్పోయిన బాధితులకు తక్షణ సాయం కింద రూ.15 వేలు సాయం ప్రకటించారు. టీడీపీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ ముప్పాళ్ల విజేత, టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, పలువురు నాయకులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలిచారు. మంత్రి నారాయణ ప్రకటించిన తక్షణ ఆర్థిక సాయాన్ని అజీజ్ బాధితులకు అందజేశారు. కాగా, అగ్నిప్రమాదంపై నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి నారాయణతో కలిసి బాధితులను ఆదుకుంటామని తెలిపారు.

● బాధితులను ఆదుకుంటాం : ఆనం

భారీ అగ్ని ప్రమాదంపై రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మృతి చెందిన దివ్యాంగురాలు కుటుంబాన్ని ఆదుకుంటామని, బాధిత కుటుంబాలకు తప్పకుండా అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా బాధితు లకు ఇవ్వవలసిన సహాయం వెంటనే అందజేయాలని, మంత్రి నారాయణతో చర్చించి అధికారులను ఆదేశాలు ఇచ్చామన్నారు. ఆ కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

● దివ్యాంగురాలి సజీవదహనం

సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం మూడు ఫైరింజన్లతో ఘటనా స్థలికి చేరుకుంది. పూరిళ్లు కావడం, లోపల గ్యాస్ సిలిండర్లు లీక్ అవడంతో మంటలు ఉవ్వెత్తున ఎగిసి పడ్డాయి. డీఎఫ్ఓ వాకా శ్రీనివాసరెడ్డి, ఏడీఎఫ్‌వో వేణుగోపాల్‌లు తమ సిబ్బందితో సుమారు రెండు గంటలపాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. మంటలను పూర్తిగా ఆర్పి వేసిన సమయంలో ఓ ఇంట్లో మృత దేహం కనిపించింది. జయ రాం, కృష్ణవేణి దంపతుల కుమార్తె నాగలక్ష్మి (40)గా గుర్తించారు. తల్లిదండ్రుల మృతితో దివ్యాంగురాలైన నాగలక్ష్మి తన అన్న శంకర్ సంరక్షణలో ఉంటోంది. నాగలక్ష్మి మృతదేహాన్ని చూసి బంధువు, స్థానికులు కంటతడి పెట్టుకున్నారు.



మృతురాలు నాగలక్ష్మి (ఫైల్)

కలెక్టర్ పరిశీలన

సంఘటనా స్థలాన్ని కలెక్టర్ హరి నారాయణన్ పరిశీలించారు. అగ్నిప్రమాదం జరిగిన తీరును అగ్నిమాపక శాఖ అధికారులను, నవాబుపేట పోలీసులను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగురాలి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బాధితులకు ప్రభుత్వ పరంగా అందవలసిన ప్రయోజనాలను తక్షణమే అందిస్తామని హామీ ఇచ్చారు.



కాలిపోయిన ఆభరణాలు, నగదు



బాధితులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్



మంటల్లో చిక్కుకొని గాయపడిన జయమ్మ

జీవన యోగం!

● యోగముద్రలో ప్రపంచం
● దీర్ఘకాలిక రోగాలకు సరైన చికిత్స
● నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం



బిజీలైఫ్.. రకరకాల ఒత్తిళ్లు.. ఎక్కడాలేని స్ట్రెస్.. దీనికి తోడు మోడ్రన్ లైఫ్.. ఫుడ్‌హాబిట్స్.. మనిషిని రకరకాల రోగాలతో ముంచెత్తుతున్నాయి. మెడికల్ ఫీల్డ్ ఎంత ముందడుగు వేసినా లైఫ్‌స్టైల్.. మానసిక సమస్యలకు పూర్తిగా పరిష్కారం చూపలేని పరిస్థితి. ఇలాంటి సమయంలో ఆరోగ్యానికి, ప్రశాంతతకు మారుపేరుగా మారింది యోగా. ఎలాంటి రోగాలైనా, మానసిక సమస్యలైనా దూరం చేసే శక్తి యోగాలో ఉందని ఒకప్పుడు ప్రపంచానికి పరిచయం చేశారు మన యోగా గురువులు. ఆలస్యంగానైనా ఇది నిజమని ఒప్పుకుంది ప్రపంచం. అందుకే ఏడాదిలో ఒకరోజు యోగాడే జరుపుకునేందుకు ఐక్యరాజ్యసమితి తీర్మానించింది. అసలు ప్రపంచం మొత్తం యోగాకు ఇంత ప్రాధాన్యత ఎందుకిస్తోంది. యోగాలో ఏముంది? యోగాడేను నిర్వహించడానికి కారణమేమిటి అన్న అంశాలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

- నెల్లూరు (విద్య)

పతంజలి సూత్రాలు చెప్పాడు.. వివేకానందుడు ప్రపంచానికి పరిచయం చేశాడు.. ఆ యోగాకే ప్రపంచం ఇప్పుడు దాసోహం అంటోంది. ఒకప్పుడు యోగాకు మతం ముద్రవేసి లైట్‌గా తీసుకున్న దేశాలే ఇప్పుడు సలాం చేస్తున్నాయి. మానసిక ప్రశాంతత, శరీరానికి స్థిరత్వం యోగా చేసేవారిలో కనిపించే లక్షణాలు ఇవి. బిజీ ప్రపంచంలో లైఫ్ చాలా గం దరగోళంగా మారింది. దాన్ని సులువు చేసేందుకు యోగా సరైన మార్గమని నమ్ముతోంది ప్రపంచం. నమ్మడమేమిటి ఆచరిస్తోంది కూడా. యోగాను బయటి ప్రపంచానికి స్వామి వివేకానంద పరిచయం చేశారు. ప్రముఖ యోగా గురువులు బీకేఎస్.అయ్యంగార్ వంటి మహా మహుల కృషితో యోగా ఆదరణ ప్రపంచవ్యాప్తం అయ్యింది. ప్రపంచంపై కర్రపెత్తనం చేసే అమెరికా కూడా యోగాకు దాసోహం అయ్యింది. ఓబామా అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఈస్ట్రన్‌డే సందర్భంగా యోగాకు అనుమతి ఇచ్చారు. వైట్‌హౌస్‌లోని ఓ భవనాన్ని యోగా గార్డెన్ అని పేరు పెట్టారంటే యోగాకున్న ప్రాముఖ్యతను అర్థం చేసుకోవచ్చు.

● యోగాతోనే ఆరోగ్యం...

జీవనశైలిలో వచ్చిన మార్పులకు శారీరక రుగ్మతలు, మానసిక ఆందోళనలు, నిరాశ, నిస్పృహలు, కోపతాపాలు ఇలా ఎన్నో మనిషి జీవితంలో భాగమయ్యాయి. ఫలితంగా నిత్యం అశాంతి, అసంతృప్తి, వీటినుంచి బయట పడడానికి రకరకాల మార్గాల్లో ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ ప్రయత్నంగా వీటిలో నుంచి బయటపడే మార్గం తెలిస్తే..? అలాంటి అవకాశం ఏదైనా ఉందంటే అది ఖచ్చితంగా యోగా నే...అందుకే ప్రపంచ దేశాల చూపు ఇప్పుడు యోగాపై మళ్లింది. నిత్యం యోగా సాధన చేస్తే రక్త ప్రసరణ సక్రమంగా జరిగి మానసిక ప్రశాంతత చేకూరుతుంది..జ్ఞానశక్తి వృద్ధి చెందుతుంది. చెడు అలవాట్లకు దూరంగా ఉంచుతుంది. ఒత్తిడి నివారణకు యోగా మంచి మార్గం..మనస్సును ప్రశాంతంగా ఉంచుతుది. ఏకాగ్రతను పెంపొందిస్తుంది. ఆత్మస్థైర్యాన్ని పెరుగుతుంది. ఏదైనా సాధిస్తామన్న నమ్మకం కలుగుతుంది.

● ప్రధాని విశేష కృషి




కావలి : పాతూరు మున్సిపల్ పాఠశాలలో యోగా శిక్షణ పొందుతున్న ఎన్‌సీసీ విద్యార్థులు

భారత్‌లో పుట్టిన యోగాను విశ్వవ్యాప్తం చేసేందుకు ప్రధాని మోదీ ఎంతో కృషి చేశారు. 2014 సెప్టెంబరులో అమెరికా పర్యటనకు వెళ్లిన మోదీ ఐక్యరాజ్య సమితిలో యోగాడే గురించి ప్రతిపాదించారు. సరిగ్గా మూడునెలల తర్వాత యోగాడేను ప్రకటన చేస్తూ ఐక్యరాజ్య సమితి తీర్మానం చేసింది. 193 సభ్యదేశాలున్న ఐక్యరాజ్యసమితిలో మోదీ ప్రతిపాదనకు 177 దేశాలు మద్దతు పలికాయి. ప్రతి ఏటా జూన్ 21వతేదీన ప్రపంచ యోగాడేను పాటించేందుకు 177 దేశాలు అంగీకరించాయి. యోగా ఆరోగ్యకరమైన జీవనశైలిని మనిషికి పరిచయం చేస్తుంది. ప్రకృతి సహజ సూత్రాన్ని గౌరవించడం నేర్పుతుంది. శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదపడే ఈ ప్రక్రియ విశిష్టత, విలువను ఐక్యరాజ్యసమితి గుర్తించడం దేశానికే గర్వకారణం.

● ప్రధాన ఆసనాలు

పతంజలి మార్గదర్శకాల్లో ముఖ్యంగా ఐదు ఆసనాల గురించి చెప్పారు. హఠయోగా, విన్యాసయోగా, అష్టాంగ యోగా, అయ్యంగార్ యోగా, విక్రమ్ యోగా లాంటివి ఉన్నాయి. వీటితోపాటు పవర్ యోగా, ఆనందయోగా, ఫేస్‌యోగా అంటూ రకరకాల యోగాలు పుట్టుకొచ్చాయి. అత్యంత కష్టతరమైనది హఠయోగా. 15వ శతాబ్దంలో అందుబాటులోకి వచ్చిన హఠయోగా అంటే ప్రాణాయామం. శ్వాసమీద అదుపు సాధించడం. అలాగే ధ్యానం చేయడం. విన్యాసయోగా కూడా ప్రాణాయామం లాంటిదే. సూర్యనమస్కారాలు చేస్తూ 12 ఆసనాలు వేయాల్సి ఉంటుంది. అష్టాంగ యోగా అంటే 8 అంగాలను బ్యాలెన్స్ చేసేది. దీనిద్వారా ఊపిరి తిత్తులు, కాలేయం, గుండెలాంటి అవయవాలు పాడవకుండా ఉంటాయి. అయ్యంగార్ యోగా కూడా అలాంటిదే. విక్రమ్ యోగాలో 26 కఠిన ఆసనాలుంటాయి. 8 అంగాలను స్ట్రెస్ చేస్తూ చేయాల్సి ఉంటుంది. గాయాల నుంచి త్వరగా కోలుకునేందుకు ఈ యోగా ఎంతో ఉపయోగపడుతుంది. ఇటీవల కాలంలో పవర్‌యోగా, ఫేస్‌యోగాలు కూడా పాపులర్ అయ్యాయి.


నిత్యయోగాతోనే ఆరోగ్యం



అన్ని వ్యాయామాల కంటే యోగా సాధన ఎంతో విశిష్టమైనది. మనసు బుద్ధిని, అహంకారాన్ని జయించి అంతశ్శాంతిని కలిగిస్తుంది. యోగాలో యమము, నియమము, ఆసన, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధ్యానము, ధారణ, సమాధి అనే ఎనిమిది సాధనాలు ఉన్నాయి. ఒక్కో సాధనంలో ఒక్కో విశేషం దాగుంది. నిత్యం వీటిని సాధన చేస్తే జీవనశైలిని క్రమబద్ధీకరిస్తుంది. యోగాతో శ్వాస పెరిగి రక్త ప్రసరణ సక్రమంగా జరుగుతుంది. అంతర్గత అవయవాలు ఉత్తేజంగా తయారై మానసికంగా పరిపూర్ణత కలుగుతుంది.

- ముప్పిరాల నరసింహశాస్త్రి, యోగా గురువు

శ్వాస ఒక దివ్యఔషధం



అన్ని వయసుల వారికీ యోగా సాధన శ్రేష్ఠమైనది. యోగా సాధన వల్ల శారీరక, మానసిక, బుద్ధి, ఆధ్యాత్మిక బలాలు చేకూరుతాయి. ప్రజలంతా యోగా ప్రాముఖ్యాన్ని గుర్తించి నిత్యం సాధన చేయాలి. శ్వాస బాగా తీసుకుంటే ఆక్సిజన్ అధికమొత్తంలో కణాలకు అంది శరీరంలోని అన్ని భాగాలు ఆరోగ్యంగా ఉంటాయి. కరోనా లాంటి మహమ్మారిని జయించేందుకు కూడా యోగా ఎంతో ఉపకరించింది. నిత్యం ఇంటిలో యోగా సాధన చేయడంతోపాటు ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ ఇంటి వద్దనుంచే టీవీల్లో చూస్తూ యోగాసనాలు చేయాలి.

- ప్రసన్నకుమార్, యోగా మాస్టర్



సింహ వాహనంపై ఊరేగుతున్న అమ్మవారు

సింహ వాహనంపై చాముండేశ్వరిదేవి

ఇందుకూరుపేట, జూన్ 20: మండలంలోని గంగపట్నంలోని చాముండేశ్వరి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సింహ వాహనంపై అమ్మవారు పురవీధుల్లో విహరించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి బండి శాంతయ్య, అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



సెంచరీకి చేరిన టమోటా

అనంతసాగరం : టమోట ధరకు రెక్కలు రావడంతో సామాన్యులకు చుక్కలు కనిపిస్తున్నాయి. మొన్నటి వరకు కేజీ రూ.70 పలకగా నేడు రూ.90 నుంచి 100లకు చేరింది. వారం రోజుల వ్యవధిలో టామోటా బాక్సు ధరలో భారీగా మార్పు వచ్చినట్లు వ్యాపారులు తెలిపారు. 24 కేజీల బాక్సు రూ.1500 నుంచి 1900లకు చేరింది. ఎండ తీవ్రత అధికంగా ఉండటం, డిమాండుకు తగ్గట్టు ఉత్పత్తి లేకపోవడంతోనే ధర పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. కాగా, అమాంతం పెరుగుతున్న టమోటా ధరను చూసి సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు.

మాలకొండలో నేడు హుండీల లెక్కింపు

వలేటివారిపాలెం : మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మండపంలో శుక్రవారం 12 శనివారాలకు సంబంధించి 38 హుండీలను లెక్కించనున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కే.బీ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

స్టేషనరీ పంపిణీ

కందుకూరు : మండలంలోని కొండముడుసుపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అవసరమైన రాత పుస్తకాలు, స్టేషనరీని గ్రామానికి చెందిన దాత పి. మహేష్ గురువారం అందించారు.

కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

సక్షం సంస్థాపన దినోత్సవం

కావలి : అఖిలభారత దివ్యాంగుల సంస్థ (సక్షం) వ్యవస్థాపక దినోత్సవాన్ని గురువారం పట్టణంలోని ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సక్షం డివిజన్ కన్వీనర్ ఎం. వేణుగోపాలరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచి పెట్టారు. అనంతరం దివ్యాంగులకు ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు ఆర్డీసీ డీఎం రాపూరు శ్రీనివాసులు దంపతుల చేతుల మీదుగా బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవరెడ్డి, తిరుపతిస్వామి, సీహెచ్ భాస్కర్, మరియమ్మ పాల్గొన్నారు.

















కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి





అన్నప్రసాద వితరణ భవనానికి విరాళం

కందుకూరు, జూన్ 20: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయం వద్ద నిర్మిస్తున్న అన్నప్రసాద వితరణ భవనానికి గురువారం పలుకూరు గ్రామానికి చెందిన కొండూరి సురేష్‌బాబు, శిరీష దంపతులు రూ. 1,05,116లు విరాళంగా అంద జేశారు.ఆలయ కమిటీ సభ్యులు కేఎస్ వెంకటేశ్వర్లు, ఇస్కాల వెంక ట నరసింహం, నలబోతుల మురళి, మాదాల వెంకటేశ్వర్లు, కాటా చెంచురామయ్య, దాసరి శ్రీనివాసులు, ఉన్నం వీరాస్వామిలకు వా రు ఈ మొత్తాన్ని అందచేశారు. కార్యక్రమంలో సురేష్‌బాబు తల్లిదండ్రులు కొండూరి వెంకటసుబ్బారెడ్డి, తిరుమల దంపతులు, పూజారెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొని అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



దాతలను సత్కరిస్తున్న అయ్యప్పసేవా సమితి సభ్యులు

నేటి నుంచి రాములోరి తిరునాళ్ల

కావలి రూరల్, జూన్20: పట్టణంలోని కొనదిన్నె గిరిజన కాలనీలో గురువారం నుంచి 3 రోజులపాటు రాములవారి తిరునాళ్ల నిర్వహించనున్నట్లు ఆల య కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం స్వామివారికి ప్రత్యేక పూజల అనంతరం భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనం తరం కోలాటం నిర్వహించారు. శుక్రవారం రాత్రికి తిరుపతమ్మ కథ, శనివారం స్వామివారి కల్యాణం, ఆదివారం స్వామివారి ఊరేగింపు, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు.

పాఠ్యపుస్తకాల ఇండెంట్లు ఇవ్వాలి

కందుకూరు, జూన్ 20: కందుకూరు డివిజన్ పరిధిలోని అన్ని ప్రైవేటు పాఠశాలల వారు పాఠ్యపుస్త కాల ఇండెంట్లు తప్పనిసరిగా ఇవ్వాలని ఉప విద్యాశా ఖాధికారి (డీవైఈవో) ఎంవీవీ ప్రసాదరావు కోరారు. గురువారం ఆయన ఎంఈవో సుబ్బారెడ్డితో విద్యార్థుల సంఖ్యలో ఐదుశాతం తక్షణం ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా అడ్వాన్స్ చెల్లించాలన్నారు. పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ ఉన్న త పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేసి రికార్డులను పరి శీలించారు. తరగతుల వారీగా ఫీజుల పట్టికను కార్యా లయం ముందు ప్రదర్శించాలని స్పష్టంచేశారు. బడిఈ డు గల పిల్లలు ఎక్కడైనా పనిచేస్తుంటే సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.

రోడ్లు, కాలువలు లేక అవస్థలు

కావలి టౌన్, జూన్ 20 : కావలి పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్లు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా పట్టణం చుట్టుపక్కల ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటుచేసిన లేఔట్లలో కొత్తగా భవన నిర్మాణాలు జరిగి ప్రజలు నివసిస్తున్నప్పటికీ ఇప్పటికీ సీసీ రోడ్ల నిర్మాణం జరగలేదు. మట్టిరోడ్లతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు పడితే కాలు కిందపెట్టలేని పరిస్థితి. కొన్ని ప్రాంతాల్లో వీధిలోని నివాసితులందరూ కలిసి తలా కొంత నగదు పోగుచేసుకుని పగలగొట్టిన పాత కట్టడాల రబ్బీస్‌ను వీధుల్లో వేసుకుని నెట్టుకొస్తున్నారు. సీసీరోడ్లతో పాటు కాలువలు లేకపోవడంతో నివాసాల మధ్యనే మురుగు నీరు పారుతూ దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు అంటున్నారు. అధికారులు స్పందించి వెంటనే సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం చేపట్టాలని వారు కోరుతున్నారు.





మాగుంట లేఅవుట్‌లో డస్ట్‌తో వేసుకున్న రోడ్లు, రోడ్డుపై పారుతున్న మురుగు

పలు మండలాల్లో రెవెన్యూ దినోత్సవం

కావలి, జూన్20: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రెవె న్యూ దినోత్సవాన్ని నిర్వహించారు. కావలి తహసీల్దార్ కే. నగేష్ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తహసీల్దార్ శ్రీనివాసులును సత్కరిం చారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

గుడ్లూరు : రెవెన్యూ డే సందర్భంగా రైతులకు నిత్యం తలెత్తే సమస్య లపై అవగాహన కల్పించాలని, జిల్లా ఉన్నతాధికారులు తెలపగా, గుడ్లూరు లో తూతూ మంత్రంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా వివిధ పనులపై కార్యాలయానికి వచ్చినవారిని కొద్దిసేపు కూర్చోబెట్టి కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. వెంకటరమణ, ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాడు : ప్రతిఏటా జూన్ 20న రెవెన్యూ డేగా నిర్వహించనున్న ట్లు తహసీల్దార్ చంద్రారెడ్డి చెప్పారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో రెవెన్యూ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీవిరమణ చేసిన భీమవరం వీఆర్వో నరసరాజును శాలువాతో సత్కరించారు.







షిరిడీ సాయిబాబాకు ప్రత్యేక పూజలు

సంగం, జూన్ 20: వెంగారెడ్డిపాళెం షిరిడీ సాయిబాబా ఆలయ ఐదో వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్‌దీపాలతో అలంకరించారు. అనంతర వేద పండితుల మంత్రశ్చరణల నడుమ క్షీర, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. పూలతో విశేషాలంకరణ చేసి హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ శిఖర కలశానికి జలాలతో అభిషేకాలు చేశారు. సర్పంచ్, ఆలయ నిర్మాణ దాత ఆనం ప్రసాద్‌రెడ్డి కుటుంబసభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.

మాతాపరమేశ్వరికి పులివాహన సేవ

స్థానిక తూర్పు దళితవాడలో వెలసిన మాతా పరమేశ్వరి గురువారం తెల్లవారుజామున పులి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామోత్సవానికి భక్తులు కర్పూర హారతులతో స్వాగతం పలికి మొక్కులు తీర్చుకున్నారు.

ముగిసిన అడవి పేరంటాలమ్మ ఉత్సవాలు



ఉదయగిరి: పోటీల్లో బండలాగుతున్న ఎడ్లు

ఉదయగిరి, జూన్ 20: గన్నేపల్లి పంచాయతీలో వెలసిన అడవిపేరంటాలమ్మ ఉత్సవాలు గురువారం బండ్లు పొంగళ్ల కార్యక్రమంతో ముగిశాయి. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలను భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద అమ్మవారి చీరలను వేలం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద పండరీ భజన, కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పంచాయతీ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు ఉత్సవాల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

ఎద్దుల బండలాగుడు పోటీలు

ఆలయం వద్ద ఎద్దులు బండలాగుడు పోటీలు నిర్వహించగా మూడు జతల ఎద్దులు పాల్గొన్నాయి. కడప జిల్లా మైదుకూరు మండలం పోతిరెడ్డిపల్లికి చెందిన మూల సూరారెడ్డి ఎద్దులు ప్రథమస్థానం బద్వేల్ మండలం కుమ్మరికొట్టాలు గ్రామానికి చెందిన వినుకొండ రఫీకు చెందిన ఎద్దులు ద్వితీయస్థానంలో నిలిచాయి. కడప జిల్లా చెన్నూరు మండలం గోగులపల్లికి చెందిన కోనపురెడ్డి సతీష్‌రెడ్డి ఎద్దులు తృతీయసానంలో నిలిచాయి.

శ్రీనివాసుడి కల్యాణం

ఉదయగిరి రూరల్, జూన్ 20: స్థానిక బీసీ కాలనీ సమీపంలోని సంతానలక్ష్మి ఉత్సవాల్లో భాగంగా గురువారం భక్తులు భూ దేవి, శ్రీదేవి సమేత శ్రీనివాసుని కల్యాణంను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి విగ్రహాలకు విశేష పూజలు, అభిషేకాలు చేసి అలంకరణ చేపట్టారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కాయకర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



షిరిడీ సాయిబాబాకు అభిషేకం చేస్తున్న అర్చకులు



పులివాహనంపై ఊరేగుతున్న మాతాపరమేశ్వరి



ఉదయగిరి: కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మంత్రిని కలిసిన చెంచలబాబు



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న చెంచలబాబు

ఉదయగిరి రూరల్, జూన్ 20: రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి పార్థసారథిని విజయవాడలోని ఆయన నివాసంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, జెడ్పీ మాజీ చైర్మన్ పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పేదలందరికీ పక్కాగృహాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయనకు విజ్ఞప్తి చేసినట్లు చెంచలబాబు తెలిపారు.

బీసీజీ టీకాపై అవగాహన

ఉదయగిరి రూరల్, జూన్ 20: స్థానిక బీసీ కాలనీలోని గండిపాళెం ప్రాథమిక వైద్యశాల ఆరోగ్య బోధకుడు వెంకటసుబ్బయ్య బీసీజీ టీకాపై అవగాహన కల్పించారు. గురువారం కాలనీలో జరుగుతున్న టీకా కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఏడాదిలోపు పిల్లలకు ఈ టీకా వేస్తే క్షయ వ్యాధి నివారించబడుతుందన్నారు. అలాగే పెద్దలకు కూడా బీసీజీ టీకా ఇవ్వడం వల్ల ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చన్నారు. టీకా వేయించు కోవడం వల్ల ఎలాంటి దుష్ప్రరిణామాలు ఉండవన్నారు. కార్యక్రమంలో టీబీ యూనిట్ సూపర్‌వైజర్లు బొగ్గం వెంకటేశ్వర్లు, మురళి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

త్వరితగతిన పనులు పూర్తి చేయండి

ఉదయగిరి రూరల్, జూన్ 20: పాఠశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఈవో-2 తోట శ్రీనివాసులు సూచించారు. గురువారం కుర్రపల్లి ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుభాషిణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

సంగం, జూన్ 20: అంగన్‌వాడీ కేంద్రంలో చదువుతూ 5ఏళ్లు దాటిన చిన్నారులను ప్రాథమిక పాఠశాలకు ప్రమోట్ చేసే కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ కొత్తగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగా గురువారం జండాదిబ్బలో అంగన్‌వాడీ కేంద్రంలో 5ఏళ్లు పైబడిన చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పేరుతో తలకు రివార్డులు తొడిగి సత్కరించారు. కార్యక్రమంలో ఐసీడీయస్ సీడీపీవో సునీలత, సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మీలావణ్య, లీలమ్మ, చెంచమ్మ చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డిప్లమో కోర్సులో ప్రవేశానికి గడుపు పెంపు

అనంతసాగరం, జూన్ 20: పదో తరగతి, తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు 2024-25 విద్యా సంవత్సరంలో ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు డిప్లొమో కోర్సులో ప్రవేశానికి ఈనెల 30వరకు గడుపు పెంచినట్లు సోమశిల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కే.పల్లంరాజు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 20వరకు ఉన్న గడువును మరో పదిరోజులు పెంచినట్లు గుర్తు చేశారు. కోర్సులో చేరు విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నీటి వృథాను అరికడదాం..!



అనంతసాగరం, జూన్ 20: సేవ్ వాటర్ పేరుతో స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం ర్యాలీ చేపట్టారు. నీటిని వృథా చేయరాదని ప్రజలకు సూచనలిచ్చారు. తొలుత సేవ్ వాటర్ కార్యక్రమంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో-2 ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుంచి చెన్నకేశవుడి ఉత్సవాలు

వరికుంటపాడు, జూన్ 20: గువ్వాడిలో శుక్రవారం నుంచి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు గురువారం నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. తొలిరోజు సీతారామ కల్యాణం, గ్రామోత్సవం, 22న వసంతోత్సవం, పారువేటతో పాటు లక్ష్మీచెన్నకేశవ స్వామి కొలువుల ఉత్సవం నిర్వహిస్తామని పేర్కొన్నారు. అదేరోజు రాత్రి నిండుపూజ, గ్రామోత్సవం, 23న పోతురాజుస్వామి భోణం, చాపకుల్లా బంతి, దీవెన బండారు నిర్వహిస్తామని చెప్పారు.

ఆర్‌అండ్‌బీ అతిథిగృహం మరమ్మతులు చేపట్టండి: కలెక్టర్



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

ఆత్మకూరు, జూన్ 20: పట్టణంలోని రహదారులు, భవనాలశాఖకు సంబంధించిన ఆర్‌అండ్‌బీ అతి థిగృహానికి మరమ్మతులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకరావాలని కలెక్టర్ హరినారాయణన్ అధికారులకు ఆదేశించారు. గురువారం ఆయన స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహాన్ని పరిశీలించి మాట్లాడారు. ప్రహరీ, గదులకు సీలింగ్, పెయింటింగ్ పనులను సత్వరమే చేపట్టాలన్నారు. భవనం ఆవరణలోని చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అంత కుముందు ఆయన ఆర్డీవో కార్యాలయాన్ని పరిశీలించారు. ఆర్డీవో చాంబర్, సిబ్బంది విధులు నిర్వహిస్తున్న గదులను పరిశీలించి పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో ఆర్డీవో కె.మధులత, ఆర్‌అండ్‌బీ ఈఈ మురళీకృష్ణ, డీఈ మదన్‌కుమార్, ఏఈ అనిల్ పాల్గొన్నారు.

'నేడు బడికి పోతా' కార్యక్రమంపై అవగాహన

సంగం, జూన్ 20: స్థానిక మండల కార్యాలయంలో గురువారం మండలస్థాయి కమిటీ సభ్యులకు నేడు బడికి పోతా కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఎంపీడీవో శేషగిరిరావు మాట్లాడారు. పంచాయతీల్లో గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకుని వచ్చే నెల 12వ తేదీ లోపు బడిబయట పిల్లలను.. బడిఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. అందులో భాగంగా ఎన్యూమరేటర్లుగా నియమించబడిన గ్రామ వలంటీర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా బడిబయట పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించేలా ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు జానికీరామ్, మల్లయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఐసీడీఎస్ సిబ్బంది, ఏఎస్‌ఓ పాల్గొన్నారు.

మర్రిపాడు: మండల కేంద్రంలోని హైస్కూల్ విద్యార్థులతో నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా గురువారం ర్యాలీ నిర్వహించారు. పిల్లలు ఉండాల్సింది పనిలో కాదు.. బడిలో .. పిల్లలు బడికి -పెద్దలు పనికి అంటూ నినాదాలు చేస్తూ హైస్కూల్ నుండి మర్రిపాడు బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మనోహర్‌రాజు, తహశీల్దార్ సీతారత్నం, ఎంఈవో ధనలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

ఏఎస్ పేట, జూన్ 20: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య నందిస్తున్నట్లు ఉపాధ్యాయులు అంజాద్, మల్లికార్జునరావు తెలిపారు. గురువారం వారు ఏఎస్ పేట, చిన్నహబీపురం గ్రామాల్లో పర్యటించి విద్యార్థుల ఇంటికి వెళ్లి ప్రభుత్వ బడుల గురించి అవగాహన కల్పించారు. పథకాల గురించి తల్లిదండ్రులకు వివరించారు.

పెరమనలో డయేరియాపై అవగాహన

సంగం, జూన్ 20: పెరమనలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో గురువారం డయేరియాపై ప్రజలకు అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉన్న తొట్టెలు, డబ్బాలు, ప్లాస్టిక్ కవర్లు, టైర్లలో డయేరియాను వ్యాపింపజేసే దోమలు ఎలా వృద్ధి చెంది ఉంటాయే క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి పరిశీలించారు. నీటి నిల్వ ఉన్నవాటిని తొలగించారు. వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్య పరిరక్షణకు కృషి

వరికుంటపాడు, జూన్ 20: ప్రాథమిక విద్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా కృషి చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీ.మాల్యాద్రి అన్నారు. గురువారం మండలశాఖ ఆధ్వర్యంలో విరువూరు, నార్తకొండాయపాళెం, పెద్దిరెడ్డిపల్లి, తోటల చెరువు పల్లి, కొత్తపల్లి, ఇస్కపల్లి, కాంచెరువు, గువ్వాడి, తూర్పుబోయమడగలలోని పాఠశాలల్లో సంఘం సభ్యత్వ నమోదును చేపట్టారు. ఉపాధ్యాయ సమస్యలపై తొలినుంచి పోరాటాలు సాధించి ఎన్నో విజయాలు సాధించిన ఘనత తమ శాఖకే దక్కుతుందన్నారు. అనంతరం సభ్యత్వం పొందిన ఉపాధ్యాయులకు రశీదులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలకృష్ణ, జిలానీబాష, బాధ్యులు నాగేశ్వరరావు ఉన్నారు.

అపస్ సభ్యత్వాలపై ప్రచారం

సంగం: అన్నారెడ్డిపాళెం, సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అపస్ ఉపా ధ్యాయ సంఘం నాయకులు సభ్యత్వంపై గురువారం ప్రచారం నిర్వహించారు. పలువు రు ఉపాధ్యాయులతో సభ్యత్వం చేయించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దశయ్య, మండలాధ్యక్షుడు శశిధర్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కమిటీ సభ్యులు మల్లికార్జునరావు, కేవీ ప్రసాద్, వెంకురెడ్డి, శివకుమార్, రమణయ్య పాల్గొన్నారు.

వైద్యశాలను తనిఖీ చేసిన టాస్క్‌ఫోర్స్ బృందం

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), జూన్ 20: నర్రవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం టాస్క్‌ఫోర్స్ జిల్లా బృందం ఆకస్మికంగా తనిఖీ చేసింది. ఈ సందర్భంగా వైద్యశాలలోని మందుల గది, వార్డులను పరిశీలించి రికార్డులు తనిఖీ చేసి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. వారికి సలహాలు అందజేశారు. అలాగే నర్రవాడలో జరుగుతున్న వైద్యసేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించి గర్భవతులు, బాలింతలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో వైద్యులు మనోజ్ఞ, హరీష్, టాస్క్‌ఫోర్స్ బృంద సభ్యులు రమేష్, షైనీ, ఆరోగ్య పర్యవేక్షకులు రియాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యుత్ సరఫరా వేళల్లో మార్పు

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), జూన్ 20: నర్రవాడ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధి లో మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం నుంచి ఆదివారం వరకు వ్యవసాయ విద్యుత్ సరఫ రా వేళల్లో మార్పులు చేసినట్లు ట్రాన్స్‌కో ఏఈ వెంకటసుబ్బయ్య గురువారం ఓ ప్రకటన లో పేర్కొన్నారు. ఉదయం 4నుంచి 8గంటల వరకు, సాయంత్రం 6నుంచి 9గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని ఈ విషయాన్ని రైతులు గమనించా లని కోరారు.

మద్యం డోర్ డెలివరీ !

● క్వార్టర్‌కు రూ.50 నుంచి రూ.100 వసూలు ● విచ్చలవిడిగా అమ్మకాలు

ఉదయగిరి, జూన్ 20: మందుబాబుల సేవకు బెల్టుషాపుల నిర్వాహకులు సిద్ధంగా ఉన్నారు. దూరాన్ని బట్టి రూ.50 నుంచి రూ.100లు అదనంగా చెల్లిస్తే చాలు ఎప్పుడు కావాలంటే అప్పుడు ఎక్కడి కావాలంటే అక్కడికి ఏ సమయంలోనైనా మద్యం అందు తుంది. మద్యం దుకాణాల్లో నిబంధనల మేరకు విక్రయాలు జరగాలి. కానీ సరైన పర్యవేక్షణ లేకపోవడంతో మామూళ్లకు అలవాటుపడిన సిబ్బంది ఇష్టారీతిన మద్యం అమ్మకాలు చేస్తున్నారు. గ్రామాల్లో ఒకర్ని చూసి మరొకరు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలకు పోటీ పడుతున్నారు. ఉదయగిరి, సీతారామపురం, పెద్దిరెడ్డిపల్లి, దుత్తలూరు, వింజమూరు, కృష్ణాపురం, వరికుంటపాడు మద్యం దుకాణాల వద్ద మద్యంప్రియుల కన్నా బెల్టుషాపు లకు మద్యం తీసుకెళ్లే వారే అధికంగా ఉంటున్నారు. రోజుకు రూ1000 నుంచి రూ.1500లు సంపాదిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పలేటివారిపాలెం, జూన్ 20 : కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక ఉపాధి పథకం ఫీల్డ్‌అసిస్టెంట్, డీలర్ల పోస్టులకు పోటీ పెరిగింది. మండలంలో 28 డీలర్ పోస్టులు, 21 ఫీల్డ్‌అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయి. అయితే అన్ని గ్రామాల్లో తమకంటే తమకే పోస్టులు ఇప్పించాలని టీడీపీ కార్యకర్తలు పోటీపోటీగా లాబీయంగ్ చేస్తున్నారు. ఎవరికి ఇవ్వాలో తెలియక ద్వితీయశ్రేణి నాయకులు తలలు పట్టుకుంటున్నారు. గ్రామాల్లో ఒక్కో పోస్టుకు 10 నుంచి 15 మంది

అన్నా... ఆ పోస్టులు మాకే ఇవ్వాలి !

● గ్రామాల్లో ఆశావహుల లాబీయింగ్

పోటీ పడుతున్నారు. రేషన్ డీలర్ల నియామకానికి ఇదే స్థాయిలో పోటీ నెలకొంది. తమ ప్రభుత్వం వస్తే వలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తానని చంద్రబాబు చెప్పగా దీంతో ఆ పోస్టులకు కూడా డిమాండ్ ఏర్పడింది. ఈ పోస్టులకు పెద్ద మొత్తంలో నగదు కూడా ఇచ్చేందుకు ఆశావహులు పోటీ పడుతున్నారు.కాగా ఎన్నికలలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికే తగిన గుర్తింపు ఇచ్చి న్యాయం చేసేలా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముందుకు వెళ్తున్నట్లు తెలిసింది. గ్రామ నేతల సమష్టి నిర్ణయం మేరకే పోస్టులు భర్తీ చేస్తానని ఆయన అన్నట్లు సమాచారం.

'నేను బడికిపోతా'నంటూ ఊరూరా ర్యాలీ

కావలి రూరల్, జూన్20: కావలి మండలం మన్నంగిదిన్నె ఎంపీపీ పాఠశాల విద్యార్థులు గురువారం నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఎం ఎ. వెంకటరత్నం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త ఎం. రాజ్యలక్ష్మి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు : ఐదేళ్లు నిండిన ప్రతి చిన్నారి బడిలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో జ్యోతి అన్నారు.స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నేను బడికిపోతా కార్యక్రమంపై గురువారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు గ్రామాల్లో పర్యటించి బడికి పంపకుండా ఉండే పిల్లలను గుర్తించి వారిని బడికి పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు దుర్గేశ్వరరావు, ఎంఈవో -1 రవీంద్రనాథ్, ఈవోపీఆర్డీ పెంచల రవీంద తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం. రవీంద్రనాథ్ ఠాగూరు ఆధ్వర్యంలో గురువారం నేను బడికి పోతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విశ్వనాథరావుపేట, రామస్వామిపాలెం ప్రాంతాలో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ అనిల్‌కుమార్, సచివాలయ ఏఈ సునీల్‌కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ రాము తదితరులు పాల్గొన్నారు.



కావలి : నేను బడికి పోతానంటూ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



అల్లూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో జ్యోతి



బిట్రగుంట : ర్యాలీ నిర్వహిస్తున్న హెచ్‌ఎం రవీంద్రనాథ్ ఠాగూర్, విద్యార్థులు

పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి : ఇంటూరి

కందుకూరు, జూన్ 20: పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని రెండో పొగాకు వేలం కేంద్రంలో గురువారం ఆయన వేలంను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి కష్టనష్టాలనుతెలుసుకున్నారు. అనంతరం ఆర్‌ఎం లక్ష్మణరావు, వేలం కేంద్రం అధికారి రాజగోపాలరెడ్డి సమక్షంలో వ్యాపార ప్రతినిధులతో మాట్లాడి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు సానుకూలంగా స్పందించాలన్నారు. పలువురు రైతులు తమ సమస్యలను నాగేశ్వరరావు దృష్టికి తీసుకురాగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతామన్నారు. ఈ సందర్భంగా బోర్డు అధికారులు, రైతు ప్రతినిధులు, రైతులు నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు.

మంత్రులకు ఇంటూరి శుభాకాంక్షలు

పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా గురువారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సచివాలయంలో పలువురు మంత్రులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమశాఖామంత్రి ఎస్. సవిత, రవాణాశాఖామంత్రి ఎం. రాంప్రసాద్‌రెడ్డిలను వారివారి చాంబర్లలో కలిసి ఘనంగా సత్కరించారు.

ఇంటూరికి అభినందనల వెల్లువ

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు అభినందనలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. పలు శాఖల అధికారులు, వివిధ ప్రభుత్వశాఖల ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు గురువారం ఆయనను కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక టీఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది, విద్యాశాఖలో కందుకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పనిచేస్తున్న సీఆర్‌ఎంటీ(సీఆర్‌పీ)లు, ఫారెస్టు అధికారులు, చాకిచర్ల పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు ఎమ్మెల్యే నాగేశ్వరరావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



కందుకూరు-2లో పొగాకు వేలంను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. తదితరులు

యోగా శిక్షణ

కావలి, జూన్20: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక పాతూరు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ విద్యార్థులకు యోగా శిక్షణ ఇచ్చారు. పాఠశాల ఎన్‌సీసీ అధికారి షేక్ మస్తాన్‌వలీ ఆధ్వర్యంలో యోగా గురువు గోపాల్ విద్యార్థులకు యోగాపై శిక్షణ ఇచ్చారు. పాఠశాల హెచ్‌ఎం సుబ్బారావు తదితరులు మాట్లాడారు.

వైద్య ఖర్చులకు ఆర్థికసాయం

కందుకూరు, జూన్ 20: లివర్‌వ్యాధితో బాధపడుతున్న పట్టణంలోని పోతురాజుమిట్టకు చెందిన చిన్నారి షేక్ ఆర్మన్ వైద్యఖర్చుల కోసం మదిర బ్రహ్మరూప్ మిత్రబృందం గురువారం రూ. 60వేలు ఆర్థికసహాయాన్ని అందించారు. బ్రహ్మరూప్, నూర్ మొహమ్మద్, సయ్యద్ షాకీర్, శానంపూడి మహేష్, ఇమ్రాన్ వారి మిత్రులు కలిసి ఈ మొత్తాన్ని చిన్నారి తల్లిదండ్రులకు అందచేశారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

లింగసముద్రం, జూన్ 20 : మండలంలోని మొగిలిచెర్ల సమీపంలోని మన్నేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ముందుగా అందిన సమాచారం మేరకు బుధవారం అర్ధరాత్రి ఎస్సై ఎం బాజీబాబు, సిబ్బంది మన్నేరు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను గ్రామంలో పట్టుకున్నారు. అనంతరం ట్రాక్టర్‌ను, డ్రైవర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మత్తులో రోడ్డు ప్రమాదాలు

● ప్రాణాలు కోల్పోతున్న అమాయకులు

లింగసముద్రం, జూన్ 20 : ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడిగా మద్యం లభించడం, మద్యం సేవించి వాహనాలు నడుపుతుండడంతో రోడ్డు ప్రమాదాలు జరిగి అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని పలువురు వాపోతున్నారు. రోడ్డుపక్కన ఉండే బడ్డీకొట్లు, అంగళ్లు, హోటళ్లలో విచ్చలవిడిగా మద్యం లభ్యమవుతోంది. దీంతో కొంతమంది మద్యం తాగి వాహనాలు నడుపుతున్నారు. అందువల్ల అమాయకులైన కొందరు ప్రాణాలు కోల్పోతుండడమే గాక, మరికొందరు తీవ్ర గాయాలపాలవుతున్నారు. ఇటీవల రాత్రి పూటుగా మద్యం తాగిన ఓ వ్యక్తి షైటారుసైకిల్‌పై అతి వేగంగా వెళ్తూ మొగిలిచెర్లకు చెందిన ఇద్దరు యువకులు వస్తున్న మోటారు సైకిల్ ను ఢీకొట్టాడు. దీంతో ఆ ఇద్దరిలో ఓ యువకుడు అక్కడే చనిపోగా, మరో యువకుడు తీవ్రగాయాల పాలై చికిత్స పొందుతున్నాడు. గతంలో మొగిలిచెర్ల నుంచి స్కూటీపై వస్తున్న ఓ ఉద్యోగిని మద్యం తాగిన ఓ వ్యక్తి కారులో వేగంగా వెళ్తూ ఢీకొట్టాడు. అదృష్టవశాత్తు ఆమె గాయాలతో బయటపడింది.

తాగునీటి రక్షణపై అవగాహన అవసరం



సేవ్ వాటర్ అంటూ పలకలపై రాసుకుని ప్రదర్శిస్తున్న విద్యార్థులు

అల్లూరు, జూన్ 20 : తాగునీటి సంరక్షణపై మండలంలోని పాఠశాలల్లో గురువారం అవగాహన కల్పించారు. ఎంపీడీవో జ్యోతి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు తమ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారోత్సవానికి బయలుదేరిన కావ్య



ఎమ్మెల్యే కావ్యకు శుభాకాంక్షలు తెలియచేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

కావలి,జూన్20: ఎమ్మెల్యేగా గెలుపొందిన దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి శుక్రవారం అమరావతిలో ప్రమాణ స్వీకారం చేసేందుకు గురువారం సాయంత్రం కావలి ముసునూరులోని ఆయన నివాసం నుంచి బయలుదేరారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా 3వ వార్డుకు చెందిన టీడీపీ నాయకుడు ద్రోణాదుల వెంకట్రావును గురువారం ఉదయం ఎమ్మెల్యే కావ్య ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. కాలుకు శస్త్రచికిత్స చేయించుకుని ఇంటిలోనే విశ్రాంతి తీసుకుంటున్న వెంకట్రావు ఆరోగ్యపరిస్థితిని అడిగితెలుసుకున్నారు.

నిరుపయోగంగా పాలకేంద్రం భవనాలు !

లింగసముద్రం, జూన్ 20 : మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వం పశు పోషకుల నుంచి పాలు సేకరించి అమూల్ సంస్థకు పాలు సరఫరా చేసేందుకు నిర్మించిన బల్క్ మిల్క్ సెంటర్‌లు (పాల కేంద్రాలు) నిరుపయోగంగా ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో మండలంలోని 13 సచివాలయాల పరిధిలో ఒక్కో పాల కేంద్రానికి సుమారు రూ.18 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిలో మాలకొండరాయునిపాలెం, పెంట్రాల గ్రామాల్లో పాల కేంద్రాల నిర్మాణం పూర్తి కావడంతో 5 నెలల క్రితం ప్రారంభించారు. లింగసముద్రంలోని సచివాలయం 1, 2 పరిధిలో రెండు పాల కేంద్రాల నిర్మాణ పనులు పూర్తి కాగా మిగిలిన 9 సచివాలయాల పరిధిలో పాల కేంద్రాల నిర్మాణ పనులు వివిధ దశలలో ఉన్నాయి. పనులు పూర్తయిన కేంద్రాలను పశు సంవర్ధక అధికారులకు అప్పగించారు. అయితే ప్రస్తుత అవి నిరుపయోగంగా ఉన్నాయి. ఈ భవనాలను ప్రభుత్వం వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధికి నోచుకోని గ్రామీణ రహదారులు

● రైతులు, గ్రామీణుల అవస్థలు

కొండాపురం, జూన్ 20 : ఏళ్లు గడుస్తున్నా గ్రామీణ రహదారులు అభివృద్ధికి నోచుకోకపోవడంతో గ్రామస్థులు, రైతులు అవస్థలు పడుతున్నారు. మండలంలో 19 పంచాయతీలు, 52 మజరా గ్రామాలున్నాయి. ప్రతి గ్రామంలోనూ ఖరీఫ్, రబీ సీజన్‌లలో వివిధ రకాల పంటలను రైతులు పండిస్తున్నారు. రబీలో కంటే ఖరీఫ్‌లో అధికంగా పంటలను రైతులు సాగుచేస్తుంటారు. పొలాలకు వెళ్లే రహదారులు అధ్వాన్నంగా ఉండటం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని మేజరు పంచాయతీలైన కొమ్మి, సాయిపేట, తూర్పుఎర్రబల్లి గొట్టిగుండాల, గరిమెనపెంటలతోపాటు, గుడవళ్లూరు, చింతలదీవి, భీమవరప్పాడు, ఉప్పలూరు, నేకునాంపేట, శెట్టిపాలెం తదితర పంచాయతీలలో పొలాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. ఖరీఫ్‌లో వచ్చే వర్షాలకు చిత్తడిగా మారి నడచేందుకు కూడా వీలు లేకుండా ఉన్నాయి. గుంతలలో నీరు నిలబడి వర్షం తగ్గినప్పటికీ బురదమయంగా ఉంటున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం చెరువుల అభివృద్ధితోపాటు పొలాలకు వెళ్లే మార్గాలపై ఎలాంటి దృష్టి పెట్టలేదు. దీంతో రోడ్లన్నీ అడుగడుగునా గుంతలు పడిపోయాయి. కొద్దిపాటి వర్షం కురిసినా నీటితో నిండిపోతున్నాయి. పొలాలను దున్నేందుకు ఆదే రోడ్డుపై ట్రాక్టర్లు వెళ్తుండటంతో చిన్నపాటి గుంతలు పెద్దవిగా మారుతున్నాయి. గుంతలతోపాటు రోడ్డు కిరువైపులా కంపచెట్లు అల్లుకుపోయి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. అధికారులు స్పందించి గ్రామాలలోని రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



సాయిపేట- భీమవరప్పాడు గ్రామాల మధ్య పొలాలకు వెళ్లే రోడ్డు



చింతలదీవి గ్రామంలో పొలాలకు వెళ్లే రోడ్డు

ఆంధ్రజ్యోతి

శుక్రవారం 21, జూన్ 2024 ప్రకాశం 8 పేజీలు







జిల్లాలోని పశ్చిమప్రాంతానికి ప్రజలు పచ్చతోరణం కట్టారు. తమ ఆకాంక్షలను గౌరవించని జగన్ ప్రభుత్వాన్ని గట్టి దెబ్బతీశారు. ప్రజల అభీష్టానికి అనుగుణంగా హామీలిచ్చిన టీడీపీ కూటమికి విజయాన్నందించారు. 1983, 1985,1994 సార్వత్రిక ఎన్నికల విజయాలను గుర్తుచేస్తూ చిరస్మరణీయమైన తీర్పును మరోసారి ఇచ్చారు. అంతకన్నా అనునిత్యం ప్రజలతో మమేకమై వారికి అండగా నిలిచిన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి (కనిగిరి), కందుల నారాయణరెడ్డి (మార్కాపురం), ముత్తుముల అశోక్‌రెడ్డి (గిద్దలూరు)కు పట్టం కట్టారు. తద్వారా రెండోసారి శాసనసభకు ఎన్నికైన ఆ ముగ్గురు నేతలు నేడు శాసనససభ్యులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ప్రజలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు, వెలిగొండ ప్రాజెక్టుతోపాటు ఇచ్చిన ప్రధాన హామీల సాధన ద్వారా పశ్చిమప్రాంత అభివృద్ధికి కంకణబద్ధులు కావాలని కోరుకుంటున్నారు.






రోడ్డు ఊడుస్తూ నిరసన తెలుపుతున్న నారాయణరెడ్డి (ఫైల్)

ఉద్యమాలే ఊపిరిగా పోరాడి..

- ప్రజల హృదయాలను గెలుచుకొని...
- ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డి ప్రస్థానం

మార్కాపురం, జూన్ 20: మార్కాపురం నుంచి టీడీపీ తరపున రెండు దశాబ్దాలుగా నేతృత్వం వహిస్తున్న కందుల నారాయణరెడ్డి ఉద్యమాలే ఊపిరిగా ప్రజా జీవితం గడిపారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా, ప్రజల కోసం ఆయన ఎంచుకున్న పోరాట మార్గం మాత్రం విడువ లేదు. ప్రజల గొంతుకను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వినిపించారు. నిత్యం పాదయాత్రలు చేస్తూ మార్కాపురం నియోజకవర్గంలోని ప్రజలను ఆయా సమస్యపై చైతన్యపరుస్తూ ముందుకు సాగారు. పశ్చిమ ప్రకాశం ప్రజల గొంతుకగా మారి వెలిగొండ ప్రాజెక్ట్ రెండవ టన్నెల్‌ను సాధించారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు అంశంపై మొద్దునిద్ర పోతున్న ప్రభుత్వాన్ని తట్టి లేపేందుకు ఉద్యమబాటనే ఎంచుకున్నారు. దీని కోసం తన పార్టీ అధినాయకత్వం మద్దతు పొందాడు. చివరకు తమ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్పించారు. తద్వారా మార్కాపురం జిల్లా అంశం ముగిసిన అధ్యాయం కాకుండా ఇక్కడ ప్రజల ఆకాంక్షగా తాను గెలిచి పార్టీకి ప్రజల వాణిని బలంగా వినిపించారు.

పోరాటాలే ఆయుధంగా...

ప్రస్తుత ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రజాసమస్యలను పరిష్కరించడానికి నిర్ధేశించుకున్న ఏకైక మార్గం పోరాటమే. సమస్య స్థాయిని బట్టి పోరాట పందాను ఆయన ఎంచుకొని ముందుకు సాగారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాడడం ఆయన నైజం. 2004లో ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చిన కందుల నారాయణరెడ్డి టీడీపీ తరఫున పోటీ చేసి ఓటమి చెందాడు. ఓటమితో నిరాశ చెందలేదు. నిత్యం ప్రజల మధ్యన ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగాడు. నాడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు మార్కాపురం నియోజకవర్గంలో సుమారు 5 వేల రేషన్ కార్డులను తొలగించింది. దీనిపై అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా స్పందించకపోవడంతో తొలి ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. నాటి ఉద్యమానికి స్పందించిన అధికారులు తొలగించిన రేషన్ కార్డులను పునరద్ధరించారు. అదేవిధంగా గ్రామాలలో టీడీపీ కార్యకర్తలు, అభిమానులకు జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఉన్న జాబ్‌కార్డులను తొలగించారు. అనంతరం ఉద్యమాలతో వాటినీ పునరుద్ధరింపచేశారు.

నాడు వెలిగొండ రెండవ టన్నెల్ కోసం..

నాటి, నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టుకు 2004 ఎన్నికలలో ముఖ్యమంత్రి అయిన వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రాజెక్ట్ నమూనాను మార్చి టన్నెల్ వ్యాసాన్ని తగ్గించారు. దీనిపై నాడు ప్రతిపక్షంలో ఉన్న నేటి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సుదీర్ఘ పోరాటం చేశారు. పాత మార్కాపురం నియోజక వర్గంలోని మార్కాపురం, పెద్దారవీడు, త్రిపురాంతకం, ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల ప్రజలను చైతన్య పరుస్తూ, 14 రోజుల పాటు 360 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. దీంతో ఆయన పాదయాత్రకు అఖిలపక్ష నేతలు సంఘీభావం తెలిపారు. స్పందించిన నాటి ముఖ్యమంత్రి వైఎస్ వెలిగొండ ప్రాజెక్టు రెండో టన్నెల్‌ను మంజూరు చేశారు. ఆ టన్నెల్ ఇటీవలే తవ్వకం పనులు పూర్తి చేసుకొంది.

నేడు మార్కాపురం జిల్లా...

పశ్చిమ ప్రాంత దీర్ఘకాలిక ప్రయోజనాలే లక్ష్యంగా నిరంతరం ఆలోచించే ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం చేపట్టిన జిల్లా పునర్విభజనలో మార్కాపురం ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించారు. మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌తో ఉద్యమబాట పట్టారు. మార్కాపురంలోని కోర్టు కూడలిలో 56 రోజులపాటు అఖిలపక్ష నేతల మద్దతుతో రిలే నిరాహార దీక్ష చేశారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో ఆమరణ దీక్షకు పూనుకున్నారు. ఆయనకు మద్దతుగా టీడీపీ అధిష్టానం కదిలివచ్చింది. జిల్లాలోని ఎమ్మెల్యేలందరూ వచ్చి సంఘీభావం తెలిపారు. టీడీపీ అధికారంలోకి వస్తే మార్కాపురం జిల్లా ఆవశ్యకతను చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అన్నట్లుగానే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మార్కాపురం ప్రాంత ప్రజలకు తీపి కబురు చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తామని పశ్చిమ ప్రాంత పర్యటనలో ప్రకటించారు. ఇప్పుడు టీడీపీ అధికారంలోకి రావడంతో మార్కాపురం జిల్లా ఏర్పాటు అంశంపై కందుల నారాయణరెడ్డి తమ నాయకుడితో చర్చించి జిల్లా ఏర్పాటుకు కృషి చేసే యత్నంలో ఉన్నారు.



మార్కాపురం జిల్లా కోరుతూ కందుల చేపట్టిన దీక్ష ఫొటోలు







ఐదుసార్లు పోటీ, రెండు పర్యాయాలు విజయం

మార్కాపురం, జూన్ 20: మార్కాపురంలో పేరుగాంచిన పలకలపరిశ్రమలో వ్యాపారవేత్తగా ఉన్న ప్రస్తుత మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి 2004లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చాడు. తాను నమ్ముకున్న సిద్ధాంతాలకు అనుగుణంగా టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవిచూశాడు. తిరిగి 2009లో టీడీపీ తరపున పోటీ చేసి గెలుపొందాడు. అయితే 2014, 2019లో పోటీ చేసి వరసగా ఓటములు చవిచూశాడు. అయినప్పటికీ, ప్రజలతోనే ఉంటూ 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించాడు. ప్రజాప్రతినిధిగా ఆయన పదవిలో ఉన్నదానికంటే ప్రతిపక్షంలో ఉన్నకాలమే ఎక్కువ. కానీ ప్రజాసమస్యపై నిరంతరం పోరాడుతూనే ఉన్నారు. నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలే కుటుంబసభ్యులుగా భావించి వారి కష్టసుఖాల్లో తోడుంటున్నారు. శుభ, అశుభ కార్యక్రమాలు అన్నింటికీ నేనున్నానంటూ కార్యకర్తలకు అన్నీతానై నడిచాడు. నడుస్తున్నారు.

కనిగిరిలో ఉగ్ర మార్కు రాజకీయం

- అభివృద్ధి, ప్రజాసేవలో దిట్టగా గుర్తింపు

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

ఎందరో పోరాట యోధులు, మరెందరో పాలనాదక్షులకు నిలయమైన కనిగిరి రాజకీయ చరిత్రలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేక స్థానాన్ని పొందగలిగారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి రాజకీయాల వరకు ఆరితేరిన నాయకులకు పురిటిగడ్డగా కనిగిరి నిలిచింది. ఘనమైన రాజకీయ నేపథ్యం కూడా కనిగిరి సొంతం. అలాంటి కనిగిరి నియోజకవర్గ రాజకీయ చరిత్రలో ప్రత్యేకస్థానం పొందడంలో డాక్టర్ ఉగ్ర సఫలీకృతులయ్యారు. దర్శి చెంచయ్య, గుజ్జుల యల్లమందారెడ్డి లాంటి పోరాటయోధులు.. పులి వెంకటరెడ్డి, సూరా పాపిరెడ్డి, గురుస్వామిరెడ్డి లాంటి ఉద్దండులు.. ఆ తర్వాత తరంలో ఇరిగినేని తిరుపతినాయుడు, ముక్కు కాశిరెడ్డి లాంటి రాజకీయ యోధులకు ఆ ప్రాంతం నిలయం. అలాంటి ప్రాంతంలో ఈ తరంలో వచ్చిన ముగ్గురు, నలుగురు రాజకీయ నాయకుల్లో ప్రస్తుత శాసనసభ్యుడు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక స్థానం సంపాదించుకోగలిగారు. తద్వారా కనిగిరి రాజకీయ చరిత్ర పుటల్లో డాక్టర్ ఉగ్ర పేరు చేరిండనంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. రెండు దశాబ్దాల కాలంలో రాజకీయంగా చోటు చేసుకున్న అనేక పరిణామాలను తట్టుకొని నిలబడి నియోజకవర్గ ప్రజల మన్ననలు పొంది ఆయన రెండోసారి శాసనసభకు ఎన్నికయ్యారు. అందులో పార్టీలపరంగా తనకు లభించిన ప్రోత్సాహానికి తోడు వచ్చిన అవకాశం ద్వారా అభివృద్ధి, ప్రజాసేవా కార్యక్రమాల్లో ముందగుడు వేసి ప్రజలతో మిళితం కావడం నియోజకవర్గంలో ఆయన పాత్రను పెంచింది.

సొంత ప్రాంతంపై ఎనలేని మమకారం

వలసలకు నిలయమైన నియోజకవర్గంలో డాక్టర్ ఉగ్ర తండ్రి కూడా సొంత ఊరు వదిలి గుంటూరు చేరి స్థిరపడ్డారు. అక్కడ పెరిగి డాక్టర్ వృత్తిని చేపట్టిన డాక్టర్ ఉగ్ర సొంత ప్రాంతంపై మమకారాన్ని ఏ దశలోనూ వీడలేదు. జీవితంలో స్థిరపడిన వెంటనే కనిగిరి వైపు దృష్టి సారించారు. 2007 ప్రాంతంలో స్వగ్రామం నుంచే రాజకీయ అరంగేట్రం చేశారు. తొలుత తన తల్లిని సొంత మండలమైన హనుమంతునిపాడు జడ్పీటీసీ సభ్యురాలిగా గెలిపించుకున్నారు. ఆరంభం నుంచే ప్రజలతో మమేకమయ్యే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తన యుక్తితో పైస్థాయిలో ఉన్న ప్రముఖులు, నేతలతో సన్నిహిత సంబంధాలను మెరుగుపర్చుకున్నారు.

2009లో కనిగిరి ఎమ్మెల్యేగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు

2009లో అనూహ్యంగా కాంగ్రెస్ టికెట్ తెచ్చుకొని ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అంతటితో వెనుతిరగకుండా ముందుకు సాగారు. ఇటు అభివృద్ధి, అటు ప్రజా సంక్షేమం, సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేయడం ప్రారంభించారు. ఆయన ఎమ్మెల్యే అయినా తొలి ఏడాదిలోనే అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి మృతి చెందడం, కాంగ్రెస్‌లో ప్రభుత్వంలో కుదుపులు ఆరంభం కావటం, రాష్ట్ర విభజన జరగటం లాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. అన్ని ప్రతికూల పరిస్థితుల మధ్య కూడా పాలన, ప్రజా సంబంధాల పరంగా తన బాధ్యతను ఏమాత్రం విస్మరించ లేదు. ముఖ్యమంత్రిగా కిరణ్‌కుమారెడ్డి ఉన్న కాలాన్ని మరింత సద్వినియోగం చేసుకున్నారు. ఫలితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నియోజకవర్గంలో ఆగిపోయిన అభివృద్ధికి జీవం పోశారు. కేంద్రం ద్వారా నిమ్జ్ లాంటి అతి పెద్ద ఉపాధి పథకాన్ని సాధించడంలో కీలకపాత్ర పోషించారు. సాగు, తాగు, రవాణా రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ప్రధాన రహదారుల నిర్మాణాలు జరిగాయి. పాలేటిపల్లి రిజర్వాయర్ లాంటి అసంపూర్తి పనులు ముందుకు తీసుకొచ్చారు. సాగు నీటి పథకాలను రాబట్టగలిగారు. రైతులకు ఉపయోగపడే పొగాకు వేలం కేంద్రం, గొర్రెల పెంపకందారులకు ఉపయోగపడే గొర్రెలమండీ లాంటివి తీసుకురాగలిగారు. అననుకూల వాతావరణంలో సాగిన తన ఐదేళ్ల ఎమ్మెల్యే ఇలాంటి సాధన ద్వారా అభివృద్ధిలో అందెవేసిన చేయిగా గుర్తింపు పొందారు.

ఆటుపోట్లకు ఎదురొడ్డి..

రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దిగజారిపోయిన నేపథ్యంలో రాజకీయంగా ఆటుపోట్లకు గురయ్యారు. కొత్త రాష్ట్రంలో ఏర్పడిన తొలి టీడీపీ కాలంలో రాజకీయ ప్రోత్సాహం లేకపోయినా తనదైన ప్రజాసంబంధాలను కొనసాగించారు. ఆరంభంలోనే చేపట్టిన వైద్యసేవ, ప్రజాహిత కార్యక్రమాలను ముమ్మరం చేస్తూ ప్రజల్లో ఒకరిగా మెలిగారు. ప్రధాన రాజకీయ పార్టీల అండలేకపోయినా తన సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల నోళ్లలో నానారు. మరోవైపు రాష్ట్ర, జిల్లాస్థాయి ప్రముఖులు, అధికారులు, పార్టీలకతీతంగా నాయకులతో సన్నిహితంగా మెలిగారు. ఆయన ఏదైనా ప్రజాహిత కార్యక్రమాన్ని సూచించినా, అడిగినా పార్టీ రహితంగా చేదోడుగా ఆయా వర్గాల ప్రముఖులు నిలిచారు. ఇవన్నీ కలిసే 2019 ఎన్నికల కీలక దశలో ఆయన్ను టీడీపీ అక్కున చేర్చుకొని రంగంలో దింపింది. జగన్ ప్రభావంలో గత ఎన్నికల్లో ఓటమి చవిచూసినా ప్రజాపక్షానే ఉంటూ ముందుకు సాగారు.

నిలబెట్టిన నిబద్ధత

తనను నమ్మిన టీడీపీ, రాజకీయాలతీతంగా తనను గౌరవిస్తున్న కనిగిరి ప్రజల పట్ల నిబద్ధతతో డాక్టర్ ఉగ్ర ముందుకు సాగారు. తద్వారా అటు పార్టీలోనూ, ఇటు ప్రజల్లోనూ ప్రత్యేకతను కొనసాగించుకోగలిగారు. రాజకీయంగా టీడీపీలో ముఖ్యనేతల మన్ననలు పొందారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణలో అందెవేసిన చేయిగా ముందుకు సాగడం అందుకు కారణమైంది. కనిగిరిలోనే ఉంటూ ప్రత్యేకంగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి శ్రేణులకు అండగా నిలవడం గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ పార్టీలో ఆయన పట్టు పెంచింది. టీడీపీ ముఖ్య నాయకులైన చంద్రబాబునాయుడు, లోకేష్‌లు డాక్టర్ ఉగ్ర ప్రజా సంబంధాలు, పార్టీ కార్యక్రమాలను కొనియాడుతూ ప్రోత్సహించడం కూడా కలిసొచ్చింది. కనిగిరిలో టీడీపీ టికెట్ ఉగ్రను కాదని మరొకరు అడగలేని స్థాయిలో ఆయన పట్టు పెంచుకోవడం జగమెరిగిన సత్యం.



కనిగిరిలో అన్న క్యాంటీన్ వద్ద బారులు తీరిన ప్రజలు


అన్న క్యాంటీన్‌లో భోజనం వడ్డిస్తున్న డాక్టర్ ఉగ్ర, టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు (ఫైల్)

వైద్యసేవలు.. అన్న క్యాంటీన్ నిర్వహణ

డాక్టర్ ఉగ్ర ఆరంభంలో ప్రారంభించిన వైద్య సేవలను ఆపకుండా మరింతగా ముందుకు తీసుకెళ్లడం ప్రజల్లో ఆయన పట్ల విశ్వాసాన్ని పెంచాయి. నియోజకవర్గంలో రమారమి 50 వేల మందికి ప్రత్యక్షంగా వైద్య సేవలు అందించిన ఘనత ఆయన సొంతం. ఇక వృత్తిపరంగా గుంటూరులో నిర్వహిస్తున్న తన వైద్యశాల ద్వారా నియోజకవర్గంలో వైద్య చికిత్సలు అవసరమైన అనేక మందికి ఉపయోగపడగలిగారు. చేతిలో చిల్లిగవ్వ లేకపోయినా పోలోమని డాక్టర్ ఉగ్ర వైద్యశాలకు తరలివెళ్లి చికిత్సలు చేయించుకున్న వారి ఆత్మసంతృప్తి వెలకట్టలేనిది. మరోవైపు వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన అన్న క్యాంటీన్‌ను కనిగిరిలో పునఃప్రారంభించి అన్నదాతగా నిలిచారు. దేశంలో ఎక్కడెక్కడో ఉన్న నియోజకవర్గం వారిని ప్రోత్సహించి అన్న క్యాంటీన్ నిర్వహణకు వారి తోడ్పాటును తీసుకోగలిగారు. వీటితోపాటు నిరంతర ప్రజాసంబంధాలను కొనసాగించారు. నియోజకవర్గం నుంచి వలస వెళ్లిన ఓటర్లు రమారమి 50 వేల మంది ఉంటే వారితో అత్యధిక మందితో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధాలు ఏర్పాటు చేసుకొని ఒక కుటుంబ సభ్యుడిగా ముందుకు సాగారు. ఇవన్నీ కలిసొచ్చి ఈ ఎన్నికల్లో రమారమీ 14వేల ఆధిక్యతతో ఉగ్ర గెలుపొందడం కనిగిరి రాజకీయ చరిత్రలో గుర్తింపు పొందిన విజయంగా నిలిచింది. అభివృద్ధి పరంగా చేసింది చెప్పుకుంటూ, చేయబోయే లక్ష్యలను ప్రజలకు వివరిస్తూ పార్టీ రహితంగా ప్రజల ఆదరణ పొందడంలో సఫలీకృతులయ్యారు. మరోవైపు గత ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదురైన ప్రజలకు అండగా నిలవగలిగారు. ఆందోళనల రూపంలో గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను అడ్డుకునే ప్రయత్నాలు చేసిన ఉగ్ర.. ప్రభుత్వంలో, పాలనాపరమైన అధికారుల్లో తనకున్న వ్యక్తిగత సంబంధాలను వినియోగించి ఇబ్బందులు పడుతున్న అనేక కుటుంబాలకు అండగా నిలిచారు. ఇలా ఇటు అభివృద్ధి, అటు సంక్షేమం, మరోవైపు వ్యకిగత సేవా కార్యక్రమాలు.. అన్నింటికీ మించి విస్తృతమైన ప్రజా సంబంధాలు, నిర్ధిష్టమైన రాజకీయ లక్ష్యంతో అడుగులు వేసిన ఉగ్ర రెండోసారి విజయాన్ని సొంతం చేసుకున్నారు. ప్రస్తుత రాజకీయాల్లో ఇన్ని రకాల అంశాల్లో ముందుండటం కత్తిమీద సాము. తనదైన విలక్షణ రాజకీయ పోకడతో నిలవడం ద్వారా కనిగిరి నియోజకవర్గ రాజకీయ చరిత్ర పుటల్లో ప్రత్యేక స్థానాన్ని పొందగలిగారు. అయితే ఈ స్థాయిలో గుర్తింపు పొందిన డాక్టర్ ఉగ్ర మున్ముందు ఎదురయ్యే సవాళ్లు అధిగమించి తన స్థానాన్ని పదిలం చేసుకుంటారా? లేదా? అనేది చూడాల్సి ఉంది.





ముగ్గురు ఎమ్మెల్యేలపై గురుతర బాధ్యత

- మార్కాపురం జిల్లా సాధించేనా?
- ఇచ్చిన హామీల అమలు కోసం నిబద్ధతతో కృషి చేయాలి
- కార్యకర్తలకూ ప్రాధాన్యం ఇవ్వాలి



ఆంధ్రజ్యోతి, ఒంగోలు

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా టీడీపీ ఇచ్చిన హామీల అమలుకు కృషి చేయాల్సిన ప్రధాన బాధ్యత పశ్చిమప్రాంతంలో ఆపార్టీ నుంచి గెలుపొందిన ముగ్గురు ఎమ్మెల్యేలపై ఉంది. కనిగిరి నుంచి డాక్టర్ ఉగ్ర, మార్కాపురం నుంచి కందుల, గిద్దలూరు నుంచి ముత్తుముల గెలుపొందారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలుగా అటు అసెంబ్లీలోనూ, ఇటు ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులను కలిసే అవకాశం శాసనసభ్యులకు ఉంటుంది. తదనుగుణంగా స్థానికంగా ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలతోపాటు, యావత్ ప్రజలను ఆకర్షితులను చేసిన ప్రధాన హామీల అమలుకు వారు నిబద్ధతో కృషి చేయాల్సి ఉంది. ముఖ్యంగా వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టి మిగిలిన కొద్దిపాటి టన్నెల్, కాలువల పనులను పూర్తి చేయించాల్సిన అవసరం ఉంది. అందుకు అవసరమైన నిధులను రాబట్టేందుకు ముగ్గురూ అసెంబ్లీలో ప్రస్తావించడంతోపాటు అప్పటికప్పుడు ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులను కలుస్తూ ముందుకు సాగాలి. దీనికితోడు పశ్చిమప్రాంతంలో భూగర్భజలాల ఆధారంగా వ్యవసాయం చేసే రైతులకు లభించే సబ్సిడీ పథకాలు గత ఐదేళ్లుగా ఆగిపోయాయి. డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ పెంచడం అందులో ప్రధానం. నిత్యం రైతులు ఎదుర్కొనే వ్యవసాయ బోర్లకు విద్యుత్ కనెక్షన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యను పరిష్కరించాల్సి ఉంది. ఉమ్మడి జిల్లాకు చెందిన అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ విద్యుత్‌శాఖ మంత్రి కూడా అయినందున ఆ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది. గత టీడీపీ ప్రభుత్వంలో మంజూరైన తాగునీటి పథకాలన్నీ వైసీపీ పుణ్యమా అని మూలనపడ్డాయి. వాటిని పునఃప్రారంభించి పూర్తి చేయించాల్సి ఉంది. వలసల నివారణ, పేదలకు ఇళ్ల నిర్మాణాలు, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరిలో ఆగిపోయిన టిడ్కోల ఇళ్ల నిర్మాణాల పూర్తిపై దృష్టి సారించాల్సి ఉంది. వీటికితోడు సంక్షేమ పథకాలు అందక అవస్థలు పడుతున్న పేదలకు చేయూతనివ్వాలి. గతంలో పశ్చిమప్రాంత అభివృద్ధికి ఉపయోగపడే అనంతపురం హైవే, దొనకొండ ఇండస్ట్రియల్ కారిడార్ పనులను గత ప్రభుత్వం నిలిపివేసింది. వాటిపైనా దృష్టి సారించాల్సి ఉంది.

మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పడేనా?

ఇక మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా అంశంపై అధినేత చంద్రబాబు నుంచి ఎమ్మెల్యేలు కూడా ఊరూ, వాడా తిరిగి హామీలు ఇచ్చారు. మార్కాపురం, గిద్దలూరు, ఎర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాలను కలిపి ప్రత్యేక జిల్లా చేయాల న్నది ఆప్రాంత ప్రజల కోరిక. దానిపై పదేపదే హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి వీలైన త్వరంగా జిల్లాను రాబట్టడంలో ముగ్గురు ఎమ్మెల్యేల పాత్ర కీలకమవుతుంది. హామీ ఇచ్చినంత సులువుగా జిల్లా ఏర్పాటు సాధ్యం కాకపోవచ్చు. ఇక్కడ కదిలిస్తే ఇతర జిల్లాల్లో కూడా కొత్త డిమాండ్‌లు ఎదురయ్యే అవకాశం లేకపోలేదు. ఆ సమయంలో మార్కా పురం జిల్లా ఏర్పాటు విషయంలో జోక్యం చేసు కునే అవకాశం ఉంది. అందువలన ఆ ప్రాంతంలో ని అందరు నాయకులను కలుపుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

భూదందాలకు అడ్డుకట్ట వేయాలి

నియోజకవర్గాల్లో పేరుకుపోయిన సమస్యలు, వైసీపీ ప్రభుత్వంలో సాగిన అవినీతి వ్యవహారాలపై అనేక హామీలను టీడీపీ నేతలు గుప్పించారు. మార్కాపురం డివిజన్‌లో భూఆక్రమాల జోరు జగమెరిగిన సత్యం. ఆ బాగోతంలో అసలు నేరస్థులు తప్పుకొని చిరుద్యోగులే బలయ్యారు. ఇప్పటికీ ప్రైవేటు వ్యక్తులు తమ భూమి అన్యాక్రాంతమైందని అధికారుల చుట్టూ తిరుగుతున్న దాఖలాలు అనేకం ఉన్నాయి. కనిగిరి నియోజకవర్గంలోనూ భూదందాలపై అనేక ఆరోపణలున్నాయి. ప్రభుత్వ పోరంబోకు, అసైన్డ్ భూములను పలువురు రాజకీయ నాయకులే ఆన్‌లైన్ చేయించుకున్నారు. ఉపాధి హామీ పథకంలో సాగిన అవినీతి అంతాఇంత కాదు. అన్ని నియోజకవర్గాల్లోనూ ఈ బాగోతాలు భారీగా జరిగాయి. ఎర్రగొండపాలెం, త్రిపురాంతకం, సి.ఎస్.పురం, ముండ్లమూరు లాంటి మండలాల్లో భారీగా అవినీతి జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. వీటికితోడు గత వైసీపీ ప్రభుత్వంలో అధికార పార్టీ నేతల అండతో ప్రైవేటు వ్యక్తుల భూములు కూడా అన్యాక్రాంతమయ్యాయి. కనిగిరి, దర్శిల్లో ఆ విషయమై అనేక ఆరోపణలున్నాయి. మార్కాపురంలో వైసీపీ ముఖ్యనాయకులే భూ ఆక్రమణలకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. ఇంకోవైపు గత వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ శ్రేణులు అనేక ఇబ్బందులకు గురయ్యారు. పలు అక్రమ కేసులు వారిపై బనాయించబడ్డాయి. గిద్దలూరు నియోజకవర్గంలో టీడీపీలో చేరి చురుగ్గా పనిచేస్తున్న గిరిజన యువకుడిని హత్య చేసిన సంఘటన కళ్లముందే మెదిలాడుతోంది. ఆ ఘటనలో కుట్రదారులైన వైసీపీ నాయకులను తప్పించారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఎర్రగొండపాలెంలో భూవివాదాల విషయంలో ఆర్యవైశ్య సామాజికవర్గానికి చెందిన ఒక వ్యాపారి హత్య ఘటనలో పోలీసు, రెవెన్యూ అధికారులపై కూడా అనేక ఆరోపణలు వచ్చాయి. వైసీపీ నాయకుల ప్రోత్సాహంతోనే హత్య జరిగిందన్న విమర్శలున్నాయి. దర్శి నియోజకవర్గంలో ఎన్నికల్లో లబ్ధికోసం జడ్పీ నిధులను అడ్డగోలుగా కేటాయించి రాజకీయ లబ్ధి పొందారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. జిల్లా పరిషత్ నిబంధనలను ఏమాత్రం పాటించకుండా నియోజకవర్గంలోని నాయకులకు పనులు కేటాయించి బిల్లులు చేసినట్లు ఇటీవల బయటపడింది. ఇలాంటి అన్ని విషయాలపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా ఎమ్మెల్యేలు తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

కార్యకర్తలకు అండగా నిలిచేనా..?

ముఖ్యంగా టీడీపీ శ్రేణులు ప్రభుత్వ, శాసనసభ్యులపరంగా ప్రోత్సాహం లభించాలని కోరుకుంటున్నారు. ఐదేళ్లుగా కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా ఇటు పార్టీ, అటు ప్రభుత్వ పదవుల కేటాయింపు, పనుల విషయంలో వారికి పోత్సాహం లభించకపోతే ఆరు నెలలు తిరక్కుండానే అసంతృప్తి జ్వాలలు రగిలే అవకాశం ఉంది. ఇప్పటికిప్పుడు చేతిలో ఉన్న రేషన్ డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల మార్పులాంటి అంశాలతోపాటు అధికారులు, ఉద్యోగుల బదిలీల్లో కూడా తమ మాటకు గౌరవం, ప్రాధాన్యాన్ని కార్యకర్తలు కోరుకుంటున్నారు. రాజీనామా చేసిన వలంటీర్ల స్థానంలో తాము సూచించిన వారిని నియమించాలని కిందిస్థాయి నేతలు పట్టుబడుతున్నారు. ఇలాంటి విషయాల్లో కార్యకర్తలను విస్మరిస్తే ఇటు ఎమ్మెల్యేలు, అటు ఇన్‌చార్జిలు చేదుఅనుభవాలను ఎదుర్కోవాల్సి రావచ్చు.









పశ్చిమాన టీడీపీకి పూర్వవైభవం

- 1983,94 ఎన్నికల నాటి ఫలితాలు ఇచ్చిన జనం
- వెలిగొండ, మార్కాపురం జిల్లా ఏర్పాటుకు జేజేలు
- డాక్టర్ ఉగ్ర, కందుల, ముత్తుముల ప్రజాసంబంధాలకు సంపూర్ణ మద్దతు

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో తెలుగుదేశానికి పూర్వవైభవం వచ్చింది. ఆ పార్టీ ఆవిర్భావం తర్వాత ఇప్పటి వరకూ పదిసార్లు సార్వత్రిక ఎన్నికలు జరగ్గా ఈ పర్యాయం అనూహ్యమైన ప్రజా మద్దతు ఆ ప్రాంతంలో లభించింది. కాంగ్రెస్‌కు ఆ ప్రాంతం కంచుకోటగా ఉన్న కాలంలో కేవలం రెండు పర్యాయాలే టీడీపీ ఘనమైన విజయాలు సాధించింది. వైసీపీ ఆవిర్భావం అనంతరం ఆ పార్టీకి పెట్టనికోటగా మారింది. అయితే ఇటీవల ఎన్నికల్లో ఆ ప్రాంతంలో మూడో పర్యాయం తెలుగుదేశం పార్టీకి తిరిగి ప్రజలు జేజేలు పలికారు. ఫలితంగా 1983,1994 ఎన్నికల నాటి ప్రజామద్దతు ఈ ఎన్నికల్లో టీడీపీకి లభించింది. పూర్వ రోజుల్లో కాంగ్రెస్, గత ఐదేళ్లు వైసీపీ ఆప్రాంత ప్రజల ఆకాంక్షలను విస్మరించడం, టీడీపీ అభ్యర్థుల ప్రజాసంబంధాలు, వారి ఆకాంక్షలకు అనుగుణంగా టీడీపీ అధినేత ఇచ్చిన హామీల పరంపర వెరసి ఘన విజయానికి దోహదపడింది. మొత్తం ఐదు అసెంబ్లీ స్థానాల్లో మూడు చోట్ల టీడీపీ విజయం సాధించడమే కాక రెండు చోట్ల నువ్వానేనా అన్నస్థాయిలో టీడీపీ అభ్యర్థులు పోటీలో నిలిచారు. మొత్తంగా కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల్లో ప్రజలను అంటిపెట్టుకొని సుదీర్ఘకాలం నుంచి పనిచేస్తున్న ఉగ్ర నరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి విజయకేతనం ఎగురవేశారు. మూడేళ్లుగా ఆ ప్రాంతానికి చేరువైన ఎరిక్షన్‌బాబు, ఎన్నికలకు కొద్దిరోజుల ముందే రంగంలోకి వచ్చిన డాక్టర్ లక్ష్మి విజయానికి చేరువగా వచ్చి ఆగిపోయారు. ఈ నేపథ్యంలో ఆయా అంశాలను పరిశీలిస్తే ప్రజలు మంచి, చెడులను బేరీజు చేసుకొనే తీర్పునిస్తారన్న అంశం తేటతెల్లమైంది.

తొక్కింది. రాజకీయంగా ఒకే ఒక్క మంత్రి పదవి ఇచ్చినప్పటికీ కిందిస్థాయిలో ఆపార్టీ నాయకత్వాన్ని,

బలమైన ప్రజా సంబంధాలను కొనసాగించారు. గతంలో తాను చేసిన అభివృద్ధిని చూపిస్తూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను, నియోజకవర్గంలో ఆ పార్టీ నేతల అవినీతి వ్యవహారాలను ఎండగట్టారు. వ్యక్తిగత వైద్య సేవా కార్యక్రమాల ద్వారా నిరంతరం గ్రామాల్లో ప్రజల్లో మమేకమవటం ద్వారా ప్రజా సంబంధాలను మెరుగుపర్చుకున్నారు. మార్కాపురంలో కందుల నారాయణరెడ్డి 2009లో గెలుపొంది ఆ తర్వాత మరో రెండు సార్లు ఓడిపోయారు. ఈ పర్యాయం గెలుపొందారు. అయినా

(మిగతా 5వ పేజీలో)


విజయం అనంతరం కనిగిరిలో ఉగ్రను అభినందిస్తున్న నేతలు, కార్యకర్తలు (ఫైల్)

ఆవిర్భావంలో అదరగొట్టిన టీడీపీ

తెలుగుదేశం ఆవిర్భావం నాటికి జిల్లాలోని పశ్చిమప్రాంతమంతా కాంగ్రెస్ హవా కొనసాగుతోంది. 1983 ఎన్నిక నాటికి కనిగిరి, గిద్దలూరు, కంభం, మార్కాపురం, దర్శి నియోజకవర్గాలు ఉన్నాయి. అందులో కంభంలో మాత్రమే అప్పటికి తిరుగులేని నాయకుడిగా ఉన్న

శ్రేణులను జగన్ ప్రభుత్వం అణగదొక్కింది. వీటికితోడు ఆ ప్రాంతంలో పాలనలో చోటుచేసుకున్న అవినీతి వ్యవహారాలకు అడ్డుకట్ట వేయలేకపోయింది. ప్రజా సమస్యల పరిష్కారంలో వైసీపీ ఎమ్మెల్యేలకు ప్రభుత్వం నుంచి చేయూతే కరువైందంటే అతిశయోక్తి కాదు.

జనం తిరుగుబాటు


మార్కాపురంలో కందులపై పూల వర్షం (ఫైల్)

నాగార్జునరెడ్డి కాంగ్రెస్ పక్షాన గెలుపొందారు. మిగిలిన నాలుగు చోట్ల టీడీపీ జయకేతనం ఎగురవేసింది. ఎన్టీఆర్ ప్రభుత్వం పడిపోయి.. తిరిగి అధికారం చేపట్టిన నేపథ్యంలో 1985లో ఎన్నికలు జరిగాయి. అప్పుడు కంభం, కనిగిరి, దర్శి నియోజకవర్గాల్లో టీడీపీ గెలుపొందగా.. మార్కాపురంలో కాంగ్రెస్, గిద్దలూరులో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. 1989లో కాంగ్రెస్

ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంగా ఆప్రాంత ప్రజలు తిరుగుబాటును ప్రదర్శించారు. గత ఎన్నికల్లో 81వేల ఓట్ల ఆధిక్యతను ఇచ్చిన గిద్దలూరులో, 40 వేల మెజారిటీ వచ్చిన, కనిగిరిలో, 19 వేల ఓట్ల ఆధిక్యత వచ్చిన మార్కాపురంలో ఈసారి టీడీపీ మరుపురాని విజయాలను సాధించింది. దర్శి, ఎర్రగొండపాలెంలలో విజయతీరం వరకు వచ్చి టీడీపీ అభ్యర్థులు స్వల్ప


విజయం సాధించిన ముత్తుములను సన్మానిస్తున్న టీడీపీ నేతలు, కార్యకర్తలు (ఫైల్)

అనుకూల వాతావరణంలో ఐదు స్థానాలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. 1994లో తిరిగి ఎన్టీఆర్ పవనాలు వీచిన దశలో మార్కాపురం మినహా నాలుగు స్థానాల్లో టీడీపీ గెలుపొందింది. మార్కాపురంలో టీడీపీ పరోక్ష మద్దతుతో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. 1999 ఎన్నికల నాటికి మార్పు చేసుకొని మిశ్రమ ఫలితాలు లభించాయి. గిద్దలూరులో టీడీపీ గెలుపొందగా.. మిగిలిన కంభం, మార్కాపురం, కనిగిరి దర్శి స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. 2004 ఎన్నికల్లో టీడీపీ ఐదు స్థానాల్లో ఓటమి చవిచూసింది. 2009 ఎన్నికల నాటికి నియోజకవర్గాల పునర్విభజనలో కంభం నియోజకవర్గం కనుమరుగై ఎర్రగొండపాలెం తిరిగి ఆవిర్భవించింది. ఆ ఎన్నికల్లో మార్కాపురంలో మాత్రమే టీడీపీ గెలుపొందగా మిగిలిన చోట్ల ఓటమి చెందింది. గిద్దలూరులో అప్పుడే ఏర్పడిన ప్రజారాజ్యం విజయం సాధించింది. ఆంధ్ర రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ కనుమరుగై ప్రధాన పోటీ పార్టీలుగా టీడీపీ, వైసీపీలు నిలిచాయి. కొత్త రాష్ట్రంలో 2014లో జరిగిన తొలి ఎన్నికల్లో గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెం నియోజకవర్గాల్లో వైసీపీ, కనిగిరి, దర్శిలో టీడీపీ గెలుపొందాయి. టీడీపీ కైవసం చేసుకున్న రెండు స్థానాల్లోనూ స్వల్ప ఆధిక్యతలు లభించాయి మిగిలిన మూడు నియోజకవర్గాల్లో లభించిన ఆధిక్యతతో ఎంపీ స్థానం వైసీపీకి దక్కింది. 2019 ఎన్నికల్లో అయితే ఐదు స్థానాల్లోనూ భారీ ఆధిక్యతో వైసీపీ గెలుపొందింది.

ప్రజల ఆకాంక్షలను దెబ్బతీసిన జగన్

పశ్చిమ ప్రజలు భారీ ఆధిక్యలతో వైసీపీని గెలిపించినా వారి ఆకాంక్షలను జగన్ ప్రభుత్వం దెబ్బతీసింది. అప్పటికే తొలి దశ నిర్మాణం చివరి దశలో ఉన్న వెలిగొండ ప్రాజెక్టు పనులు నిర్మాణం పూర్తి చేయడంలో విఫలమైంది. కొత్త జిల్లాల ఏర్పాటు సందర్భంగా ఆప్రాంత ప్రజల ఆకాంక్షలను కనీసం పరిగణనలోకి తీసుకోలేదు. అంతకు ముందు టీడీపీ ప్రభుత్వం చేపట్టిన తాగునీటి పథకాలను మూలనపడేసింది. భూగర్భజలాలే ఆధారంగా జీవిస్తున్న ప్రజలకు బోర్ల ఆధారిత సేద్యంలో తెలుగుదేశం ప్రభుత్వం కల్పించిన సబ్సిడీ పథకాలను తుంగలో

ఓట్ల తేడాతో ఓటమి చెందారు. గత ఎన్నికల్లో ఆ నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులకు వచ్చిన రెండు లక్షల పైచిలుకు ఆధిక్యత పోయి టీడీపీకి 25 వేలకు పైగా మెజారిటీ లభించడం ప్రజల్లో వచ్చిన మార్పునకు దర్పణం పడుతోంది.

ప్రజాసంబంధాల్లో మేటిగా నిలిచిన ఆ ముగ్గురు

గత వైసీపీ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కిన నేపథ్యంలో టీడీపీ నాయకుల ప్రజా సంబంధాలు కూడా కూటమి విజయంలో కీలకంగా కనిపించాయి. అభ్యర్థుల బదిలీలు, మార్పుల ద్వారా ప్రజావ్యతిరేకతను తగ్గించుకోవాలన్న వైసీపీ ఎత్తుగడ దెబ్బతింది. టీడీపీ తరఫున గెలుపొందిన డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి సుదీర్ఘ కాలం నుంచి గెలుపోటములకు అతీతంగా ప్రజాసంబంధాలను కొనసాగించడం కూడా కూటమి విజయానికి దోహదపడింది. కనిగిరిలో గెలుపొందిన ఉగ్ర నరసింహారెడ్డి 2009లో అక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. అప్పటికి మూడేళ్ల ముందే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఆయన చేపట్టిన ప్రజాసేవా కార్యక్రమాలు అప్పుడు కలిసొచ్చాయి. రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ దెబ్బతిన్నా, 2019లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయినా.. ఆయన నియోజకవర్గాన్ని వీడలేదు. మరింత























పామూరులో రూ.కోటితో నిర్మించిన రోడ్డు (ఫైల్)

అయ్యన్నకోటలో నిర్మించిన పంచాయతీ భవనం (ఫైల్)


పామూరు అభివృద్ధిలో ఉగ్ర ముద్ర

పామూరు, జూన్ 20: రాజకీయాల్లో ప్రజలనాడి తెలిసిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న ఉగ్ర పామూరు మండలాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించారు. మోపాడు రిజర్వాయర్ అభివృద్ధికి అప్పట్లో రూ.36 కోట్ల జైకో


ఇనిమెర్లలో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకు

నిధుల కోసం ప్రతిపాదనలు తయారుచేశారు. అయితే, తరువాత వచ్చిన ఎమ్మెల్యేలు ఆ దిశగా దృష్టి సారించలేదు. పామూరు మండలం మాలకొండాపురం వద్ద నిమ్స్ ఏర్పాటుకు ఉగ్ర కృషిచేశారు. బొట్లగూడూరులో ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ఏర్పాటు చేశారు. మండలంలోని తూర్పుకోడిగుడ్లపాడు, అయ్యన్నకోట, దూబగంట పంచాయతీల్లో ఉపాధి నిధులతో శాశ్వత గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పలు గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకులు, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించి అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. పామూరు పట్టణంలో సీఎస్‌పురం రోడ్డుకు అప్పటి ముఖ్యమంత్రి రోశయ్యతో సుమారు కోటి రూపాయలు మంజూరు చేయించి సీసీ రోడ్డు వేయించి ప్రజల ఇబ్బందులను తొలగించారు. పట్టణంలో పది సీసీ రోడ్లు వేయించి పామూరు మండలంలో శాశ్వత అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఘనవిజయం సాధించి రెండో పర్యాయం ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల్లో టీడీపీ మేనిఫెస్టోతో పాటు ఉగ్ర తన సొంత అజెండాను ప్రజల ముందు ఉంచారు. వాటిలో పామూరు మండలంలో ట్రిపుల్‌ఐటీ, నిమ్స్, ఇంటింటికి కుళాయి, మోపాడు రిజర్వాయర్ ఆధునికీకరణ పనులను చేయవలసిన బాధ్యత ఉగ్రపై ఉంది. అలాగే, సీఎస్‌పురం మండలంలోని భైరవకోన అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పశ్చిమాన టీడీపీకి పూర్వవైభవం

(4వ పేజీ తరువాయి)

నియోజకవర్గాన్ని వీడలేదు. ప్రజా సమస్యలపై పోరాటాన్ని ఆపలేదు. పాదయాత్రలు, పార్టీ కార్యక్రమాలతో నిరంతరం ప్రజలతో కలిసిమెలిసి తిరిగారు. గిద్దలూరులో అశోక్‌రెడ్డి 2014లో వైసీపీ తరపున గెలుపొంది 2015లో టీడీపీలో చేరారు. అప్పటి ప్రభుత్వంలో ఉన్న టీడీపీలో చేరడం ద్వారా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. తరతమ భేదాలు, కక్షసాధింపులు లేకుండా ప్రజాసేవలో ముందుకు సాగారు. గత ఎన్నికల్లో 81 వేల ఓట్లతో ఓటమి ఎదురైనా చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో ఊరూరా.. ఆ మాటకు వస్తే ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. ఇలా సాగిన ఈ ముగ్గురూ విస్తృత ప్రజా సంబంధాలకు ప్రభుత్వ వ్యతిరేకత తోడై విజయం సాధించగలిగారు. ఇక ఎర్రగొండపాలెం నియోజకవర్గ పార్టీ బాధ్యతలు చేపట్టిన మూడేళ్లలోనే ఎరిక్షన్‌బాబు ప్రజలకు చేరువయ్యారు. అయినా వైసీపీకి ఉన్న బలమైన నాయకుల ఎత్తుగడల ముందు ఒంటరి పోరాటంలో రెండున్నర వేల ఓట్ల తేడాతోనే ఓడిపోయారు. దర్శి నుంచి పోటీ చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి 20 రోజుల్లోనే ఇటు పార్టీ శ్రేణులు, ఇటు ప్రజలతో మమేకమై విజయం వైపు దూసుకు వచ్చారు. అయితే అనూహ్యంగా స్వపక్షంలోనే కనిపించని కొన్ని అనర్థాలు ఎదురై కేవలం 1,500 ఓట్లు వెనుకబడి విజయాన్ని అందుకోలేక పోయారు. ఈ మొత్తం పరిస్థితులను పరిశీలిస్తే తమకు కంచుకోట అనుకున్న పశ్చిమ ప్రాంతంలో టీడీపీ పూర్వవైభవం దిశగా దూసుకొచ్చిన తీరు స్పష్టమవుతుంది.











అభివృద్ధి ప్రదాత అశోక్‌రెడ్డి

సమస్యల శాశ్వత పరిష్కారానికి మొగ్గు · నాటి పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి

గిద్దలూరు టౌన్, జూన్ 20 : తాత్కాలిక ఉపశమనం కోసం కాకుండా సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకే గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మొగ్గు చూపుతారు. అందుకే ప్రజల మనసుల్లో తనదైన ముద్రను వేసుకున్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాం (2014-19)లో చేసిచూపిన అభివృద్ధి పనులే ఆయన్ను ఇప్పుడు మరోసారి ఎమ్మెల్యేను చేశాయి. అంకితభావంతో అశోక్‌రెడ్డి చేసిన కొన్ని కార్యక్రమాలే ఆయన కార్యదీక్షకు మచ్చుతునకలు.

పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణానికి కృషి

నియోజకవర్గ కేంద్రమైన గిద్దలూరులో వందల కుటుంబాలు చాలీచాలని అద్దె గదుల్లో నివసించే వారు. మరికొందరు పూరి గుడిసెల్లో పాట్లు పడుతుండేవారు. అది గమనించి తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వారం దరికీ నివాస గృహాలు నిర్మించి ఇవ్వాలని తలపెట్టారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు వెళ్లి పట్టణ శివార్లలో ప్రధాన రహదారికి అనుకొని ఉన్న ఉద్యానవన నర్సరీ స్థలంలో 1,400 నివాస గృహాలు మంజూరు చేయించారు. వీటి నిర్మాణాలను ఎల్‌అండ్‌టీ సంస్థ చేపట్టింది. 1,408 డబుల్ బెడ్‌రూమ్ హౌస్‌లను 80 శాతం పైనే నిర్మించింది. మరో రెండుమూడు నెలల్లో పనులు పూర్తయి గృహప్రవేశాలు కూడా చేస్తామన్న ఆనందంలో లబ్ధిదారులు ఉండగా, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. గత ఐదేళ్ల పేదల సొంతింటి ఆశలను నిర్ధయగా వైసీపీ ప్రభుత్వం నులిమేసింది. ఆ ఇళ్ల పూర్తి చేయడంపై అసలు దృష్టి సారించలేదు. దీంతో దిగాలైన పేదల ఆశలు మళ్లీ మొలకెత్తాయి. ఎమ్మెల్యేగా అశోక్‌రెడ్డి, రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడంతో ఆయా నివాస గృహాల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ సొంతింటి కల నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

తాగునీటి కష్టాల నుంచి సాంత్వన

గతంలో వేసవి వచ్చిందంటే గిద్దలూరు పట్టణంలో నీటిసమస్య తాండవించేది. ట్యాంకర్లతో చాలీచాలని నీరు పొందుతూ డబ్బులు ఇచ్చి ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఉండేది. గతంలో అశోక్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గుండ్లమోటు ప్రాజెక్టు వద్ద 15 డీప్‌బోర్లు వేయించి అక్కడి పంపుహౌస్ ద్వారా ఆ నీటిని సుమారు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న గిద్దలూరుకు పైపులైన్ల ద్వారా తీసుకొచ్చారు. తాగునీటి సమస్య పరిష్కారానికి అశోక్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ఆ ఫలాలు నేడు ప్రజలకు అందుతున్నాయి. అక్కడి నుంచి వస్తున్న నీరు పట్టణంలోని ఓవర్‌హెడ్ ట్యాంక్‌లకు ఎక్కించి సరఫరా చేస్తుండడంతో చాలా ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారమైంది. మిగిలిన ప్రాంతాలకు కూడా నీటి సమస్య తీర్చాలని రామన్నకతువ నుంచి గిద్దలూరుకు నీటిని అందించేందుకు రూ.80 కోట్లతో పైపులైన్ పనులు మంజూరు చేయిం చారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజల తాగునీరు తీర్చే చిత్తశుద్ధి కూడా లేకపోవడంతో అవి నత్తనడకన సాగాయి. ఇప్పుడు మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన ముత్తుముల ఇక ఆ పనులను కూడా పరుగులు పెట్టించి వచ్చే వేసవి నాటికి పథకం పూర్తికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో నీటి సమస్యను పరిష్కరించేందుకు వీలుగా రూ.300 కోట్ల వ్యయంతో ఏర్పాటైన ప్రాజెక్టుకు కూడా వైసీపీ ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా అడ్డుకుంది. ఇప్పుడు చంద్రబాబుతో మాట్లాడి నియోజకవర్గంలో శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

చివరిదశలో ఆగిన టిడ్కో నివాస గృహాల సముదాయం





కంభం కమ్యూనిటీ వైద్యశాల

గ్రామాల్లో సీసీ రోడ్లు, కాలువలు

గ్రామాల్లో రోడ్లు, కాలువలు నిర్మిస్తే పారిశుధ్య సమస్యలు లేకుండా పోతాయని భావించి 60శాతానికి పైగా గ్రామాల్లో వందలకోట్ల రూపాయలు వెచ్చించి 100 శాతం సిమెంటు రోడ్లు వేయించిన ఘనత 2014019 మధ్య టీడీపీ హయాంలో అశోక్‌రెడ్డికే దక్కుతుంది. ప్రతి వర్గానికి కమ్యూనిటీ హాలు నిర్మిస్తే ఉపయోగపడుతుందన్న భావనతో బీసీ భవన్, అంబేడ్కర్ భవన్, కాపు భవన్, షాదీఖానాల నిర్మాణాన్ని ప్రతి మండలంలో అప్పట్లో మొదలు పెట్టించారు. అయితే ఇప్పటి వరకూ పాలించిన వైసీపీ ప్రభుత్వం నిధులు నిలిపివేయడంతో ఆ పనులు ఎక్కడివక్కడ ఆగిపోయాయి. మరోసారి తిరిగి ఆ పనులు పూర్తి చేసేందుకు అశోక్‌రెడ్డి కృషి చేస్తున్నారు. క్రీడాభివృద్ధి కోసం కొమరోలులో ఇండోర్ స్టేడియం నిర్మాణం మొదలు పెట్టారు. 50శాతం పనులు పూర్తయిన తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చింది. దీంతో నిధుల లేమితో పనులు ఆగిపోయాయి.


వైసీపీ హయాంలో ఆగిపోయిన ఓవర్‌హెడ్ ట్యాంకు

విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం

అశోక్‌రెడ్డి గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో విద్య, వైద్య రంగాలకు కూడా అధిక ప్రాధాన్యం ఇచ్చాడు. గిద్దలూరులో ఉన్న 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా, అలాగే కంభంలో 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించి నిధులు మంజూరు చేయించారు. ప్రస్తుతం పనులు చివరిదశలో ఉన్నాయి. అవి పూర్తయితే గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక భవనంతోపాటు అనేక సూపర్ స్పెషాలిటీ సేవలు స్థానిక ప్రజలకు అశోక్‌రెడ్డి అందుబాటులోకి తెచ్చినట్లు అవుతుంది.

గతంలో ఎమ్మెల్యేగా ముత్తుముల చేసిన అభివృద్ధి పనుల్లో కొన్ని..

- గిద్దలూరు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పథకాలకు నిధులు మంజూరు చేయించి పూర్తి చేయించిన ఘనత అశోక్‌రెడ్డిదే. తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 6వేల నిరుపేద కుటుంబాలకు ఎన్‌టీఆర్ గృహ నిర్మాణం కింద రూ.160 కోట్లు మంజూరు చేయించారు. పనులు పూర్తి చేయించి గృహ ప్రవేశాలు చేయించారు.
- గిద్దలూరు పట్టణంలో రూ.25 కోట్ల వ్యయంతో సిమెంటు రోడ్లు నిర్మించారు. వివిధ గ్రామాలలో పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ శాఖల ద్వారా 90 కోట్లు వెచ్చించి తారురోడ్ల నిర్మాణం చేయించారు.
- 1,800 మంది రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.12 కోట్ల మంజూరు చేయించి వారికి ప్రాణదాతగా నిలిచారు.
- 74 గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడి భవనాల నిర్మాణానికి, 50 నూతన భవన నిర్మాణాలకు రూ.3.20 కోట్ల మంజూరు చేయించారు.
- అర్ధవీడు, కొమరోలులో మినీ స్టేడియాల నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు చేయించగా వైసీపీ ప్రభుత్వం బిల్లులు చేయకపోవడంతో మధ్యలోనే ఆగిపోయాయి.
- కంభం ఆస్పత్రి అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు చేయించారు. గిద్దలూరు సీమాంక్ సెంటర్ ఆధునీకరణకు రూ.80లక్షలు మంజూరు చేయించారు.
- గిద్దలూరు, అర్ధవీడులలో రూ.1.80 కోట్లతో రెవెన్యూ కార్యాలయ భవనాలను నిర్మించారు. రూ.80లక్షలతో గిద్దలూరు ఆర్టీసీ బస్టాండ్ ఆధునికీకరించారు.
- అసంపూర్తితో ఉన్న 13 చర్చిలకు రూ.65లక్షల నిధులు మంజూరు చేయించారు.
- రూ.5.50 కోట్లతో 370 మంది రైతులకు రైతురథం పథకం కింద ట్రాక్టర్లను పంపిణీ చేయించారు. రూ.36 లక్షలతో అంబవరం, రంగాపురం గ్రామాలలో హెల్త్ సబ్‌సెంటర్ భవనాలను నిర్మించారు. వెల్లుపల్లి, కెఎస్‌పల్లి గ్రామాలలో వెటర్నరీ ఆసుపత్రి భవనాలను అశోక్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయాల్లో నిర్మించారు. నిరుపేద ముస్లిం యువతుల వివాహానికి 25 లక్షలు మంజూరు చేయించారు.
- బెస్త కుటుంబీకులకు 163 సైకిళ్లను, 28 మోపెడ్‌లను, 163 వలలను ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయించారు.
- 310 మంది ముస్లిం మైనారిటీ మహిళలకు కుట్టుమిషన్లు, 50 మంది దివ్యాంగులకు వీల్‌చైర్లు పంపిణీ చేశారు.
- దిగువమెట్ట, నెమలిగుండ్ల రంగనాయకస్వామి దేవస్థానం వద్ద టూరిజం ఎకో ప్రాజెక్టులు మంజూరు చేయించారు.
- రూ.15 కోట్లతో గిద్దలూరులో గిరిజన బాలుర, బాలికల వసతి గృహాలను మంజూరు చేయించారు.
- రూ.150 కోట్లతో అనేక గ్రామాలలో సిమెంటు రోడ్లను నిర్మించారు.
- సగిలేరు ముంపు నుంచి గిద్దలూరు ప్రజలను కాపాడేందుకు వీలుగా రూ.14.50 కోట్లు మంజూరు చేయించగా వైసీపీ ప్రభుత్వం ఈ పనులకు నిధులు కేటాయించక పోవడంతో మొదలు కాలేదు. మొత్తం మీద అశోక్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రతిక్షణం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారనేందుకు ఈ పనులు మచ్చుకు కొన్ని ఉదాహరణలుగా చెప్పుకోవచ్చు.



















కార్యదక్షుడు డాక్టర్ ఉగ్ర

- ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతర తపన
- పుట్టినగడ్డను అభివృద్ధి చేయడమే లక్ష్యం

కనిగిరి, జూన్ 20: కనిగిరి ప్రజలు దశాబ్దకాలంగా ఎదురుచూస్తున్న అసంపూర్తిగా ఆగిన హైవే బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఎట్టకేలకు డాక్టర్ ఉగ్ర హయాంలోనే పూర్తికానుండటం ఆయన కృషికి నిదర్శనం. 2013లో నేషనల్ హైవే నిర్మాణానికి అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఎంతో కృషిచేసి చినారికట్ల జంక్షన్ నుంచి కనిగిరి పెద్దచెరువు మీదుగా కొత్తూరు అంజనేయస్వామి దేవాలయం వద్ద కలిపేందుకు ప్రణాళిక సిద్ధంచేసి పనులు ప్రారంభించారు. అప్పట్లో కొత్తూరు ఆంజనేయస్వామి దేవాలయం ఎదురుగా ఉన్న వ్యవసాయ భూములకు నష్టపరిహారం ఇప్పించి పనులు ప్రారంభించారు. అయితే, ఆయా భూముల రైతులు నష్టపరిహారం చాలదంటూ న్యాయస్థానానికి వెళ్ళారు. దీంతో కనిగిరి పెద్ద చెరువు నుంచి కొత్తూరు ఆంజనేయస్వామి దేవాలయం వరకు బైపాస్ నిర్మాణం నిలిచిపోయింది. ఆతర్వాత 2014లో ఎన్నికలు రావడంతో బైపాస్ అసంపూర్తిగా మిగిలిపోయింది. ఆతర్వాత ఇద్దరు ఎమ్మెల్యేలు పట్టించకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. తమభూమిని అమ్ముకునే పరిస్థితి లేక, నష్టపరిహారం అందక రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు. తమ పిల్లల చదువుల కోసం, ఆడపిల్లల వివాహాలకు ఉపయోగపడుతుందనుకున్న రైతులకు దశాబ్దకాలంగా నిరీక్షణతో నిరాశే మిగిలింది. బైపాస్ అసంపూర్తిగా మారి నిర్మాణం ప్రశ్నార్థకంగా మారడంతో ట్రాఫిక్ సమస్యకు దారితీసింది. బైపాస్ మీదుగా వెళ్ళాల్సిన భారీ వాహనాలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలు కనిగిరి పట్టణంలో నుంచి వెళ్ళాల్సి రావటంతో నిత్యం ట్రాఫిక్ రద్దీగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ప్రమాణస్వీకారం కూడా చేయకముందే బైపాస్ నిర్మాణానికి రూ13.39కోట్లు నిధులు మంజూరు చేయించి తన కార్యదక్షతను మరోసారి రుజువు చేసుకున్నారు.


మోడల్‌స్కూల్ రోడ్డు ఏర్పాటుకు జరుగుతున్న పనులు

వేగవంతంగా మోడల్ స్కూల్ రోడ్డు పనులు


పేద పిల్లల ఉజ్వల భవిష్యత్తుకోసం విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తూ 2013లో కనిగిరి - గార్లపేట రోడ్డులో మోడల్‌స్కూల్ నిర్మాణం చేపట్టారు. ఆస్కూలుకు రోడ్డు వేసేందుకు డాక్టర్ ఉగ్ర అప్పట్లో కార్యాచరణ చేపట్టారు. 2014 ఎన్నికల తర్వాత మోడల్‌స్కూలు రోడ్డు కలగానే దశాబ్దకాలంగా మిగిలిపోయింది. కేవలం డాక్టర్ ఉగ్ర ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో మంజూరైన పనులను ఇద్దరు ఎమ్మెల్యేలు పూర్తిచేయడంలో నిర్లక్ష్యం వహించారు. దీంతో చిన్నపిల్లలకు రోడ్డు సౌకర్యం లేక బురదలో, గుంతల రోడ్డులోనే స్కూలుకు వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ ఉగ్ర వెంటనే మోడల్‌స్కూల్ రోడ్డు నిర్మాణానికి కార్యరూపం దాల్చారు. ప్రభుత్వం నుంచి నిధులు కొంత జాప్యం జరిగినా తన సొంత నిధులతో రోడ్డు నిర్మాణానికి పూనుకున్నారు. దీంతో గత రెండు రోజుల నుంచి మోడల్‌స్కూల్ రోడ్డు నిర్మాణానికి వేగవంతగా పనులు జరుగుతున్నాయి. ఇచ్చిన హామీలు కార్యరూపం దాలుస్తుడటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


కనిగిరి పెద్దచెరువు వద్ద నుంచి ఆగిపోయిన బైపాస్ రోడ్డు











పడిలేచిన కెరటం ముత్తుముల

- గత ఎన్నికల్లో భారీ తేడాతో ఓడినా నిత్యం ప్రజలతో మమేకం
- కేడర్‌కు కొండంత అండ
- కలిసొచ్చిన గతంలో చేసిన అభివృద్ధి పనులు
- గిద్దలూరు నుంచి రెండోసారి గెలుపొందిన అశోక్‌రెడ్డి



గిద్దలూరు టౌన్, జూన్ 20 : సముద్రం అల ఎంత లోపలకు వెళుతుందో.. అంతకంటే ఎక్కువ ముందుకు తీరం వైపు దూసుకొస్తుంది. అలాగే స్థానిక ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం కూడా పడి లేచిన కెరటంలా సాగింది. 2014 ఎన్నికల సమయంలో రాష్ట్రమంతా తెలుగుదేశం ప్రభంజనం కొనసాగినా.., వైసీపీ తరపున గిద్దలూరు నుంచి ఎమ్మెల్యేగా సంచలన విజయం సాధించారు. ఆ తరువాత ప్రజాసంక్షేమం, నియోజకవర్గ ప్రగతిని కాంక్షించి టీడీపీలో చేరారు. విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అయితే టీడీపీ తరపున 2019 ఎన్నికల్లో పోటీ చేసి పరాజయం పాలయ్యారు. సుమారు 81వేల తేడాతో ఆయన్ను ఓటమి పలకరించింది. అయినప్పటికీ ఆయన రాజకీయాలకు దూరం కాలేదు. ప్రజల నుంచి తప్పించుకుని తిరగలేదు. నిత్యం జనం మధ్యలోనే ఉన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ వచ్చారు. దీంతో క్రమేపీ ప్రజల్లో ఆయన పట్ల విశ్వాసం పెరిగింది. సంప్రదాయంగా వైసీపీకే మొగ్గు ఉండే ఈ నియోజకవర్గంలో 81 వేల ఓట్ల లోటును పూడ్చుకొని ఆయన ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ నుంచి జయకేతనం ఎగురవేశారు. 1,020 ఓట్ల ఆధిక్యతో గెలుపొందారు. 2లక్షల ఓట్లలో 81 వేల లోటును పూడ్చుకొని విజయం సాధించడం ఆషామాషీ కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈ విజయం ఆయనకు ఒక్కరోజులోనే రాలేదు. నిత్యం ప్రజల్లో ఉండడంతో కేడర్‌కు విశ్వాసం పెరిగింది. దీంతో రోజురోజుకూ వైసీపీ నుంచి టీడీపీకి వలసలు వచ్చాయి. ఇక తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు కూడా సామాన్య ఓటరు తనవైపు నిలబడేలా చేశాయి. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కక్ష సాధింపు ధోరణులకు వెళ్లకుండా మృదుస్వభావిగా ఉండడం ఆయనకు కలిసొచ్చిందనే చెప్పాలి. రాజకీయాలకతీతంగా సంక్షేమ ఫలాలను ప్రజలకు నాడు టీడీపీ హయాంలో అందించడంతో ఈసారి కూడా ప్రజలు అశోక్‌రెడ్డిని ఆదరించారు. మొత్తం మీద అగాధంలా ఉన్న ఓట్ల తేడాను సరిచేసి విజయకేతనం ఎగురవేయడం అశోక్‌రెడ్డికి మాత్రమే సాధ్యమైందని చెప్పవచ్చు.







ఆంధ్రజ్యోతి

శుక్రవారం 21, జూన్ 2024 ప్రకాశం 4 పేజీలు





కొందరి
జీవితాలు అలుపెరుగని శ్రమకు
అంకితమవుతాయి. పుట్టిన వెంటనే పేదరికాన్ని అధిగమించడం కోసం.. ఆతర్వాత జీవితాన్ని గౌరవప్రదంగా తీర్చిదిద్దుకోవడం కోసం.. ఆపై కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టుకునేందుకు.. అన్నింటికీ మించి రాజకీయంగా గౌరవించిన పార్టీ, ఆదరించిన ప్రజల కోసం నిరంతర శ్రమకే అంకితమవుతాయి. పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు జీవితం అందుకు అద్దం పడుతోంది. దిక్సూచి లేని నావలా ఉన్న పర్చూరు నియోజకవర్గ టీడీపీ బాధ్యతలు చేపట్టి ఊరూవాడా తిరిగారు. కార్యకర్తలకు ధైర్యమిచ్చి నిలబెట్టారు. ప్రజల్లో పార్టీ పట్ల విశ్వాసం పెంచారు. తాను గెలిచి పర్చూరులో టీడీపీకి పూర్వవైభవం తెచ్చారు. మరింత ఉత్సాహంతో పనిచేసి జగన్ సునామీలోనూ ఓటమి ఎరుగని దగ్గుబాటి వెంకటేశ్వరరావుపై విజయం సాధించి తన ప్రజాసేవ ఘనతను చాటుకున్నారు. ఆ తర్వాత.. తన ఆర్థిక మూలాలను దెబ్బతీసే జగన్ ప్రభుత్వ దమననీతిని ఎదుర్కొన్నారు. పార్టీ శ్రేణులు, అనుచరులపై దాడులను తిప్పికొడుతూ వారికి అండగా నిలిచారు. అంతేనా.. కష్టకాలంలో పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతలు చేపట్టి అధినాయకుడి నమ్మకం ఒమ్ముకాకుండా ముందుకు సాగారు. తాను హ్యాట్రిక్ విజేతగా నిలవడమే కాకుండా జిల్లాలో సంపూర్ణ విజయానికి తన వంతు పాత్ర పోషించారు. కానీ, పార్టీ శ్రేణులు, నియోజకవర్గ ప్రజలు ఆశించిన అందలం ఆయనకు దక్కలేదు. అందరిలో ఏదో తెలియని వెలితి, వ్యథ.. అయినా చెదరని చిరువన్నుతో 'మనం గెలిచాం.. పార్టీ గెలిచింది.. జగన్ ప్రభుత్వం పోయింది.. అదే చాలు' అంటూ ఆనందంగా భవిష్యత్ కార్యక్రమంపై దృష్టి సారించడం ఏలూరి గొప్పతనం. మూడోసారి ఎమ్మెల్యేగా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా యావత్ ప్రజానీకం శుభాకాంక్షలు చెప్తోంది.









ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు

పర్చూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా మూడోసారి
గెలుపును కైవసం చేసుకొని హ్యాట్రిక్ విజయాన్ని సాధించిన
శ్రీ ఏలూరి సాంబశివరావు గారు
నేడు (శుక్రవారం) రాష్ట్ర అసెంబ్లీలో శాసనసభ్యునిగా
ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా వారికి
మా ప్రత్యేక అభినందనలు...శుభాకాంక్షలను
తెలియజేస్తూ..



గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్
మార్టూరు

ఏలూరి ముందుచూపుతో శాశ్వత ఫలాలు

- మార్టూరులో రెండు అండర్‌పాస్‌ల ఏర్పాటు
- ప్రజలకు, వాహనాలకు తప్పిన ఇబ్బందులు
- సులభంగా రవాణా సౌలభ్యం

మార్టూరు, జూన్ 20 : ఒక వ్యక్తి ముందు చూపుతో వ్యవహరిస్తే అతని కుటుంబం జీవితాంతం హాయిగా జీవిస్తారు. అదే ఒక నాయకుడు భవిష్యత్తును ఊహించి ప్రజల కోసం ముందు చూపుతో నిర్ణయం తీసుకుంటే వాటి ప్రయోజనాలు కొన్ని తరాలువారికి శాశ్వతంగా ఉపయోగపడతాయి. మార్టూరు సెంటర్‌లో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా, వాహనాల రవాణాకు ఆటంకం లేకుండా శాశ్వత ప్రయోజనాన్ని అందించడంలో పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు చేసిన కృషి ఫలాలను ప్రజలు అనుభవిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. మార్టూరు సెంటరులో ప్రజలు, వాహనాలు రోడ్డు దాటడానికి రెండు మినీ అండర్‌పాస్‌లను ఏర్పాటు చేయాలని పట్టుబట్టి మరీ వాటి ఏర్పాటుకు ఏలూరి చేసిన పోరాటం మెచ్చదగినదని పార్టీలతో సంబంధం లేకుండా అందరూ ఒప్పుకొని తీరాల్సిందే. వాస్తవంగా రాజకీయ అరంగేట్రం చేసిన మార్టూరు మండలం కోనంకి గ్రామానికి చెందిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు టీడీపీ తరపున 2014లో పర్చూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి వైసీపీ నుంచి పోటీ చేసిన గొట్టిపాటి భరత్‌పై విజయం సాధించారు. ఆ సమయంలోనే జాతీయరహదారి విస్తరణ లో భాగంగా మార్టూరు సెంటర్‌లో రోడ్డును విస్తరించారు. మార్టూరు సెంటరులో తూర్పు వైపు నుంచి పడమర వైపు రోడ్డు దాటడానికి ఒక పెద్ద అండరు పాస్‌ను నిర్మిస్తున్నారు. కానీ పాతికవేలకు పైగా జనాభా కలిగి, గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధి చెందుతున్న మార్టూరులో రోడ్డు దాటడానికి ఈ అండరు పాస్ నిర్మాణం సరిపోదని ఏలూరి భావించారు. మార్టూరు నుంచి రోజూ పశువులు పొలాలకు వెళ్లడానికీ, రోడ్డు దాటాలన్నా, రైతులు పొలాలకు వెళ్లాలన్నా తప్పనిసరిగా ఈ పెద్ద అండర్ పాస్ ఉండాల్సిందేనని, అంతే గాకుండా గ్రానైట్ పరిశ్రమల కోసం గ్రానైట్ క్వారీల నుంచి వచ్చే ముడిరాయి, గ్రానైట్ స్లాబులను తరలించే లారీలు, గ్రావెల్, కంకరను తరలించే లారీలు, టిప్పర్లు తదితర భారీ వాహనాలు కారణంగా పెద్ద అండరుపాస్ ద్వారా ప్రయాణం ప్రజలకు నరకప్రాయమవుతుంది. కనీసం ద్విచక్రవాహనదారులు, పాదచారులు, ఆటో వాలాలు అందరూ ఇబ్బందులు పడాల్సిందే. రాబోయే రోజులలో ప్రజలకు ఎదురయ్యే ఈ ప్రమాదాన్ని ముందే పసిగట్టిన ఏలూరి పలువాహనాల్లో కొంత మంది ప్రజానీకాన్ని తీసుకొని నెల్లూరు లోని హైవే విస్తరణ అధికారులు, హైవే కాంట్రాక్టరును కలిసి పరిస్థితిని వివరించారు. మార్టూరు సెంటరులో నాగరాజుపల్లి రోడ్ వైపు, కొణిదెన రోడ్ వైపు వెళ్లేందుకు రెండు మినీ అండరు పాస్‌లను ఏర్పాటు చేయాలని వారిని అడిగారు. కాని అందుకు అనుమతులు లేవని, కేవలం ఒక పెద్ద అండర్ పాస్ మాత్రమే నిర్మాణానికి అనుమతి ఉన్నట్లు హైవే కాంట్రాక్టరు చెప్పారు. అయితే రెండు మినీ అండరు పాస్‌ల నిర్మాణం చేపట్టకపోతే పెద్ద అండరు పాస్ నిర్మాణానికి ప్రజల మద్దతుతో పోరాటం చేయాల్సి వస్తుందని కాంట్రాక్టరుకు, అధికారులకు ఘాటుగానే ఏలూరి సమాధానం ఇచ్చారు. దాంతో తప్పని పరిస్థితిలో మార్టూరు సెంటరులో రెండు మినీ అండరు పాస్‌లకు అనుమతులు ఇచ్చారు. వాటి నిర్మాణం పూర్తి చేయడంతో అప్పటి నుంచి మార్టూరులో ప్రజలకు, వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణం సులభతరంగా మారింది.


మార్టూరు సెంటర్లో ఏర్పాటు చేసిన పెద్ద అండర్ పాస్


మార్టూరులో కొణిదెన రోడ్ వైపు వెళ్లేవిధంగా ఏర్పాటు చేసిన మినీ అండరు పాస్

సాధ్యం కాని పనులు సుసాధ్యం

- అది సాంబశివరావు సొంతం
- ప్రతి సమస్యకూ చక్కటి పరిష్కారం
- కొణికి వాగుపై బ్రిడ్జి నిర్మాణం
- రెండు వరుసల రహదారిగా కడవకుదురు రోడ్డు
- సమాజ సేవలో మన్ననలు పొందిన ఏలూరి

ఇంకొల్లు, జూన్ 20 : ఇంకొల్లు ప్రాంత అభివృద్ధిలో ఏలూరి ఓ ప్రత్యేక పేరు తెచ్చుకున్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రధాన సమస్యలను గతంలో పని చేసిన ఎంతో మంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా వాటిని పరిష్కరించిన నాథుడే లేడు. ఎవరికీ సాధ్యంకాని ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను మన పర్చూరు హ్యాట్రిక్ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేసి తన సత్తా చూపించుకున్నారు. 2014 ఎన్నికలలో మొట్టమొదటిగా పర్చూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే బాధ్యతలు చేపట్టిన మరుక్షణం నుంచి నిత్యం ప్రజలలో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేసి వారిలో అభిమానాన్ని పెంచుకున్నారు. కొణికి వాగు చిన్నపాటి వర్షానికి పొంగి ప్రవహిస్తూ ఇంకొల్లు టు ఒంగోలు రాకపోకలు నిలిచిపోవడమే కాక కొంతమంది వాగులో కొట్టుకొని ప్రాణాలుపోయిన సంఘటనలు ఉన్నాయి. ఎంతో మంది ఎమ్మెల్యేలు వచ్చారు.. పోయారు ఈ సమస్యను ప్రజలు మొరపెట్టుకున్నా పరిష్కరించలేకపోయారు. కానీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రూ.4కోట్లతో యుద్ధప్రాతిపదికన బ్రిడ్జిని నిర్మించి మూడు నాలుగు మండలాల ప్రజలచే శభాష్ అనిపించుకున్నారు. అలాగే 2015 ముందు ఇంకొల్లు నుంచి కడవకుదురు వెళ్లాలంటే ప్రయాణికులకు చుక్కలు కనిపించేవి. మోకాలులోతు గుంతలలో వాహనాలు నడవని పరిస్థితి ఉండేది. నిత్యం ఇసుక రవాణా వాహనాలతో రద్దీగా ఉండే ఈ రహదారితో ప్రయాణికులు నరకయాతన అనుభవించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రూ.15కోట్ల నిధులతో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈ రహదారిని రెండు వరుసల రహదారిగా అభివృద్ధి చేసారు. అంతేకాక 2014 ఎన్నికలకు ముందే ఇంకొల్లు మండలంలో ఉచిత కంటి వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి సమాజసేవలతో పాలుపంచుకున్నారు. కంటి చూపులేని వారికి తమ తండ్రి జ్ఞాపకార్థం ఏలూరి శేషగిరిరావు మెమోరియల్ ట్రస్టు ద్వారా లక్ష మందికి ఉచిత కంటి ఆపరేషన్లతో కంటి చూపు ప్రదాతగా నిలిచారు. వృద్ధులలో సైతం ఏలూరి తమ అభిమాన్ని చాటుకొని సమాజ సేవకుడిగా పేరు పొందారు.


రెండు వరుసల రహదారిగా అభివృద్ధి చేసిన ఇంకొల్లు టూ కడవకుదురురోడ్డు


ఇంకొల్లు బస్టాండ్ అభివృద్ధి

గతంలో ఇంకొల్లు బస్టాండులో కాలుతీసి కాలుపెట్టలేని పరిస్థితిలో ఉండేది. పెద్దపెద్ద గుంతలు. చిన్నపాటి వర్షం కురిస్తే మూడు నాలుగు రోజులు బస్టాండులోకి వెళ్లేందుకు వీలులేకుండా ఉండేది. ఎమ్మెల్యే ఏలూరికి ఇంకొల్లు నాయకులు, ప్రజలు సమస్యను విన్నవించగా బస్టాండును సుందరంగా తీర్చిదిద్దారు. సీసీ రోడ్డును నిర్మించి, ప్లాట్‌ఫాంల సంఖ్యను పెంచి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించారు.

చినగంజాం అభివృద్ధిలో ఏలూరి ముద్ర

చినగంజాం, జూన్ 20 : పర్చూరు శాసనసభ్యుడు ఏలూరి సాంబశివరావు ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి చినగంజాం మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నారు. తాజా ఎన్నికల్లో గెలిచిందే తడవుగా గ్రామాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఏలూరి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. 2014-2019 మధ్య కాలంలో ఎవరూ చేయలేని ఎన్నో కార్యక్రమాలను ఏలూరి చేసి చూపించారు. సీనియర్ నాయకులు సైతం చేయలేని అనేక అభివృద్ధి కార్యక్రమాలు మొదటి సారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడే చేయడం అభినందనీయం. పెదగంజాం ప్రాంత ప్రజల చిరకాలవాంఛ అయిన రొంపేరు కాలువపై బ్రిడ్జి నిర్మాణం చరిత్రాత్మకం. దశాబ్దాల కాలంగా నాయకులు గెలుస్తూ బ్రిడ్జి నిర్మిస్తామని అని హామీలు ఇచ్చారే తప్ప అమలుకు నోచుకోలేదు. అలాంటిది 2014 ఎన్నికల సమయంలో ఏలూరి రొంపేరుకాలువపై బ్రిడ్జి నిర్మాణం చేసి, ఆ బ్రిడ్జిపై నడిచి వచ్చి మిమ్ములను ఓట్లు అడుగుతానని, లేకపోతే మిమ్ములను ఓట్లు అడగనని ప్రజలకు వాగ్దానం చేశారు. నూతనంగా రాష్ట్రం ఏర్పడి ఆర్థిక పరమైన ఇబ్బందులలో ఉన్నప్పటికీ అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబును ఒప్పించి రూ.13.687కోట్లతో రొంపేరు కాలువపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి శభాష్ అనిపించుకున్నారు. ప్రజలు కూడా వారి రుణం తీర్చుకునేందుకు మరలా రెండోసారి 2019 ఎన్నికలలో ఏలూరిని ఎమ్మెల్యేగా గెలిపించి తమ కృతజ్ఞతలు చాటుకున్నారు. చినగంజాం మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి కష్టాలను గుర్తించిన ఏలూరి వారి కష్టాలను తీర్చేందుకు రూ.9కోట్ల నిధులతో ఆగం ట్యాంకులో ఫిల్టర్ బెడ్లు నిర్మించి పైపుల ద్వారా 13 గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చారు. ప్రజలకు సేవ చేయలనే తపన, పట్టుదలతో నిరంతరం శ్రమించే వ్యక్తి ఏలూరి. ఎవరికి ఏది అవసరమో తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించేందుకు శాయిశక్తులా కృషి చేస్తున్నారు. మండలంలోని చినగంజాం, సోపిరాల, కొత్తపాలెం, రాజుబంగారుపాలెం, పెదగంజాం తదితర ప్రాంతాల్లోని వారు ఎక్కువ మంది ఉప్పుకొఠారులలో పని చేయడం వలన వారు కంటి సంబంధిత వ్యాధులతో బాధపడుతూ ఉండేవారు. వారి ఇబ్బందులు గుర్తించి, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహించి, వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయించి, మందులు, కంటి అద్దాలను అందజేశారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా వేల మందికి కంటి చూపు ప్రసాదించారు. చినగంజాం ఎత్తిపోత్తల పథకానికి లక్షలాది రూపాయిల నిధులను మంజూరు చేసి విద్యుత్ మోటార్లు, కాలువలు బాగు చేయించి రైతుల సాగునీటి కష్టాలను తీర్చారు. మండలంలోని గ్రామాల్లోని అంతర్గత రోడ్లను సిమెంట్ రోడ్లుగా నిర్మించి పల్లెలకు వెలుగులు తెచ్చారు. వరదల సమయంలో గొనసపూడి గ్రామస్థులు అప్పేరు వాగు దాటుతూ కొంత మంది ప్రమాదంబారినపడి మృతి చెందారు. వరదల సమయంలో గ్రామస్థులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి అప్పేరు వాగుపై బ్రిడ్జిని నిర్మించి వారి చిరకాల కోరికను తీర్చారు. ఎన్నో అబివృద్ధి కార్యక్రమాలు ఆయన హయాంలో జరిగాయి. రాబోయే ఐదు సంవత్సరాలలో చినగంజాం మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆశిద్దాం.


ఎన్టీఆర్ వారధిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి (ఫైల్)





అభివృద్ధి..సంక్షేమం.. ప్రజా సేవే ఏలూరి లక్ష్యం

పర్చూరు, జూన్ 20 : అభివృద్ధి.. సంక్షేమం.. ప్రజాసేవే ఎమ్మెల్యే ఏలూరి లక్ష్యం. వాటి సాధన కోసం ఆ దిశగానే ఏలూరి పయనం.. అందుకే ఆయన దారి సేవా దారి. అవే సాంబశివరావును ప్రజా సేవకుడిగా, జన నేతగా నిలబెట్టాయి. సామాజిక, రాజకీయ చైతన్యం మెండుగా ఉన్న పర్చూరు నియోజకవర్గంలో పాలనాధ్యక్షునిగా, మడమ తిప్పని నేతగా ముందడుగు వేస్తున్న హ్యాట్రిక్ విజేత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు. ఉద్దండ రాజకీయ నేతలను మైమరిపించే ప్రజాసేవ, వ్యూహాత్మకమైన రాజకీయ పయనంలో ఆయనకు అయనే సాటి. నిర్దేశిత లక్ష్య సాధనకు రాజకీయాల కన్నా ప్రజలే ముఖ్యమన్న ఆశయంతో ముందుకెళ్లి ఆయన సత్ఫలితాలు సాధించి ప్రజాభిమానాన్ని చూరగొన్నారు. అపజయం ఎరుగని నేతగా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఎన్నికలప్పుడే రాజకీయం మిగిలిన సమయమంతా అభివృద్ధి వైపే దృష్టిపెట్టాలని పదేపదే చెప్పే ముఖ్యమంత్రి చంద్రబాబు మాట..బాటలోనే ఏలూరి నడుస్తున్నారు. తొలిరోజుల్లో అక్కడక్కడా పార్టీ నాయకుల నుంచి ఎదురైన అంతర్గత సమస్యలు, ఆ తర్వాత చెలరేగిన సామాజికపరమైన ఇబ్బందులను ఆయన నిజాయతీతో ఎదుర్కొని సౌమ్యుడు, స్నేహశీలిగా అందరికీ దగ్గరయ్యారు. దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని అనేక సమస్యలను చక్కదిద్ది అందరినీ ఆశ్చర్యపరిచారు. రాజకీయంగానూ పటిష్టమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకున్నారు. పాత, కొత్తతరం నేతలకు తోడు సమన్వయంతో కలిసొచ్చే ప్రత్యర్థి పక్షాలవారినీ అక్కున చేర్చుకున్నారు. గ్రామ బూత్ స్థాయిలో చేటుచేసుకున్న ఈ మార్పు నియోజకవర్గంలో ప్రత్యర్థి పక్షాన్ని కకావికలం చేసింది. ప్రత్యర్థి అభ్యర్థి కోసం అన్వేషించాల్సిన పరిస్థితిని కల్పించింది. దీంతో పర్చూరు నియోజకవర్గంలో ఎదురులేని తిరుగులేని నాయకునిగా ఎమ్మెల్యే ఏలూరి వరుసగా మూడోసారి విజయం సాధించి తిరుగులేని నాయకునిగా చెరగని ముద్రవేసుకున్నారు.

చరిత్రలో నిలిచేలా

చరిత్రలో నిలిచే విధంగా ఎన్నో దశాబ్దాల నాటి ఇంకొల్లు మండలంలోని కొణికి వాగు మీద బ్రిడ్జి నిర్మాణం, ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం శాశ్వత నివేశ స్థలాల మంజూరు, శ్మశానవాటికలు, షాదీ ఖానాలు, ఇంకొల్లు - కడవకుదురు డబుల్ బీటీ రోడ్డు, చినగంజాం మండలంలోని రాజుబంగారుపాలెం గ్రామం అమిన్‌నగర్ నుంచి పెదగంజాం గ్రామం పోవు రొంపేరు కాలువపై ఎన్టీఆర్ వారధి నిర్మాణం వంటివి చరిత్రలో నిలిచిపోయే అంశాలు.

కంటి వెలుగు

కంటి చూపును కోల్పోతున్న నిరుపేదలకు సాయం అందించాలన్న సంకల్పంతో తన తండ్రి ఏలూరి నాగేశ్వరరావు పేరుతో ఏలూరి చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి ఉచితంగా కంటి ఆపరేషన్‌లు చేయిస్తూ ఏలూరి నిరుపేదలకు వెలుగు అయ్యారు. లక్ష ఆపరేషన్‌లే లక్ష్యంగా ఏలూరి చేస్తున్న సేవ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకొంది. దీంతో పాటు ట్రస్టు ద్వారా విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, దుస్తులు, పేద పిల్లలకు ఆర్థిక సాయం అందిస్తూ ప్రజా సేవకుడు అయ్యారు.






కంటి వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు... రోగులను ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

ప్రగతి పథంలో పర్చూరు పరుగు

పర్చూరు, జూన్ 20 : గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే ఏలూరి సారథ్యంలో పర్చూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో పరుగులు పెట్టింది. దశాబ్దాల కాలం నుంచి అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలు సైతం ఏలూరి సారథ్యంలో పరిష్కరించడంతో రూపురేకలు మారాయి. అందుకు నిదర్శనంగా కోట్లాది రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు జరిగాయి. రైతులు పండించిన పంట ఉత్పత్తులను సరైన ధర వచ్చే వరకు నిల్వ చేసుకునేలా కోట్ల రూపాయల నిధులతో పర్చూరు మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో 5వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో రూ.3కోట్ల వ్యయంతో శీతల గిడ్డంగుల నిర్మాణం చేపట్టి రైతులకు భరోసా కల్పించారు. అదేవిధంగా ఎఫ్‌సీఐ ఆధ్వర్యంలో మరో గిడ్డంగి నిర్మాణానికి రూ.3కోట్లను మంజూరు చేయించి నిర్మాణం చేపట్టారు. పర్చూరులో సరైన వైద్యశాల లేక ఉన్న ఆసుపత్రి శిథిలావస్థకు చేరడం, వసతుల లేమితో వైద్యులు సైతం ఆసుపత్రి వైపు కన్నెత్తి చూడకపోవంపై ఏలూరి స్పందించారు. రూ.5 కోట్ల నిధులతో వైద్యశాలను కార్పొరేట్ ఆసుపత్రిగా తీర్చిదిద్దారు. ప్రస్తుతం వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయంటే అది ఏలూరి ప్రత్యేక చొరవ అనడంలో ఎలాంటి సందేహం లేదు. వరదులు విపత్తుల సమయంలో రైతుల పంట పొలాలు నీటమునిగి తీవ్రంగా నష్టపోవడంతో రైతుల సమస్యను గుర్తించి పర్చూరు - గుంటూరు రహదారిలో ఆయా గ్రామాల సమీపంలో సాకి వాగుపై నేల చప్టాల స్థానంలో రూ.9కోట్ల వ్యయంతో 5 బ్రిడ్జిలను నిర్మించడంలో ఏలూరి చొరవ మరువలేనిదని రైతులు కొనియాడారు. నీటి ఎద్దడితో అల్లాడుతున్న పర్చూరు వాసులకు నేనున్నానంటూ పర్చూరు వాగు నుంచి లిఫ్టుల ద్వారా నీటిని చెరువులకు మళ్లించి నీటి ఎద్దడి నుంచి కాపాడిన ఘనత ఎమ్మెల్యే ఏలూరికి దక్కుతుంది. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు అనేకం ఉన్నాయి. అదేవిధంగా గ్రామీణ క్రీడాకారులకు మెరుగైన శిక్షణను అందించి జాతీయ స్థాయిలో రాణించాలన్న సంకల్పంతో గత ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ జాతీయ క్రీడా వికాశం పేరుతో రూ.3 కోట్ల నిధులతో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయటంతో ఏలూరి కృషి ఎనలేనది.



ఏలూరి హయాంలో నిర్మించిన వైద్యశాల








ప్రమాణ స్వీకారోత్సవ
శుభాకాంక్షలు
నిస్వార్థ సేవకు నిలువెత్తు రూపం...
జనహితమే తన అభిమతం...
ఓటమి ఎరుగని ధీరుడు...
శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి
ఆశీస్సులతో పర్చూరు గడ్డపై
"హ్యాట్రిక్" విజయంతో
అఖండ మెజారిటీ సాధించి,
ప్రజల దీవెనలతో
నేడు పర్చూరు శాసనసభ్యులుగా
ప్రమాణ స్వీకారం చేయుచున్న
నాగులపాలెం దత్తపుత్రుడు
మా "సాంబన్న"కు
హృదయపూర్వక
శుభాకాంక్షలు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారు
శాసనసభ్యులు, పర్చూరు
నాగులపాలెం
తెలుగుదేశం పార్టీ


ప్రమాణస్వీకార
శుభాకాంక్షలు
పర్చూరు నియోజకవర్గ ముద్దు బిడ్డ...
శాసనసభ్యులుగా "హ్యాట్రిక్"
విజయాన్ని నమోదు చేసుకొని
నేడు ప్రమాణస్వీకారం చేయుచున్న
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
హృదయపూర్వక శుభాభినందనలు...
భవిష్యత్తులో మరెన్నో
ఉన్నత పదవులు
చేపట్టాలని
కోరుకుంటూ...
శ్రీ ఏలూరి సాంబశివరావు గారు
శాసనసభ్యులు, పర్చూరు
పాలేరు రామకృష్ణ
టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం
ప్రధాన కార్యదర్శి - ఇంకొల్లు


ప్రమాణస్వీకార
శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రధాత...
నవ్యాంధ్ర రూపశిల్పి
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు
4వ సారి ముఖ్యమంత్రివర్యులుగా
ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా
వారికి శుభాకాంక్షలు...
హ్యాట్రిక్ విజయంతో పర్చూరు నియోజకవర్గంలో అత్యధిక
మెజారిటీతో విజయం సాధించిన
మా శాసనసభ్యులు శ్రీ ఏలూరి సాంబశివరావు గారు
నేడు ప్రమాణస్వీకారం చేయుచున్న సందర్భంలో
వారికి మా శుభాకాంక్షలు తెలియజేస్తూ...
భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షిస్తూ...
మీ...
శ్రీ ఏలూరి సాంబశివరావు గారు
శాసనసభ్యులు, పర్చూరు
ధూళిపల్లి వెంకటస్వామి
టీడీపీ సీనియర్ నాయకులు
జాగర్లమూడి, పర్చూరు నియోజకవర్గం
ధూళిపల్లి వెంకటేష్
టీడీపీ యూత్